/manamnews
www.manamnews.com

# మనం


జనం కోసం అక్షర యజ్ఞం..

తిరుపతి | సోమవారం • 10-4-2023 • సంపుటి:7 • సంచిక:95 • పేజీలు:8 • వెల:రూ.5

AMARAVATHI | ANANTHAPURAM | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | KADAPA | HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHBUBNAGAR | WARANGAL | KHAMMAM

చైత్రమాసం, సోమవారం, తిథి: పంచమి, ఉ.8.37 నుంచి రేపు ఉ.7.18 వరకు, నక్షత్రం: జ్యేష్ఠ, మ.1.39 నుంచి రేపు మ.12.58 వరకు, వర్జ్యం: సా.7.06-8.39 వరకు, దుర్ముహూర్తం: ఉ.11.52-మ.12.42 వరకు, రాహుకాలం: ఉ.7.40-9.12 వరకు

## అండమాన్ నికోబార్ దీవుల్లో భారీ భూ ప్రకంపనలు




న్యూఢిల్లీ, ఏప్రిల్ 9: భారతదేశంలోని అండమాన్ నికోబార్ దీవులు వరుస భూ ప్రకంపనాలతో వణికిపోయాయి. ఆదివారం మధ్యాహ్నం 2:59 గంటల ప్రాంతంలో భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలుపై 4.1 తీవ్రతతో భూకంపం సంభవించినట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ తెలిపింది. భూకంపం కారణంగా ఎలాంటి ప్రాణనష్టం లేదా నష్టం జరిగినట్లు నివేదిక లేదు. నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ ప్రకారం.. భూకంపం 10 కి.మీ లోతులో సంభవించింది. ఏప్రిల్ 6న అండమాన్, నికోబార్ దీవులలో భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలుపై భూకంప తీవ్రత 5.3గా

..మిగతా 2లో

## రెచ్చిపోతున్న వీధి కుక్కలు

సెకనుకో దాడి.. అరగంటకో మరణం

ఐసీఎంఆర్ అధ్యయనంలో వెల్లడి



న్యూఢిల్లీ, ఏప్రిల్ 9: కుక్కలు అంటూనే బాబోయ్ అంటున్నారు ప్రజలు. కుక్కలను చూడగానే ఆమడదూరంలో పరుగెడుతున్నారు. వీధిల్లో తిరగాలంటేనే భయాందోళన చెందుతున్నారు. ఇక.. దేశంలో ప్రతి రెండు సెకన్లకు ఒక కుక్క కాటు నమోదవుతున్నట్లు తాజా అధ్యయనం వెల్లడించింది. ఫలితంగా

..మిగతా 2లో



# టీడీపీతో పొత్తుంటేనే బెటర్..?



### పవన్ కల్యాణ్, నల్లారి.. ఇద్దరిదీ ఒకే మాట!

### కర్ణాటక ఎన్నికల తర్వాత ఏపీపై బీజేపీ ఫోకస్

అమరావతి, ఏప్రిల్ 9 (మనం న్యూస్): కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన తర్వాత భారతీయ జనతాపార్టీ ఢిల్లీ పెద్దలు ఏపీపై దృష్టిసారించబోతున్నారు. కర్ణాటకలో వచ్చిన ఫలితాలనుబట్టి ఒక నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ఢిల్లీలో ప్రస్తుతం చోటుచేసుకుంటున్న పరిణామాలను గమనిస్తే తప్పనిసరిగానైనా రాష్ట్రంపై వారికి దృష్టిసారించాల్సిన అవసరం ఏర్పడుతోంది. తాజాగా పార్టీలో చేరిన మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి, పార్టీ ఏపీ అధ్యక్షుడు సోము వీర్రాజు హస్తినాపురంలోనే ఉన్నారు. పార్టీ నేతలతో జోరుగా రాజకీయ కార్యకలాపాలకు సంబంధించిన చర్చలు జరుగుతున్నాయి. జనసేన అధినేత పవన్ కల్యాణ్ నాదెండ్ల మనోహర్‌తో కలిసి ఢిల్లీలో బీజేపీ పెద్దలను కలిసి వెళ్లారు. ఆ సమయంలో తన మనసులోని మాటను వారిదగ్గర కుండబద్దలు కొట్టినట్లు తెలుస్తోంది. పొత్తులో భాగంగా తెలుగుదేశం పార్టీతో కలిసి వెళితే సానుకూల ఫలితాలు వస్తాయని, టీడీపీని పక్కనపెట్టి పోరాటం చేస్తే తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందని, అది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి అవకాశంగా మారుతుందని చెప్పినట్లు తెలుస్తోంది. పొత్తు పెట్టుకుంటే వచ్చే లాభాలు, పెట్టుకోకపోతే కలిగే నష్టాల గురించి పవన్ వివరంగా చెప్పారని, తాను చెప్పినవాటికి మద్దతుగా కొన్ని సర్వే సంస్థల నివేదికను కూడా సమర్పించినట్లు సమాచారం. రాష్ట్రంలో మెజారిటీ బీజేపీ నేతలు తెలుగుదేశం పార్టీతో పొత్తుద్వారా ఎన్నికలకు వెళ్లడమే మంచిదని చెబుతున్నట్లు తెలుస్తోంది. తాజాగా పార్టీలో చేరిన కిరణ్ కుమార్ రెడ్డి ఆలోచన కూడా అదే అంటున్నారు. అయితే టీడీపీతో పొత్తుకు సోము వీర్రాజు ససేమిరా అంటున్నారు. అందుకు కారణాలను కూడా ఆయన పార్టీ

..మిగతా 2లో



## ఉంటే ఉండండి.. పోతే పోండి..

### కార్యకర్తలపై మంత్రి బొత్స ఆగ్రహం

### సోషల్ మీడియాలో వీడియో వైరల్..

విజయనగరం, ఏప్రిల్ 9 (మనం న్యూస్): విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ తన పార్టీ కార్యకర్తలపై ఇంతెత్తున లేచారు. 'యూజ్ లెస్ ఫెలో.. పార్టీలో ఉంటే ఉండండి. పోతే పోండి..' అంటూ గయ్యిమన్నారు. దీంతో ఆయన వద్దకు వచ్చిన కార్యకర్తలు చిన్నబుచ్చుకున్నారు. విజయనగరంలో ఇటీవల జరిగిందీ ఘటన. స్థానిక పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వచ్చిన మంత్రి అక్కడి కార్యకర్తలతో మాట్లాడారు. ఆ తరువాత తన కారులో బయలుదేరుతుండగా.. ఎస్‌కోట టౌన్ అధ్యక్షుడు ఆయనను కలిశారు. స్థానికంగా నెలకొన్న పరిస్థితులను వివరించే ప్రయత్నం చేశారు. దీంతో మంత్రి బొత్స

..మిగతా 2లో



## కరోనాపై అప్రమత్తమవుతున్న రాష్ట్రాలు

పలు చోట్ల అమల్లోకి నిబంధనలు!

క్రమంగా పెరుగుతున్న కరోనా కేసులు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 9: గతకొన్ని రోజులుగా దేశవ్యాప్తంగా కొవిడ్-19 కేసుల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. దీంతో రాష్ట్ర ప్రభుత్వాలు అప్రమత్తమయ్యాయి. మహమ్మారి వ్యాప్తిని అడ్డుకునేందుకు మళ్లీ కొవిడ్ నిబంధనల్ని అమల్లోకి తీసుకొస్తున్నాయి. కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయ గడిచిన వారంలో రాష్ట్రప్రభుత్వ ప్రతినిధులతో సమీక్ష నిర్వహించారు. మహమ్మారి నివారణ, వైద్య వసతుల సన్నద్ధతపై ఆరా తీశారు. సోమ, మంగళవారాల్లో ప్రభుత్వ, ప్రైవేట్

..మిగతా 2లో



## దేశంలో పులుల సంఖ్య 3,167..

ప్రాజెక్ట్ టైగర్ స్వర్ణోత్సవంలో మోదీ

మైసూరు, ఏప్రిల్ 9: భారత్ కేవలం పులులను సంరక్షించడమే కాకుండా.. వాటి సంఖ్య వృద్ధి చెందడానికి అనువైన వాతావరణాన్ని సృష్టించిందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ప్రాజెక్ట్ టైగర్ విజయవంతం కావడం కేవలం భారతదేశానికేకాక.. యావత్ ప్రపంచానికి గర్వకారణమన్నారు. ప్రాజెక్ట్ టైగర్ స్వర్ణోత్సవాల సందర్భంగా కర్ణాటకలోని మైసూరులో జరిగిన కార్యక్రమంలో పాల్గొని ప్రధాని ప్రసంగించారు. ఈ సందర్భంగా 'అంతర్జాతీయ వ్యాఘ్ర కూటమి'ని మోదీ ప్రారంభించారు. ఈ ఐబీసీఏ ప్రపంచవ్యాప్తంగా ఏడు రకాల వ్యాఘ్రాల సంరక్షణకు కృషి చేయనుందని

..మిగతా 2లో

## వాలంటీర్ వ్యవస్థను దుర్వినియోగం చేస్తున్నారు

### ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపీ తరపున ప్రచారం చేశారు

### సీఎస్ జవహర్ రెడ్డికి అచ్చెన్నాయుడు లేఖ



అమరావతి, ఏప్రిల్ 9 (మనం న్యూస్): వాలంటీర్ వ్యవస్థ దుర్వినియోగంపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డికి టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు లేఖ రాశారు. వైసీపీ ప్రభుత్వం వాలంటీర్ వ్యవస్థను దుర్వినియోగం చేస్తోందన్నారు. ప్రభుత్వ ధనం జీతాలుగా ఇచ్చి పార్టీ సేవ చేయించుకోవటం దేశంలో ఇదే ప్రథమమన్నారు. వాలంటీర్లకు ఏడాదికి రూ.2 వేలు కోట్ల ప్రజాధనం దోచి పెడుతున్నారని ఆయన ఆరోపించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో

..మిగతా 2లో

## అమరావతిలో ఉద్రిక్తత



### టీడీపీ నేత కొమ్మాలపాటి శ్రీధర్ అరెస్ట్

### 144 సెక్షన్ అమలు చేసి చెక్‌పోస్టులు ఏర్పాటు

అమరావతి, ఏప్రిల్ 9 (మనం న్యూస్): ఇసుక అక్రమాలు, అవినీతిపై పల్నాడు జిల్లా పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు, మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ సవాళ్లతో అమరావతిలో ఆదివారం ఉద్రిక్తత చోటుచేసుకుంది. కృష్ణానది

..మిగతా 2లో



## సీఆర్పీఎఫ్ పరీక్షను ప్రాంతీయ భాషల్లో నిర్వహించండి..!

తమిళనాడు సీఎం స్టాలిన్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 9: సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ ఉద్యోగ నియామక పరీక్ష కేవలం ఇంగ్లిష్, హిందీలో నిర్వహించడంపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రాంతీయ భాషల్లో రాసే అవకాశం లేకపోవడం వివక్ష, ఏకపక్షమని మండిపడ్డారు. ఈ విషయంలో తక్షణమే జోక్యం చేసుకోవాలని కోరుతూ కేంద్ర హోంమంత్రికు లేఖ రాశారు. 'ఉద్యోగ

..మిగతా 2లో

## తాడిపత్రిలో హైటెన్షన్..

### ఇక్కడ పాదయాత్ర చేయాలంటే లోకేష్ జాగ్రత్తగా మాట్లాడాలి

### ఎమ్మెల్యే కేతిరెడ్డి వార్నింగ్



తాడిపత్రి, ఏప్రిల్ 9 (మనం న్యూస్): తాడిపత్రి నియోజకవర్గంలో నారా లోకేష్ పాదయాత్ర బుధవారం నుంచి ప్రారంభం కానున్న నేపథ్యంలో అధికార పార్టీ ఎమ్మెల్యే మాటల యుద్ధం మొదలు పెట్టారు. దీంతో తాడిపత్రిలో హైటెన్షన్ నెలకొంది. ఇప్పటికే పాదయాత్ర చేస్తూ.. తన నియోజక వర్గంలో అడుగు పెట్టనున్న నారా లోకేష్‌కు తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి అల్టిమేటం జారీ చేశారు. తాడిపత్రి నియోజకవర్గంలో జాగ్రత్తగా నారా లోకేష్ మాట్లాడాలి.. లేకపోతే ఊరుకోనని ఎమ్మెల్యే కేతిరెడ్డి వార్నింగ్ ఇచ్చారు. తనపై అనవసర ఆరోపణలు చేస్తే సహించేది లేదన్నారు. నిరాధార ఆరోపణలు చేస్తే లోకేష్ వద్దే తేల్చుకుంటానని అన్నారు. టీడీపీ కార్యకర్తలను చంపిన జేసీ బ్రదర్స్‌ను ఎందుకు పార్టీలో ఉంచుకున్నారో లోకేష్ చెప్పాలని డిమాండ్ చేసిన ఎమ్మెల్యే కేతిరెడ్డి జేసీ ప్రభాకర్ రెడ్డి ఇచ్చే స్క్రిప్ట్ చదివితే మాత్రం ఊరుకునేది లేదన్నారు. నారా లోకేష్ తన పాదయాత్రలో ఏమైనా తేడా మాట్లాడితే.. లోకేష్ బస చేసిన క్యాంపు సైట్‌కు వెళ్ళి ప్రశ్నిస్తానని

..మిగతా 2లో

## టీడీపీ హయాంలో మైనింగ్ దోపిడీ

### ఇసుకపై కోట్ల రూపాయలు దోచేశారు

### ప్రస్తుతం ఇసుకపై ప్రభుత్వానికి కోట్ల రూపాయల ఆదాయం

### పవన్ ముందు నువ్వు ప్రతిపక్షనేతగా గెలిచి చూపించు

### మంత్రి కొట్టు సత్యనారాయణ




శ్రీశైలం, ఏప్రిల్ 9 (మనం న్యూస్): టీడీపీ హయాంలో మాఫియా, మైనింగ్ దోపిడీ జరిగిందన్నారు మంత్రి కొట్టు సత్యనారాయణ. శ్రీశైలంలో మంత్రి మాట్లాడారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో మైనింగ్ పేరుతో ఇసుకపై కోట్ల రూపాయలు విచ్చలవిడిగా దోపిడీ చేశారు. ప్రస్తుతం ప్రభుత్వం ద్వారా ఇసుకతో ఎన్నో వందల కోట్లు వస్తున్నాయి చూడమనండి తెలియకుండా ప్రజలలో అప నమ్మకం కలిగిస్తున్నారు. టిడిపి హయాంలో వందల కోట్లు దోచుకుని చినబాబుకి వాటా పెదబాబుకి వాటా వెళ్లిందని ఎమ్మెల్యేలే అప్పట్లో బాహాటంగా చెప్పారు. ఇప్పుడు ఇసుకపై సంవత్సరానికి ఏడు, ఎనిమిది వందల కోట్ల ఆదాయం వస్తుంది. పవన్ ఢిల్లీ వెళ్లిన ఎవ్వరు రానివ్వలేదు నడ్డాతో అవకాశం దొరికింది ఆయన కూడా చెప్పరు చంద్రబాబు బాటలో వెళితే పవన్ జన్మలో

..మిగతా 2లో



## ఫేక్ న్యూస్ కట్టడికి యత్నం

నిబంధనలు మార్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నాం

కేంద్ర న్యాయశాఖ మంత్రి కిరణ్ రిజిజు

2

మంచిమాట

నీ అంగీకారం లేకుండా నీ ఆత్మగౌరవాన్ని ఎవ్వరూ తగ్గించలేరు.

శుభోదయం

## రాష్ట్రంలో ఇళ్ళ నిర్మాణంలో పొరపాట్లపై చర్యలు తీసుకోండి

### కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరిని కలిసిన సోము వీర్రాజు..

### ఏపీ సర్కారుపై ఫిర్యాదు



న్యూఢిల్లీ, ఏప్రిల్ 9: కేంద్ర నగర వ్యవహారాల శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరిని ఏపీ బీజేపీ

..మిగతా 2లో

## కడప జిల్లాలో విషాదం..

### ఈత కోసం వెళ్లి ముగ్గురు మృతి



కడప, ఏప్రిల్ 9 (మనం న్యూస్): వైఎస్సార్ కడప జిల్లా వేంపల్లి మండలం అలవలపాడులో విషాదం చోటుచేసుకుంది. అలవలపాడులో ఆదివారం ఈతకు వెళ్లి ముగ్గురు మృతి చెందారు. వేముల మండలం వేల్పులకు చెందిన జ్ఞానయ్య (25), అలవపాడుకు చెందిన సాయి సుశాంత్(8), సాయి తేజ(11), చిన్నారుల మేనమామ శశికుమార్ గాలేరు నగరి సుజల స్రవంతి కెనాల్లోకి ఈతకు వెళ్లారు. సమీపంలోని జీఎన్ఎస్ కాలువలో

..మిగతా 2లో



## స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను అడ్డుకుంటాం

ఇక్కడి పార్టీలు నిర్లక్ష్యం చేస్తున్నాయి

రాష్ట్రానికి టీడీపీ, వైసీపీ చేసిందేమీ లేదు

ఏపీ బీఆర్ఎస్ అధ్యక్షుడు తోట చంద్రశేఖర్

అన్ని స్థానాల్లో బీఆర్ఎస్ పోటీ చేస్తుందని ప్రకటన

2

## రెచ్చిపోతున్న వీధి కుక్కలు..

(మొదటిపేజీ తరువాయి)

అరగంటలోనే మరణం సంభవించినట్లు గుర్తించారు. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్, ఢిల్లీ ఎయిమ్స్ సంయుక్తంగా ఈ పరిశోధనను నిర్వహించాయి. ఇండియన్ జర్నల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ ఈ అధ్యయన ఫలితాలను ప్రచురించింది. అయితే.. ప్రపంచంలో కుక్కల సంఖ్య 100 కోట్లు కాగా.. వివిధ దేశాల్లో వీధికుక్కల సంఖ్య 70 కోట్లు ఉంది. ప్రపంచంలో వీధికుక్కలు లేని మొదటి దేశం నెదర్లాండ్స్ మాత్రమే కావడం గమనార్హం. అక్కడ వీధి కుక్కలు అనే మాటే కాదు కదా అస్సలు కనిపించవు. అయితే, 2030 నాటికి రేబిస్ మరణాలను పూర్తిగా నియంత్రించాలన్నది భారత్తో సహా ప్రపంచ దేశాలు విధించిన గడువు. ఐఐఎస్‌సీ అధ్యయనం ప్రకారం, కుక్కకాటు మరియు ఇతర జంతువుల కాటు వల్ల వచ్చే రేబిస్ కారణంగా ప్రతి సంవత్సరం 18,000 నుండి 20,000 మంది మరణిస్తున్నారని ఐఐఎస్‌సీ వెల్లడించింది. దేశంలో 93% రేబిస్ మరణాలు కుక్క కాటు వల్లనే సంభవిస్తున్నాయనేది వెలుగులోకి వచ్చింది. ఇందులో 63% వీధి కుక్కల వల్ల వస్తుంది. పట్టణాల్లో 60%, గ్రామాల్లో 64% వీధి కుక్కల ద్వారా మరణాలు సంభవిస్తున్నాయి. అయితే.. భారత్లో 2 కోట్ల కుక్కలు ఉండగా అందులో వీధికుక్కల సంఖ్య 1.53 కోట్లు ఉంది. ఐఐఎస్‌సీ అధ్యయనం ప్రకారం, వీధి కుక్కల సంఖ్య పెరగడానికి ప్రధాన కారణం వ్యర్థాలను సరిగ్గా పారవేయకపోవడమే. అందుకే చెత్తకుప్పల దగ్గర వీధికుక్కలు ఎక్కువవుతున్నాయి. అయితే దేశంలోని చాలా ఆసుపత్రులు కుక్కలకు ఆశ్రయం కల్పిస్తున్నాయి.

## అండమాన్ నికోబార్ దీవుల్లో భారీ భూ ప్రకంపనలు

(మొదటిపేజీ తరువాయి)

నమోదైంది. పోర్ట్ బ్లెయిర్కు 140 కి.మీ దూరంలో భూకంపం సంభవించింది. రాత్రి 10:47 గంటల ప్రాంతంలో భూకంపం వచ్చింది. ఉత్తర భారతదేశంలో గత నెలలో బలమైన ప్రకంపనలు సంభవించాయి. అంతకుముందు మార్చి నెలలో ఢిల్లీ సహా ఉత్తర భారతదేశంలోని అనేక ప్రాంతాల్లో భూకంపం వచ్చింది. అప్పుడు ఆఫ్ఘనిస్తాన్‌లో 6.6 తీవ్రతతో భూకంపం సంభవించింది. ఆ తర్వాత ఉత్తర భారతదేశం అంతటా చాలా నిమిషాల పాటు బలమైన ప్రకంపనలు వచ్చాయి. నేపాల్ రాజధాని ఖాట్మండ్‌లో శనివారం తెల్లవారుజామున 3.04 గంటలకు భూకంపం సంభవించిందని నేషనల్ సెంటర్ ఫర్ సీస్మాలజీ వెల్లడించింది. 25కిలోమీటర్ల లోతులో సంభవించిన ఈ భూకంపం తీవ్రత రిక్టర్ స్కేలుపై 3.5 గా నమోదైందని అధికారులు ప్రకటించారు. గత రెండు నెల క్రితం (ఫిబ్రవరి)లో సంభవించిన భూకంపం తీవ్రత రిక్టర్ స్కేలుపై 5.2గా నమోదైంది. గతంలో సంభవించిన భూకంపం వల్ల నేపాల్ దేశంలో భారీ నష్టం సంభవించింది.

## కరోనాపై అప్రమత్తమవుతున్న రాష్ట్రాలు

(మొదటిపేజీ తరువాయి)

ఆసుపత్రుల సన్నద్ధతను పరిశీలించడానికి దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో మాక్ డ్రిల్ నిర్వహించాలని కోరారు. తాజాగా పెరుగుతున్న కేసుల నివారణను సమర్ధంగా అరికట్టేందుకు ప్రభుత్వం సంసిద్ధంగా ఉందని మంత్రి తెలిపారు. ఐసీయూ పడకలు, ఆక్సిజన్ సరఫరా సహా ఇతర అత్యవసర ఆరోగ్య సంరక్షణ ఏర్పాట్లను సిద్ధంగా ఉంచామని పేర్కొన్నారు. అలాగే వీటిపై ప్రతివారం సమీక్ష నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. కొవిడ్ నాలుగో దశపై అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని మాండవీయ ఓ జాతీయ మీడియా ఛానెల్‌తో మాట్లాడుతూ అన్నారు. ఒమిక్రాన్ వేరియంట్లో వచ్చిన బీఎఫ్.7 ఉత్పరివర్తనమే ఇప్పటి వరకు చివరిదని తెలిపారు. తాజాగా ఎక్స్‌బీబీ1.16 సబ్ వేరియంట్ ద్వారా కేసులు వ్యాపిస్తున్నాయని పేర్కొన్నారు. అయితే, సబ్‌వేరియంట్లు అంత ప్రమాదకరమైనవి కాదని తెలిపారు. రోజువారీ కేసులు క్రమంగా పెరుగుతున్న నేపథ్యంలో ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు అప్రమత్తమయ్యాయి. ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా ప్రాథమిక స్థాయి కొవిడ్ నిబంధనల్ని అమల్లోకి తీసుకొచ్చాయి. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించాయి.

## దేశంలో పులుల సంఖ్య 3,167..

(మొదటిపేజీ తరువాయి)

తెలిపారు. అఖిల భారత పులుల అంచనా నివేదికను సైతం విడుదల చేశారు. పులుల సంరక్షణ కార్యక్రమం విజయానికి చిహ్నంగా రూ.50 స్మారక నాణేన్ని ఆవిష్కరించారు. 'అమృత్ కాల్'లో పులుల సంరక్షణకు సంబంధించిన ప్రణాళికను కూడా ఈ సందర్భంగా మోదీ విడుదల చేశారు. ప్రకృతిని రక్షించడం భారత సంస్కృతిలో భాగమని తెలిపారు. ప్రపంచంలోని మొత్తం పులులు జనాభాలో 75 శాతం భారత్లోనే ఉందని పేర్కొన్నారు. ప్రపంచ భూభాగంలో భారత్ వాటా 2.4 శాతమని మోదీ గుర్తుచేశారు. కానీ, ప్రపంచ జీవవైవిధ్యంలో ఎనిమిది శాతం వాటా భారతదేశానిదని తెలిపారు. నమీబియా, దక్షిణాఫ్రికా నుంచి ఇటీవల చిరుతపులులను భారత్కు తీసుకొచ్చిన విషయాన్ని ఈ సందర్భంగా ప్రధాని గుర్తుచేశారు. దాదాపు 30,000 ఏనుగులతో ప్రపంచంలోనే అత్యధిక ఆసియా ఏనుగులు ఉన్న దేశంగా భారత్ నిలిచిందని తెలిపారు. దేశంలో 2022 నాటికి మొత్తం 3,167 పులులు ఉన్నట్లు ప్రధాని మోదీ తెలిపారు. తాజాగా మోదీ విడుదల చేసిన నివేదిక ప్రకారం పులుల సంఖ్య 2006లో 1,411; 2010లో 1,706; 2014లో 2,226; 2018లో 2,967; 2022లో 3,167కు చేరాయి.

## సీఆర్పీఎఫ్ పరీక్షను ప్రాంతీయ భాషల్లో నిర్వహించండి..!

(మొదటిపేజీ తరువాయి)

నోటిఫికేషన్ ప్రకారం అభ్యర్థులు కేవలం ఇంగ్లిష్, హిందీలోనే పరీక్ష రాయాల్సి వస్తుంది. దీంతో రాష్ట్రానికి చెందిన అభ్యర్థులకు మాతృభాషలో పరీక్ష రాసే అవకాశం లేకుండా పోతోంది. ఇది ఏకపక్షంగా ఉండటమే కాకుండా వివక్ష చూపించడమే' అని అమిత్ షాకు రాసిన లేఖలో స్టాలిన్ పేర్కొన్నారు. ఈ రకమైన పరీక్ష నిర్వహణతో అభ్యర్థులు ప్రభుత్వ ఉద్యోగానికి దూరం అవుతారని.. ఇది ఔత్సాహికుల రాజ్యాంగ హక్కుకు వ్యతిరేకమని ఎంకే స్టాలిన్ లేఖలో పేర్కొన్నారు. ఈ విషయంలో తక్షణమే జోక్యం చేసుకోవాలని, తమిళంతోపాటు ఇతర ప్రాంతీయ భాషల్లోనూ ఈ పరీక్ష నిర్వహించాలని డిమాండ్ చేశారు. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ పరిధిలోని సీఆర్పీఎఫ్లో ఉద్యోగాల భర్తీకి ఇటీవల నోటిఫికేషన్ విడుదల అయ్యింది. దేశవ్యాప్తంగా మొత్తం 9212 కానిస్టేబుల్ (టెక్నికల్, ట్రేడ్స్‌మ్యాన్) ఖాళీలు ఉన్నాయి. పదోతరగతి, ఐటీఐ ఉత్తీర్ణులైన పురుష/మహిళా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. ఆన్లైన్ దరఖాస్తుకు గడువు చివరి తేదీ ఏప్రిల్ 25. ఎంపికైన అభ్యర్థులు దేశవ్యాప్తంగా ఎక్కడైనా విధులు నిర్వర్తించాల్సి ఉంటుంది.

## అభివృద్ధిలో మేమే ఫస్ట్..

(మొదటిపేజీ తరువాయి)

పారిశ్రామిక విధానం, అతిపెద్ద టెక్స్‌టైల్ పార్క్, ప్రపంచ వ్యాక్సిన్ హబ్‌లు తెలంగాణ ప్రత్యేకతలు. రాష్ట్ర యువత కోసం అత్యధిక ఐటీ ఉద్యోగాలను సృష్టిస్తున్నాం. భవిష్యత్తు తరాలను దృష్టిలో ఉంచుకొని ప్రపంచంలోనే అతిపెద్ద ఎత్తిపోతల ప్రాజెక్టును పూర్తి చేశాం. దేశంలో ఉత్తమ గ్రామీణ అభివృద్ధి నమూనా కలిగి వంద శాతం ఓడీఎఫ్ ప్లస్ సాధించాం. వరి ఉత్పత్తి చేస్తున్న రెండో రాష్ట్రంగా తెలంగాణ నిలిచింది. ఎన్నో అంతర్జాతీయ ప్రశంసలు అందుకున్న తెలంగాణ గురించి మోదీ నోటి నుంచి ఒక్క అభినందనా రాలేదు. గడిచిన 9 ఏళ్లలో తెలంగాణతో సమానంగా వృద్ధి చెందిన ఒక్క రాష్ట్రాన్ని చూపించగలరా?''అంటూ మోదీకి కేటీఆర్ సవాల్ విసిరారు.

# ఉంటే ఉండండి.. పోతే పోండి..

(మొదటిపేజీ తరువాయి)

అసహనానికి గురయ్యారు. కార్యకర్తల్లో క్రమశిక్షణా రాహిత్యం పెరిగిందని మండిపడ్డారు. ''ఏందయ్యా మీ బాధ, మీకేనా బాధలు.. మాకు లేవా? కార్యకర్తలు అంటే ఇలానే ఉంటారా? బాధలు అందరికీ ఉంటాయి. సమయం సందర్భం ఉండక్కర్లేదా? పార్టీలో ఉంటే ఉండండి పోతే పొండి'' అంటూ తీవ్ర స్వరంతో ఫైరైపోయారు. ఈ విషయం స్థానికంగా చర్చనీయాంశమైంది. సమస్యలు చెప్పుకోవడానికి వచ్చిన వారితో ఇలాగేనా మాట్లాడేది అంటూ కేడర్ నొచ్చుకున్నట్టు సమాచారం. ప్రస్తుతం నెట్టింట్లో మంత్రి బొత్స వీడియో ఓ రేంజ్‌లో వైరల్ అవుతోంది. వీడియోలో ఆయన అన్న మాటలను విన్న సొంత పార్టీ నేతలు, కార్యకర్తలు ముక్కున వేలేసుకుంటున్నారు. ఇలా ఈయన ఒక్కరే కాదండోయ్.. ఏప్రిల్–3 నుంచి చాలా మంది మంత్రులు, ఇక ఎమ్మెల్యేలు అయితే లెక్కలేనంత మంది బుక్కయిపోయారు.

**అసలేం జరిగిందంటే..!**

మంత్రి బొత్స ఇప్పుడు విజయనగరంలో పర్యటిస్తున్నారు. మంత్రిగా రొచ్చారు కదా తమ సమస్యలు చెబితే పరిష్కరిస్తారని స్థానిక నేతలు భావించారు. ఒకరిద్దరు సమస్యలు చెప్పగా ఆయన కాస్త పాజిటివ్‌గానే రియాక్ట్ అయ్యారు. అనంతరం ఒకరిద్దరు శృంగవరపుకోట నేతలు ఏకంగా ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావుపైనే ఫిర్యాదు చేయడానికి వచ్చారు. అసలు సమస్య ఏంటో కనీసం వినకుండానే ఒక్కసారిగా మంత్రి రెచ్చిపోయారు. 'ఏంట్రా.. నీ బాధ.. యూజ్‌లెస్ ఫెలో' అంటూ బొత్స ఊగిపోయారు. 'హేయ్.. ఉంటే ఉండు లేకుంటే పో.. ఏం తమాషాలు చేస్తున్నావా..?. ఏం మాట్లాడుతున్నావ్.. హా ఏం మాట్లాడుతున్నావ్.. నీకేమైనా అర్థం అవుతోందా లేదా..? అర్థం చేసుకో సరేనా' అంటూ తన నోటికి పనిచెప్పారు మంత్రి. అవతలి వ్యక్తి..' అది కాదు సార్ మా బాధలు చెప్పుకోవడానికి వచ్చాం' అని చెప్పినప్పటికీ మంత్రి మాత్రం అస్సలు ఆయన పట్టించుకుంటే ఒట్టు. 'అసలేంట్రా.. నీ బాధ.. బాధలు నీకేనా మాకు ఉండవా..? అడిగేవాళ్లు లేరని తమాషాలు చేస్తున్నావా..? ఉంటే ఉండు లేకుంటే పో.. (వేలి చూపించి హెచ్చరిస్తూ) యూజ్‌లెస్ ఫెలో. ఒక్కొక్కరికి పెరిగిపోతోంది.. అంతా చూస్తున్నా.. ఇలానే ప్రవర్తించేది. నువ్వేం పోటుగాడివి అనుకున్నావా.. వీళ్లందరికీ (అక్కడనున్న నాయకులను చూపిస్తూ) రాజకీయాలు చేయడానికి రాదా.. లేకుంటే చేతకాదా..?. హేయ్.. ఎవరక్కడ కెమెరాలు తీయ్.. ఎందుకు వీడియో తీస్తున్నావ్..' అని బొత్స ఓ రేంజ్‌లో రెచ్చిపోయారు. ఒకానొక సందర్భంలో కారు దిగి.. ఆ నేతను కొట్టేంతలా ఆగ్రహం వ్యక్తం చేశారు మంత్రి. మంత్రి బొత్స– వైసీపీ నేత మధ్య జరిగిన ఈ రచ్చ తాలుకూ వీడియోను చూసిన పార్టీ శ్రేణులు కంగుతిన్నాయి. ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది.

# వాలంటీర్ వ్యవస్థను దుర్వినియోగం చేస్తున్నారు

(మొదటిపేజీ తరువాయి)

వాలంటీర్లు వైసీపీ అభ్యర్థుల తరపున ప్రచారం నిర్వహించారని లేఖలో పేర్కొన్నారు. మంత్రుల నుంచి జిల్లా కలెక్టర్ల వరకు ప్రభుత్వ వ్యవస్థ దుర్వినియోగంపై నోరుమెదపకుండా నిస్తేజంగా ఉన్నారని పేర్కొన్నారు. కనీసం ఒక్క జిల్లా కలెక్టర్ కూడా వాలంటీర్ వ్యవస్థ దుర్వినియోగంపై మాట్లాడకపోవటం ఆశ్చర్యం కల్గిస్తోందన్నారు. టెక్కలికి చెందిన వైసీపీ నేత పంచాయితీ ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థులను గెలిపించకపోతే ఉద్యోగాలు తీసేస్తామని వాలంటీర్లను బెదిరించారని లేఖ ద్వారా ఆరోపించారు. వైసీపీ మంత్రులు, ఎమ్మెల్యేలు, నేతలు ఇలానే వాలంటీర్లను, అధికారులను బెదిరిస్తున్నారని పేర్కొన్నారు. వైసీపీ కుటుంబ సభ్యులే వాలంటీర్లుగా నియమింపబడ్డారని మంత్రులతో సహా బహిరంగంగా చెప్పారని చెప్పారు. వాలంటీర్ వ్యవస్థను దుర్వినియోగం చేయొద్దని గతంలో ఎన్నికల కమిషన్ ఆదేశించినా ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో వేలాది దొంగ ఓట్లను నమోదు చేయించేందుకే వాలంటీర్లను ఉపయోగించారని అచ్చెన్నాయుడు ఆరోపించారు. ఇప్పుడు వైసీపీ పోస్టర్లు, కరపత్రాలు అంటించడానికి ఇంటింటికి పంచడానికి గృహసారథులతో కలిసి పని చేయాలని ఆదేశించారని తెలిపారు. ఇది ప్రజాస్వామ్య బద్ధ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకమన్నారు. వాలంటీర్లు తమ జాబ్ చార్ట్ ప్రకారం వారు విధులు నిర్వహిస్తే వారిపై వైసీపీ నేతలు బెదిరింపులకు దిగుతున్నారని ఆయన లేఖలో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ప్రజాస్వామ్య ప్రభుత్వ పాలన సక్రమంగా నడిచేందుకు వాలంటీర్లను కట్టడి చేయాలని సూచించారు. అలాగే నిర్దిష్టమైన విధి విధానాలు రూపొందించి వాలంటీర్ వ్యవస్థ దుర్వినియోగం కాకుండా చూడాలన్నారు. వాలంటీర్ వ్యవస్థను దుర్వినియోగం చేస్తూ వైసీపీ కార్యకలాపాలకు అనుమతిస్తున్న ప్రభుత్వ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వాలంటీర్లు వారి జాబ్ చార్ట్ ప్రకారం విధులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని లేఖలో పేర్కొన్నారు.

# స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను అడ్డుకుంటాం

విశాఖ, ఏప్రిల్ 9 (మనం న్యూస్): ఏపీలో బీఆర్ఎస్ విస్తరణపై గులాబీబాస్ కేసీఆర్ స్పీడ్ పెంచారు.ఇప్పటికే ఏపీలో పార్టీని విస్తరించిన కేసీఆర్.. తోట చంద్రశేఖర్‌కు బాధ్యతలు అప్పగించారు. దాంతో.. ఏపీలోని ఉత్తరాంధ్రపై, గోదావరి జిల్లాలపై తోట చంద్రశేఖర్ ఫోకస్ పెట్టారు. ఉత్తరాంధ్రలో మూడు రోజుల పాటు బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనాలకు ప్లాన్ చేశారు. తొలిరోజు విశాఖ వేదికగా బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా.. తోట చంద్రశేఖర్ సారథ్యంలో పలువురు నేతలు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. విశాఖ స్టీల్ ప్లాంట్కు మద్దతుగా బీఆర్ఎస్ శ్రేణులు నినదించాయి. విశాఖ స్టీల్ ఫ్యాక్టరీ ప్రైవేటీకరణను అడ్డుకుని తీరుతామన్నారు ఏపీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తోట చంద్రశేఖర్. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ పోరాటంలో ఏపీలోని పార్టీలు నిర్లక్ష్యం చేస్తున్నాయని ఆరోపించారు. ఇప్పటికే విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరణ నిర్ణయాన్ని పలుమార్లు కేసీఆర్ వ్యతిరేకించారు. పలు బహిరంగ సభల్లో కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించారు. ఇటీవల మంత్రి కేటీఆర్ కూడా విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ ప్రధానికి లేఖ రాశారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని వెనక్కి తీసుకునేంత వరకు పోరాటం కొనసాగిస్తామని చెప్పారు కేటీఆర్. ఇక ఆదివారం గోదావరి జిల్లాల్లో పర్యటించిన తోట చంద్రశేఖర్.. ఉమ్మడి గోదావరి జిల్లాల నుంచి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తమ పార్టీలో చేరబోతున్నట్లు తెలిపారు. ఏపీలో 175 అసెంబ్లీ నియోజకవర్గాల్లో, 25 పార్లమెంట్ స్థానాల్లో పార్టీ పోటీ చేస్తుందని ఆయన తెలిపారు. గత టీడీపీ, ప్రస్తుత అధికార వైసీపీ ఏపీకి చేసిందేమీ లేదన్నారు. పోలవరం ప్రాజెక్టును కూడా ఒక సీరియస్ ఇష్యూ కింద బీఆర్ఎస్ భావిస్తుందని చెప్పారు. ప్రత్యేక హోదాపై సీఎం జగన్ గాని, చంద్రబాబు గాని ఏమి చెయ్యలేదన్నారు. మోదీతో స్నేహంగా ఉంటూ కూడా జగన్ ప్రత్యేక హోదా సాధించుకోలేకపోయారని చెప్పారు. ఒక ప్రత్యామ్నాయ పార్టీగా బీఆర్ఎస్ ఏపీలో ఉంటుందన్నారు. గోదావరి జిల్లాల్లోతో పాటు ఏపీలో ఆఖఖీ ప్రభావం చూపించబోతుందని జోష్యం చెప్పారు. ఒక్క కాపుల ఓట్లతోనే కాదు.. కులమతాలకతీతంగా బీఆర్ఎస్ ఉండబోతుందని స్పష్టం చేశారు.



## కడప జిల్లాలో విషాదం..

(మొదటిపేజీ తరువాయి)

ఈతకు వెళ్లి ముగ్గురు మృతి చెందగా.. గ్రామస్థులు వారి ముగ్గురిని వెలికి తీసి వేంపల్లి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అసలెలా జరిగిందంటే.. సాయితేజ, సుశాంత్‌ల అమ్మ మృతి చెందడంతో అలవలపాడులోని అమ్మమ్మ ఇంటికి వచ్చి ఉంటున్నారు. బంధువైన జ్ఞానయ్య ఈస్టర్ పండుగకు వీరి ఇంటికి వచ్చాడు. ఈ నేపథ్యంలో ఆ పిల్లలకు మేనమామ అయిన శశికుమార్తో కలిసి అందరూ కాలువలో ఈతకు వెళ్లారు. కాలువ లోతు ఎక్కువగా ఉండటంతో శశికుమార్ ఈదుకుంటూ ఒడ్డుకు చేరగా.. మిగిలిన ముగ్గురూ ఊపిరాడక మృతి చెందారు. విషయం తెలుసుకున్న వేంపల్లి ఎస్సై తిరుపాల్ నాయక్ సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## టీడీపీతో పొత్తుంటేనే బెటర్..?

(మొదటిపేజీ తరువాయి)

పెద్దలకు స్పష్టంగా వివరించారు. పవన్ కల్యాణ్ ప్రతిపాదనలను సోము వీర్రాజుతో చర్చించారా? ఆయన అభిప్రాయం తీసుకుంటారా? లేదంటే సోము మాటకు విరుద్ధంగా పొత్తులపై నిర్ణయం తీసుకుంటారా? అనేది కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల తర్వాతే తేలనుంది. అప్పటివరకు ఎదురుచూడటమే.

## రాష్ట్రంలో ఇళ్ల నిర్మాణంలో పొరపాట్లపై చర్యలు తీసుకోండి

(మొదటిపేజీ తరువాయి)

అధ్యక్షుడు సోము వీర్రాజు ఢిల్లీలో కలిశారు. మధ్యాహ్నం 3 గంటలకు కేంద్ర మంత్రి నివాసంలో ఏపీ బీజేపీ ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డితో కలిసి మంత్రితో భేటీ అయ్యారు. రాష్ట్రంలో ఇళ్ల నిర్మాణంలో జరుగుతున్న పొరపాట్లు, అలసత్వంపై వెంటనే చర్యలు తీసుకోవాలని బీజేపీ రాష్ట్ర పార్టీ నుంచి వినతి పత్రం అందించారు. త్వరలో రాష్ట్రంలో పర్యటించాలని కేంద్రమంత్రిని కోరగా.. వస్తామని హామీ ఇచ్చినట్లు సోము వీర్రాజు వెల్లడించారు. దేశంలో ఇతర రాష్ట్రాల కంటే అర్బన్ డెవలప్మెంట్ శాఖ ద్వారా ఆంధ్రప్రదేశ్‌కు ఎక్కువ ఇళ్లను కేటాయించారని.. ఇంత పెద్ద ఎత్తున రాష్ట్రానికి కేటాయిస్తే పనులు ఎందుకు నత్తనడకన నడుస్తున్నాయని సోము వీర్రాజు ప్రశ్నించారు. దీనిపై కేంద్ర మంత్రికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంపై ఫిర్యాదు చేశామన్నారు. కేంద్ర మంత్రి వెంటనే సమీక్ష నిర్వహించాలని ఆయన కోరారు. ఆంధ్రప్రదేశ్లో పర్యటించి వ్యక్తిగతంగా పరిశీలన చేయాలని కోరామని ఈ సందర్భంగా సోము వీర్రాజు వెల్లడించారు. కేంద్ర సహకారంతో నిర్మాణం జరుగుతున్న ఇళ్లకు ప్రధానమంత్రి ఆవాస్ యోజన అనే బోర్డు లేదని.. వైసీపీ కలర్లు వేస్తున్నారని, వైసీపీ ఇళ్లుగా మార్చేశారని ఆయన ఆరోపించారు. గైడ్‌లైన్స్‌లో లేని విషయాలను అభ్యంతరకరంగా అమలు చేస్తున్నారని మండిపడ్డారు. జగనన్న కాలనీని మోడీ అన్న ఇల్లు అని పేరు పెట్టాలన్నారు. వైసీపీ కలర్ వాడొద్దని ఆయన సూచించారు. గత ప్రభుత్వంలో ఇచ్చిన ఇల్లు సైతం ఇప్పటికీ ప్రజలకు ఇవ్వలేదన్నారు. రేపు కేంద్ర జలశక్తి మంత్రిని కలుస్తామని సోము వీర్రాజు తెలిపారు. మంత్రి పోలవరంపై గతంలో సమీక్ష చేశారని.. ప్రస్తుత పరిస్థితి ఏంటని, వాస్తవాలు తెలుసుకుంటామన్నారు. పంచాయతీ శాఖా మంత్రిని కూడా కలుస్తామన్నారు. పంచాయతీ సర్పంచుల నిధుల విషయంలో ఏపీలో గందరగోళం నెలకొందన్నారు. సర్పంచులకు నిధులు నేరుగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. సర్పంచుల ఖాతాల్లో పడ్డ నిధులు, రాష్ట్ర ప్రభుత్వం తమ ఖాతాలోకి మళ్ళిస్తోందని ఆయన ఆరోపించారు. పోలవరం ప్రాజెక్ట్ కోసం రాష్టం చాలా నిధులు అడుగుతోందని.. వాస్తవాలు తెలుసుకోవాలని ఏపీ బీజేపీ ప్రయత్నం చేస్తోందన్నారు.

# రాజధాని ఎక్స్‌ప్రెస్‌లో పొగలలో తప్పిన ప్రమాదం

అమరావతి, ఏప్రిల్ 9 (మనం న్యూస్): నెల్లూరు జిల్లా కావలి రైల్వే స్టేషన్లో చెన్నై–ఢిల్లీ రాజధాని ఎక్స్‌ప్రెస్‌కు పెను ప్రమాదం తప్పింది. రైల్లో ఉన్నట్లుండి పొగలు రావడంతో కలకలం రేగింది. ఈ ఘటనతో ప్రయాణికులు భయాందోళనలకు గురయ్యారు. చెన్నై నుంచి ఢిల్లీ హజరత్ నిజాముద్దీన్ వెళ్తున్న రాజధాని ఎక్స్‌ప్రెస్ బీ–5 బోగీలో నుంచి పొగలు రావటాన్ని రైల్వే సిబ్బంది గుర్తించారు. రైల్వే సిబ్బంది, అధికారులు వెంటనే అప్రమత్తమయ్యారు. వెంటనే రైలును కావలి రైల్వేస్టేషన్లో నిలిపివేశారు. పొగలు రావడంతో రైల్వేస్టేషన్ సమీపంలో సుమారు 20 నిమిషాల పాటు రైలు నిలిచిపోయింది. ఈ ఘటనపై విచారణ జరిపిన రైల్వే అధికారులు.. బ్రేక్ జామ్ కారణంగానే పొగలు వెలువడ్డాయని తెలిపారు. రైలు మరమ్మతులు చేసిన తర్వాత మళ్లీ ప్రయాణం ప్రారంభించామన్నారు. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు. ఎవరూ కూడా గాయపడలేదు. గతంలో కూడా బ్రేక్ లాక్ జామ్ కారణంగా రైళ్లలో పొగలు వచ్చాయి. అంతకుముందు పూణే నుంచి జమ్మూ తావి మధ్య నడుస్తున్న జీలం ఎక్స్ప్రెస్ రైలులో పొగలు వెలువడ్డాయి. దీంతో ప్రయాణికులు చైన్ లాగి రైలును నిలిపివేశారు. దీంతో పాటు అజ్మీర్ నుంచి బ్రాంద్రా వెళ్తున్న



అజ్మీర్–బాంద్రా రైలులో కూడా బ్రేక్ లాక్ జామ్ కారణంగా మంటలు చెలరేగాయి. దీంతో ప్రయాణికుల్లో భయాందోళన నెలకొంది. అయితే.. రైల్వే ఉద్యోగులు ప్రయాణికులను బయటకు తీసుకొచ్చి అదుపులోకి తెచ్చారు.

## బీఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

(మొదటిపేజీ తరువాయి)

వరంగల్లో బీఆర్ఎస్ భారీ మహాసభ నిర్వహించాలని అధిష్ఠానం నిర్ణయించింది. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా విస్తృతంగా నిర్వహించుకుంటున్న బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనాల కార్యక్రమాలకు పార్టీ శ్రేణుల నుంచి మంచి స్పందన వస్తుందని మంత్రి కేటీఆర్ ప్రకటనలో తెలిపారు. ఏప్రిల్ 25న నియోజకవర్గ స్థాయి పార్టీ ప్రతినిధుల సభలు నిర్వహించుకోవాలని... ఈ సమావేశాలు పార్టీ నియమించిన ఇంఛార్జు, స్థానిక ఎమ్మెల్యేల అధ్యక్షతన కొనసాగుతుందన్నారు. జిల్లా పార్టీ అధ్యక్షులు ఈ సమావేశాల నిర్వహణను సమన్వయం చేస్తారని పేర్కొన్నారు. ప్రతి నియోజకవర్గంలో అన్నీ గ్రామాలు, వార్డుల్లో ఆ రోజు ఉదయమే పండగ వాతావరణంలో పార్టీ జెండాలు ఎగరవేయాలని, గ్రామాలు, వార్డుల్లో జెండా పండుగ కార్యక్రమం ముగించుకుని ఉదయం 10 గంటల కల్లా నియోజకవర్గ కేంద్రాల్లో ప్రతినిధులు సభ సమావేశ స్థలికి చేరుకోవాలని పార్టీ శ్రేణులను కోరారు. సమావేశాలకు హాజరయ్యే పార్టీ ప్రతినిధులకు అవసరమైన భోజనాలు, ఇతర వసతులు ఏర్పాటు చేయాలని, వేసవికాలం నేపథ్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని పార్టీ ఎమ్మెల్యేలు, ఇంఛార్జులకు కేటీఆర్ సూచించారు.

**మూడు అసెంబ్లీ నియోజకవర్గాలకు ఇన్‌చార్జ్‌లు..**

మూడు అసెంబ్లీ నియోజకవర్గాలకు ఇన్‌చార్జ్‌ల పార్టీ అధినేత కేసీఆర్ నియమించారు. కంటోన్మెంట్ అసెంబ్లీ ఇంఛార్జ్‌గా మర్రి రాజశేఖర్ రెడ్డి, గోషామహల్ నియోజకవర్గం ఇంఛార్జ్‌గా నంద కిషోర్ వ్యాస్ బిలాల్, భద్రాచలం నియోజకవర్గ ఇంఛార్జ్‌గా ఎంపీ మాలోతు కవితలను నియమిస్తూ ఆదేశాలు జారీ చేశారు. వీరు ప్రస్తుతం కొనసాగుతున్న ఆత్మీయ సమ్మేళనాలతోపాటు భారాస ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాల నిర్వహణ, నియోజకవర్గాలకు బాధ్యులుగా కొనసాగుతారు.

## ఫేక్ న్యూస్ కట్టడికి యత్నం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 9: అసత్య, తప్పుడు వార్తలను కట్టడి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోందని కేంద్ర న్యాయశాఖ మంత్రి కిరణ్ రిజిజు పేర్కొన్నారు. ఈ క్రమంలో ఫేక్ న్యూస్‌ను గుర్తించేందుకు ఇప్పటివరకు ఉన్న నిబంధనలను సవరించేందుకు సంప్రదింపుల ప్రక్రియ నడుస్తోందన్నారు. వీటిని అమలులోకి తీసుకురావడానికి ముందు అనేక చర్చల అవసరముందన్నారు. జమ్మూ కశ్మీర్‌లో జరిగన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన.. తప్పుడు వార్తల కట్టడిపై కేంద్రం పని చేస్తోందన్నారు. 'మొత్తం ఎన్నికల పద్ధతిలోనే కొన్ని మార్పులు తేవాలని చూస్తున్నాం. దీనిపై ఎటువంటి హామీ ఇవ్వలేను. ఎందుకంటే దీనిపై ప్రస్తుతం సంప్రదింపులు కొనసాగుతున్నాయి. నకిలీ, తప్పుడు వార్తలు, తప్పు దోవ పట్టించే సమాచారం వంటి ముఖ్యమైన వాటిని నిర్వచించాలంటే సుదీర్ఘ మైన ప్రక్రియ అవసరం. వాటిని గుర్తించే పనిలోనే ఉన్నాం' అని పేర్కొన్నారు. మరోవైపు ఎన్నికల్లో భాజపాను ఎదుర్కోవాలంటే విపక్షాల ఐక్యత అవసరముం దని నేషనల్ కాన్ఫరెన్స్ అధ్యక్షుడు ఫరూక్ అబ్దుల్లా పిలుపునివ్వడంపై స్పందిం చిన రిజుజు.. అధికారంలో ఉన్న ప్రభుత్వం బలంగా ఉందనే విషయం ఆయన ప్రకటన రుజువు చేస్తోందన్నారు. జమ్మూ కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల నిర్వహణపై ప్రశ్నించగా.. నిర్ణీత సమయంలో ఎన్నికలు జరుగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ సవరణ రూల్స్‌కు సంబంధించి కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీశాఖ ఇటీవల నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ నోటిఫికేషన్ ప్రకారం, ప్రభుత్వానికి సంబంధించి నకిలీ, అసత్య లేదా తప్పుదోవ పట్టించే ఆన్లైన్ కంటెంట్ గుర్తించేందుకు గాను ప్రభుత్వం ఫ్యాక్ట్ చెక్ యూనిట్ను ఏర్పాటు చేసుకునే అధికారం ఉంటుంది. ఆ యూనిట్ గుర్తించిన వార్తలను సదరు సోషల్ మీడియా సంస్థలు తొలగించాలి. నిబంధనలను అతిక్రమించే సంస్థలు 'సేఫ్ హార్బర్' ఇమ్యూనిటీ కోల్పోయే ప్రమాదం ఉంటుంది.

## అమరావతిలో ఉద్రిక్తత

(మొదటిపేజీ తరువాయి)

తీరం వెంబడి ఉన్న రీచ్‌లలో అక్రమాలపై ఎవరికి వారు చాలెంజ్‌లు చేసుకుని అమరేశ్వరాలయంలో ప్రమాణాలకు సిద్ధమయ్యారు. ముందస్తు చర్యల్లో భాగంగా పోలీసులు అమరావతిలో 144 సెక్షన్ అమలు చేసి చెక్‌పోస్టులు ఏర్పాటు చేసినా ఇరుపార్టీల నాయకులు కార్యకర్తలతో ఆలయం వద్దకు చేరుకున్నారు. ఈ క్రమంలో తొలుత శ్రీధర్ ఆలయానికి వస్తుండగా డీఎస్పీ ఆదినారాయణ తన సిబ్బందితో అడ్డుకుని అదుపులోకి తీసుకున్నారు. ఆయన్ను ఐదుగంటల పాటు కారులో తిప్పి దాచేపల్లి వరకు తీసుకెళ్లి సాయంత్రం 4గంటలకు గుంటూరులోని ఇంటి వద్ద వదిలిపెట్టారు. శ్రీధర్‌ను అదుపులోకి తీసుకున్న తర్వాత శంకరరావు తన అనుచరులతో ఆలయ గాలిగోపురం వద్దకు వచ్చారు. అక్కడ కుర్చీలో కూర్చొని శ్రీధర్ ఒక్కడు వస్తే అభివృద్ధిపై చర్చిస్తానని ప్రకటనలు చేశారు. అదే సమయంలో శ్రీధర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. శ్రీధర్ ప్రమాణం చేయకుండా పారిపోయారని ప్రకటనలు చేసి కొంతసేపటికి తన అనుచరులతో కలిసి ఆయన వెళ్లిపోయారు. పోలీసులు టీడీపీ నాయకులపై ఆంక్షలు పెట్టి వైసీపీ నాయకుల పట్ల సానుకూలంగా వ్యవహరించారని టీడీపీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కొమ్మాలపాటికి మద్దతుగా నిలిచిన కార్యకర్తలపై పోలీసు లాఠీచార్జీ చేయడంతో ముగ్గురు గాయపడ్డారు. ఈ ఘటనతో ఆదివారం మధ్యాహ్నం వరకు అమరావతిలో కర్ఫ్యూ వాతావరణం నెలకొంది.

## తాడిపత్రిలో హైటెన్షన్..

(మొదటిపేజీ తరువాయి)

చెప్పారు కేతిరెడ్డి. అంతేకాదు అనవసర ఆరోపణలు చేస్తే.. లోకేష్ పాదయాత్ర తాడిపత్రి దాటి వెళ్లదని అల్టిమేటం జారీ చేశారు. జేసీ బ్రదర్స్ అరాచకాలకు సంబంధించిన అన్ని ఆధారాలు తన వద్ద ఉన్నాయని చెప్పారు. అంతేకాదు తాడిపత్రి టీడీపీ కార్యకర్తలను చంపింది జేసీ బ్రదర్స్ కాదా? టీడీపీ కార్యకర్తల ఇళ్లను ధ్వంసం చేసిన జేసీకి లోకేష్ ఎందుకు మద్దతు ఇస్తున్నారని ప్రశ్నించారు.. ఫోర్జరీ డాక్యుమెంట్లతో 154 వాహనాలను జేసీ ట్రావెల్స్ అక్రమ రిజిస్ట్రేషన్లు చేయించింది. ప్రబోదానందస్వామి ఆశ్రమం పై జేసీ దివాకర్ రెడ్డి దాడి చేయించారు. జేసీ బ్రదర్స్ అక్రమాలపై టీడీపీ నేతలు పోరాడిన సంగతి లోకేష్ కు గుర్తులేదా? అంటూ ప్రశ్నించారు. మాజీ మంత్రి పరిటాల రవీంద్రను చంపింది జేసీ బ్రదర్స్ అని పరిటాల సునీత ఆరోపించారు.. ఈరోజు జేసీ ఫ్యామిలీతో పరిటాల కుటుంబం చెట్టాపట్టాలేసుకుని ఎలా తిరుగుతోంది.. అసలు పరిటాల హత్య కు ఉపయోగించిన ఆయుధాలు సరఫరా చేసింది జేసీ బ్రదర్స్ కాదా అంటూ లోకేష్‌ను ప్రశ్నించారు ఎమ్మెల్యే కేతిరెడ్డి.

## టీడీపీ హయాంలో మైనింగ్ దోపిడీ..

(మొదటిపేజీ తరువాయి)

ముందుకు పోలేవు అని తేల్చేశారు. పవన్ ముందు నువ్వు ప్రతిపక్ష నాయకుడిగా గుర్తింపు తెచ్చుకో ఎందుకంటే ప్రస్తుతం ఇప్పుడు రాష్ట్రంలో ప్రతిపక్షం చనిపోయింది ప్రజలు నుండి గుర్తింపు కూడా లేదు ఎవ్వరికి. రాష్ట్రంలో జగన్ ప్రభుత్వాన్ని దించే పరిస్థితి లేదు ప్రజలందరూ జగన్ వెంటే ఉన్నారు మరోసారి జగనే సీఎం అవుతారు. మొన్న పట్టాభిరామ్ మాట్లాడుతూ ట్రైలర్,టీజర్ అన్నాడు గన్నవరంలో చావుతప్పి కన్నులు లొట్టబోయిన పరిస్థితి జరిగిన ఇంకా బుద్ధి రాలేదు. తెలంగాణలో ఓటుకు నోటుతో పారిపోయిన దొంగలు నాలుగురు ఎమ్మెల్యేలను కోట్లతో కొనేసి ఒక్క ఎమ్మెల్సీ గెలిచి ట్రైలర్ అంటున్నారు. టిడిపికి దమ్ము ధైర్యం ఉంటే ఇంకా సంవత్సరకాలం ఉంది 19 మంది ఎమ్మెల్యేలను రాజీనామా చేసి ప్రజల్లోకి వెళ్లి గెలవమనండి అప్పుడు చూద్దాం సినిమా అన్నారు మంత్రి కొట్టు సత్యనారాయణ. నిన్న ఆదోని ఎమ్మెల్యే కూడా జగన్ ఎంతో సమర్ధవంతంగా పనిచేస్తున్నారు. జగన్ కు మరో అవకాశం ఇస్తే అనుభవ పూర్వకంగా మరింత అభివృద్ధి చేస్తారని అన్నారు మీరు ఏదో ముక్కలు చేసి కలిపించి చెప్పారు. మే 25న శ్రీశైలంలో జరిగే కుంభాభిషేకానికి సీఎం జగన్ వస్తారన్నారు మంత్రి. మాస్టర్ ప్లాన్‌లో భాగంగా క్యూ కాంప్లెక్స్ డిజైన్ అయితే సీఎం జగన్ చేతుల మీదుగా ఫౌండేషన్ వేయించి గ్యాలరీ ఏర్పాటు చేస్తాం అని తెలిపారు మంత్రి కొట్టు సత్యనారాయణ.

## తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకున్న ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన



తిరుచానూరు, ఏప్రిల్ 9, మనం న్యూస్: తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకున్న రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్ర నాథ్ రెడ్డి.ఆదివారం ఉదయం రాష్ట్ర ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్ఎస్ రావత్ తో కలిసి రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకున్నారు. శ్రీ పద్మావతి అమ్మవారిని ప్రత్యేక దర్శనం చేయించిన ఆలయ అధికారులు ఏఈఓ ప్రభాకర్ రెడ్డి, అర్చకులు వారికి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## శ్రీవారు, శ్రీ పద్మావతి అమ్మవారికి బంగారు చీరల బహూకరణ



తిరుపతి(టీటీడీ), ఏప్రిల్ 9, మనం న్యూస్: తెలంగాణ రాష్ట్రం సిరిసిల్లకు చెందిన శ్రీ నల్ల విజయ్ ఆదివారం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి, తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారికి అగ్గిపెట్టెలో పట్టే బంగారు చీరలను బహూకరించారు. తిరుపతి శ్రీపద్మావతి విశ్రాంతి గృహంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కె ఎస్ జవహర్ రెడ్డి చేతుల మీదుగా వీటిని అందించారు. స్వామి వారికి రూ 45 వేల విలువ చేసే బంగారు చీరను అగ్గిపెట్టెలో పట్టేలా ఆయన తయారు చేయించారు. అలాగే శ్రీ పద్మావతి అమ్మవారికి అగ్గిపెట్టెలో పట్టేలా 5 గ్రాముల బంగారంతో జరీ చీర తయారు చేయించారు.

## రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఘన వీడ్కోలు




తిరుపతిటౌన్, ఏప్రిల్ 9, మనం న్యూస్: రెండు రోజుల పర్యటన ముగించుకొని తిరుగు ప్రయాణమైన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కేఎస్ జవహర్ రెడ్డికి తిరుపతి రైల్వే స్టేషన్ లో ఘన వీడ్కోలు లభించింది.రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ గౌరవ ప్రధానమంత్రి నిన్న ప్రారంభించడం జరిగిందని నేడు మొదటిసారిగా తిరుపతి నుండి వందే భారత్ ప్రయాణిస్తుండడంతో నేడు 11 గంటలకు విమానాశ్రయం నుండి వెళ్లవలసి ఉండగా టికెట్ను క్యాన్సిల్ చేసుకుని వందే భారత్ లో ప్రయాణించడం జరుగుతున్నదని అన్నారు. తిరుపతి జిల్లాలో టిటిడి అభివృద్ధి పనులకు సంబంధించి పలు పర్యటనలు పూర్తిచేసుకుని నేటి మధ్యాహ్నం తిరుపతి రైల్వే స్టేషన్ కు చేరుకొని సి ఎస్ గుంటూరు వరకు ప్రయాణించి అక్కడ నుండి విజయవాడ చేరుకోనున్నారు.టీటీడీ ఈవో ధర్మారెడ్డి జిల్లా కలెక్టర్ కె వెంకటరమణారెడ్డి, జాయింట్ కలెక్టర్ డీకే బాలాజీ , జేఈవోలు సదా భార్గవి, వీర బ్రహ్మయ్య, నగరపాలక కమిషనర్ హరిత, స్టేషన్ డైరెక్టర్ సత్యనారాయణ వీడ్కోలు తెలిపిన వారిలో ఉన్నారు.

## శ్రీవారిని దర్శించుకున్న రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కె.ఎస్.జవహర్‌రెడ్డి



తిరుమల, ఏప్రిల్ 9, మనం న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కె.ఎస్.జవహర్‌రెడ్డి దంపతులు ఆదివారం ఉదయం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారి సుప్రభాత సేవలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.స్వామివారి దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించారు. డిప్యూటీ ఈవో రమేష్ బాబు తీర్థప్రసాదాలను అందజేశారు.



# ఘనంగా వర్శీటాప్ తపస్య యాత్ర



తిరుపతి, ఏప్రిల్ 9, మనం న్యూస్ సిటీ : స్థానిక కొత్త వీధి నందు వర్షిటాప్ తపస్య యాత్ర ఆదివారం జైన్ల ఆలయంలో మార్వాడీలు మహావీర్ విగ్రహానికి జీవిత ధార్మిక పూజలు నిర్వహించిన అనంతరం తపస్య యాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిత్తు జ్యువెలర్స్ అధినేత జిత్తు మాట్లాడుతూ రిషభనాథుడు, జైన్ మతం యొక్క మొదటి తీర్థంకా రు డు, అతను జైన శాస్త్రంలో, ఆర్థచక్రంలో 24 మంది ఉపాధ్యాయులు మొదటివాడు ఫోర్డ్ మేకప్ అని పిలిచే వారిని వివరించారు. ఎందుకంటే అతని బోధనలు ఒక వ్యక్తి పునర్జన్మలు, మరణాలు, సముద్రం దాటడానికి సహాయపడిందని ఇతిహాసాలు చెప్పడంతో పాటు అతన్ని మిలియన్ సంవత్సరం క్రితం జీవించినట్లు వర్ణిస్తాయని వివరించారు. జైన్లలో అత్యంత భక్తి శ్రద్ధలతో ఆకర్షించబడే ఐదు శాంతి తీర్థ కార ల లో శాంతినాథ్, రిష భ నాథ్ ఒకరిని తెలియజేశారు. అలాగే అతని త్యాజించిన తర్వాత పురాణాల ప్రకారం రిషభ నాధుడు ఆరు నెలలు పాటు ఆహారం లేకుండా ప్రయాణించాడని అతను మొదటి ఆహారం పొందిన రోజును జైన్లు, అక్షయ తృతీయ జరుపుకుంటారని గుర్తు చేశారు. అదేవిధంగా తన సోదరి సరిత ఆరు నెలలు తిని తినకుండా ఉపవాసంలో ఉన్నారని అందులో భాగంగా తన సోదరిని సరితా దేవతగా భావించి ఊరేగింపు కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని తెలియజేశారు. రిషభనాధుడు కేవలం ఆధ్యాత్మిక గురువు మాత్రమే కాదని జ్ఞానాన్ని వివిధ రూపాల్లో స్థాపించిన వ్యక్తి అని తెలిపారు. మత సూత్రాలను చాలా సులభంగా బోధించాడని అతను మోక్షం లేదా మోక్షాన్ని పొందడాన్నిసూచించబడుతుందన్నారు.ఇతనుమిలియన ,సంవత్సరాలు తపస్సు చేశాడని తర్వాత అష్ట పదానికి తిరిగి వచ్చాడని అక్కడ అతను ఉపవాసం ఉండి తన మోక్షానికి అంతర్గత ధ్యానం చేశాడని ఆ తర్వాత తీర్థంకుడు మోక్షానికి హాజరై ప్రదేశానికి కర్మలు చేయడానికి ఇంద్రుడు స్వర్గం నుండి తన తోటి దేవతలతో వచ్చాడని పేర్కొన్నారు. తన సోదరి సరితా ఆరు నెలలు తిని ఆరు నెలలు తినకుండా ఉపవాసం ఉండడం వల్ల ఆమె చేసినటువంటి కర్మలు పొయ్యి పుణ్యం వస్తుందని తమ నమ్మకం అని తెలియజేశారు. కేవలం జ్ఞానాన్ని పొందే ముందు తపస్సు చేస్తూ వేయి సంవత్సరాలు గడిపారని గుర్తు చేశారు ఆ తర్వాత దైవిక బోధన మందిరాలను సృష్టించాలని సూచించార న్నారు.ఈ కార్యక్రమంలో రాజేంద్ర బొహరా, మహావీర్ జైన్, ప్రకాష్ జైన్, గాన్ చంద్,, దేవేంద్ర కుమార్.ప్రవీణ్ ,రాకేష్, రాజేంద్ర,, కుశాల్ జైన్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని తిలకించేందుకు జైన్లు రేణిగుంట, చెన్నై, బెంగళూరు, మైసూరు,శ్రీకాళహస్తి, ప్రాంతాల నుంచి వచ్చి తిలకించారు. నగరంలో వర్శితాప్ తపస్య యాత్ర కొత్త వీధి నుండి తీర్థకట్టి వీధి గాంధీ రోడ్డు బజారు వీధి మీద ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మార్వాడీలు పాల్గొని, డాన్సులు, నృత్యాలు వేస్తూ అందరిని ఆకట్టుకునే విధంగా కార్యక్రమాన్ని నిర్వహించారు.

## పలు టీటీడీ ప్రాజెక్టులు పురోగతిలో ఉన్నందుకు అభినందించిన సీఎస్

తిరుపతిటౌన్, ఏప్రిల్ 9, మనం న్యూస్: టిటిడి లో అమలు చేస్తున్న, పురోగతిలో ప్రాజెక్టులు పరిశీలించడం జరిగిందని, టిటిడి చేపట్టిన కార్యక్రమాలు బాగున్నాయని ఈ సందర్భంగా అభినందిస్తున్నానని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కే జవహర్ రెడ్డి అన్నారు.ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జిల్లా పర్యటనలో టీటీడీ ఈవో ధర్మ రెడ్డి, జిల్లా కలెక్టర్ కె వెంకటరమణారెడ్డి, జాయింట్ కలెక్టర్ డీకే బాలాజీ , నెల్లూరు ఆర్డీవో మలోల డక్కిలి త హసిల్దార్ రమేష్ బాబు ఆదివారం ఉదయం తిరుమల శ్రీవారిని దర్శించుకున్న అనంతరం తిరుపతి జిల్లాలో వెంకటగిరి దగ్గర డక్కిలి మండలంలో పర్యటించి ప్రకృతి సాగు చేపట్టి వ్యవసాయ ఆహార ఉత్పత్తులను టీటీడీకి ఇవ్వనున్న దాత మురళీకృష్ణ వారి 300 ఎకరాల సాగు స్థలాన్ని పరిశీలించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జిల్లా పర్యటనలో టీటీడీ ఈవో ధర్మ రెడ్డి, రైతు సాధికార సంస్థ



విజయ్ కువార్ , జిల్లా కలెక్టర్ కె .వెంకటరమణారెడ్డి, జాయింట్ కలెక్టర్ డీకే బాలాజీ , నెల్లూరు ఆర్డీవో మలోల డక్కిలి త హసిల్దార్ రమేష్ బాబు జిల్లా అధికారులు ఉన్నారు. అనంతరం తిరుపతి టిటిడి గోశాల చేరుకొని అక్కడ కొత్తగా నిర్మించిన పశువుల దానా ఫీడ్ ప్లాంట్ , టిటిడి అగర్బత్తుల తయారీ రెండవ యూనిట్ పరిశీలించారు. అలిపిరి వద్ద నిర్మాణంలో ఉన్న శ్రీ పద్మావతి




చిన్నపిల్లల హృదయాలయ ఆసుపత్రి పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం శ్రీ పద్మావతి అతిథిగృహం తిరుపతి నందు టిటిడి అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించి వాళ్లు సూచనలు చేశారు. జిల్లాలో క్యాన్సర్ స్క్రీనింగ్ పై ఈనెల 15 నుండి క్షేత్రస్థాయిలో పరీక్షలు నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ వివరించారు. జిల్లాలో అందుబాటులో ఉన్న రెండు పింకు బస్సులతో పాటు ఇదివరకే మరో రెండు కోరడం జరిగిందని వాటి రాకతో పరీక్షల నిర్వహణ వేగవంతం అవుతుందని అన్నారు. ఇప్పటివరకు జిల్లాలో 1392 క్యాన్సర్ కేసులు నమోదైనట్లు రికార్డులు ఉన్నాయని అన్నారు. సి ఎస్ మాట్లాడుతూ క్యాన్సర్ నివారణకు స్విమ్స్ , టాటా క్యాన్సర్ ఆసుపత్రులు సంయుక్తంగా వైద్య చికర్చులు అందించే విధంగా ప్రణాళిక ఉండాలని సూచించారు.ఈ సమీక్ష లో టీటీడీ ఈవో ధర్మ రెడ్డి, జిల్లా కలెక్టర్ కె .వెంకటరమణారెడ్డి, జాయింట్ కలెక్టర్ డీకే బాలాజీ, జేఈవోలు సదా భార్గవి , వీర బ్రహ్మయ్య, స్విమ్స్ డైరెక్టర్ వెంగమ్మ , టిటిడి పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు....



## ఈనెల 14 నుండి సీపీఐ, సీపీఎం పాదయాత్రలో జయప్రదం చేయండి

తిరుపతి, ఏప్రిల్ 9, మనం న్యూస్: బీజేపీ హటావో– భారత్ బచావో అని సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి పిలుపు నిచ్చారు ఆదివారం ఉదయం 11 గంటలకు సిపిఐ కాళహస్తి నియోజకవర్గ సమావేశం తులసిరాజు అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు అనంతరం పి మురళి మాట్లాడుతూ కేంద్ర లో పరిపాలన చేస్తున్న నరేంద్ర మోడీ దేశాన్ని మనువాద సిద్ధాంతాం లో నడపాలని ఫ్యూడల్ వ్యవస్థ వైపుకి తీసుకుని పోతు దానికి అడ్డుగా ఉన్న రాజ్యాంగ రాజ్యాంగ వ్యవస్థలను ధ్వంసం చేసి పార్లమెంట్ కు సహితం జవాబు దారీ తనం లేకుండా ఏకపక్ష నిర్ణయాలు చేయడం వ్యతిరేకించిన వారిని వివిధ వర్గాల పై రాజ్యాంగ సంస్థలు ను ప్రయోగించి అనిచివేడ. తన అనుయాయులకు అందలాలు ఎక్కించడం ఆదాని అవినీతి పై జాయింట్ పార్లమెంటరీ కమిటీ వేయడానికి బీజేపీ ఎందుకు వ్యతిరేకిస్తుంది అని ప్రశ్నించే వారిని.అవితి వ్యక్తుల ను ఆక్షేపించారు అని చటంలో వెతికి శిక్ష లు వేయిండం అప్రజాస్వామ్య గా పార్లమెంటు సభ్యత్వం తొలగించడం లాటి చర్యలను డేగా ప్రభాకర్ తీవ్రంగా దుయ్యబట్టారు దేశంలో బిజెపి రాష్ట్రంలో వైసిపి అధికారం వచ్చిన నిత్యవసర సరుకులు ధరలు విపరీతంగా పెరిగిపోయినాయని వంట గ్యాస్ ధరలు తో పాటు పెట్రోల్ డీజిల్ ధరలు రైల్వే ఆర్టీసీ



చార్జీలు విపరీతంగా పెరిగిపోతున్నాయి అలాగే నాలుగు సంవత్సరాల్లో ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీల పైన దాడులు మహిళలు పైన అత్యాచారాలు జరుగుతున్నాయి కనుక ఇటువంటి విధానాలు ఎండగడుతూ దేశవ్యాప్తంగా ఉభయ కమ్యూనిష్టు పార్టీ ఈ నెల 14 అంబేద్కర్ జయంతి నాడు బీజేపీ హటావో భారత్ బచ్చా వో నినాదం తో స్దానిక ప్రజా సమస్యలు జోడించి ప్రచారం ఆందోళన కార్యక్రమం ప్రారంభించి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.కాళహస్తి నియోజక వర్గం కార్యదర్శి జనమాల గురవయ్య మాట్లాడుతూ సిపిఐ సిపియం పార్టీ లు ఒకటి రెండు రోజుల్లో కూర్చుని జిల్లా ఫోగ్రామ్ పై చర్చించి కార్యాచరణ ను రూపొందించి పార్టీ కి ప్రజలకు తెలియజేస్తామని వివరించారు ఈ కార్యక్రమం లో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కేతారి రాధాకృష్ణ సిపిఐ మండల కార్యదర్శి శివకుమార్ గోపి శీను సంఘ సభ్యులు మనీ టి మళ్లీ రాజయ్య మల్లయ్య తదితరులు పాల్గొన్నారు

## మా నమ్మకం, మా భవిష్యత్ జగనన్న కార్యక్రమం...



రామకుప్పం, ఏప్రిల్ 9, మనం న్యూస్: మండల రామకుప్పం రామనగర్ కాలానీలో ఆదివారం వై. సి. పి నేతలు మా నమ్మకం మా భవిష్యత్ నువ్వే జగనన్న కార్యక్రమాన్ని నిర్వహించారు గడపగడపకి వెళ్ళి వై. ఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలు గురించి ప్రజలకు కరపత్రాలు పంపిణి చేసి వివరించారు ఈ కార్యక్రమంలో ఎం. పి. పి సుబ్రమణ్యం స్థానిక ఎం. పి. టి. సి పంచాయితీ పార్టీ అధ్యక్షుడు అప్పి, సందీల్,శంకర్, యస్వంత్ పెనువేలు, గోపి, హరీష్ తదితరులు పాల్గొన్నారు

## స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి సన్నిధిలో మాజీ మంత్రివర్యులు గల్లా అరుణకుమారి

కాణిపాకం, ఏప్రిల్ 9, మనం న్యూస్ : శ్రీ స్వామివారి దర్శించుకున్న మాజీ మంత్రివర్యులు గల్లా అరుణకుమారి , స్వామి వారిని దర్శించుకున్నారు, వీరికి స్వాగతం పలికి దర్శనం ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేసిన దేవస్థానం ఈ.వో వెంకటేశు , ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్లు జగన్నాథ రెడ్డి, మణి నాయుడు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు,

## మూగ జీవాల ప్రాణాలు తీస్తున్న ప్లాస్టిక్ భూతం



కుప్పం, ఏప్రిల్ 9, మనం న్యూస్: కుప్పంలో పట్టణంలో ప్లాస్టిక్ భూతం మూగజీవాల ప్రాణాలు తీస్తుంది. మానవ తప్పిదాల వల్ల నోరులేని జీవులు మృత్యువాత పడుతున్నాయి. పచ్చని పచ్చిక బయళ్లు తినాల్సిన ఆవులు చెత్తకుప్పలలో ప్లాస్టిక్ వ్యర్థాలు తిని అనారోగ్యం చెందుతున్నయని ఆదివారం జంతు ప్రేమికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆవుల యజమానులు కేవలం పాలు పితుక్కుని వాటిని రోడ్లపై వదిలేస్తున్నారని పట్టణవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్లాస్టిక్ వ్యర్థాలు తినడం ద్వారా ఆవులకే కాకుండా ఆవు పాల ద్వారా మనుషులకు కూడా వ్యాధులు సంక్రమించే ప్రమాదం వైద్యులు అంటున్నారు. ఇకనైనా సంభందిత అధికారులు పట్టణంలో విచ్చలవిడిగా తిరిగే ఆవులను గోశాలలకు తరలించాలని జంతు ప్రేమికులు కోరుతున్నారు.

## 'జగనన్న మా నమ్మకం నువ్వే'పై సర్పంచ్, వైసీపీ నాయకుల ప్రచారం



బంగారుపాలెం, ఏప్రిల్ 9, మనం న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశం మేరకు మన పూతలపట్టు శాసనసభ్యులు సలహాలు మేరకు ఆదివారంబంగారుపాలెం మండలంలోని కీర మంద గ్రామపంచాయతీ పరిధిలో సర్పంచ్ రాజా. పంచాయతీ కన్వీనర్ వైయస్సార్ నాయకుడు సాంబయ్య. పలువురు నాయకులు కీరమంద గ్రామంలో ఇంటింటికి తిరిగి వైయస్సార్ పార్టీ చేపట్టిన పథకాలను ప్రజలకు వివరిస్తూ ఇంటింటికి వైయస్సార్ స్టిక్కర్లను వారి ఇంటి తలుపుకు అతికిస్తూ ప్రచారాన్ని కొనసాగించారు. ఇందులో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలన్నీ ప్రతి ఒకటి పూర్తి చేసిన ఘనత వైయస్ఆర్ ప్రభుత్వానికి దక్కిందని సర్పంచి రాజా పంచాయతీ కన్వీనర్ సాంబయ్య ప్రజలకు వివరించారు. అలాగే 2024 ఎన్నికల్లో వైఎస్ఆర్ పార్టీ గెలిపించి మరొకసారి మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని సీఎంగా చూడడమే మన అందరి బాధ్యతని ప్రజలకు తెలియజేస్తూ ఇంటింటికి వెళ్లి మహిళలకు తెలియజేశారు. కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నియోజకవర్గ స్థాయిలో బూత్ కమిటీలను బలోపేతం చేయండి



తిరుపతి, ఏప్రిల్ 9, మనం న్యూస్: తిరుపతి జిల్లా వెంకటగిరి పట్టణంలో బిజెపి కార్యాలయం నందు బూత్ స్వశక్తి కరణ్ అభియాన్ శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం వెంకటగిరి అసెంబ్లీ కన్వీనర్ రాా= నాయుడు గారు అధ్యక్షతన నిర్వహించారు. బూత్ స్వశక్తి కరణ్ అభియాన్ రాష్ట్ర మెంబెర్, బిజెపి రాష్ట్ర కార్యదర్శి కునిగిరి నీలకంఠం ముఖ్యఅతిథిగా మరియు బూత్ స్వశక్తి కరణ్ అభియాన్ జిల్లా కమిటి సభ్యుడు డా.చంద్రప్ప, మెంబెర్ అనూష రామకృష్ణ,జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు ప్రశాంతిగారు పాల్గొన్నారు. బూత్ స్వశక్తి కరణ్ అభియాన్ జిల్లా కమిటీ సభ్యుడు డాక్టర్ చంద్రప్ప వెంకటగిరి అసెంబ్లీ స్థాయి నాయకులకు పోలింగ్ బూత్ స్థాయిలో బలోపేతం చేయడానికి చేయవలసిన ప్రధాన అంశాలను జాతీయ పార్టీ మరియు రాష్ట్ర పార్టీ సూచనల మేరకు బూత్ స్వశక్తికరన్ అభియాన్ శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మండల ఇన్చార్జి లు మరియు కమిటీ సభ్యులు పాల్గొనడం జరిగింది.

# ఘనంగా జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం

బుచ్చినాయుడు కండ్రిగ, ఏప్రిల్ 9, మనం న్యూస్: తిరుపతి జిల్లా. బుచ్చినాయుడు కండ్రిగ మండలం. వైయస్సార్సీపి మండల అధ్యక్షులు ఆరని విద్యానాథరెడ్డి మండలంలో విస్తృత పర్యటన. అధ్యక్షులు ఆరని విద్యనాథ రెడ్డి ఆధ్వర్యంలో ఈరోజు పుత్తేరి సచివాలయం పరిధిలో ఉన్నటువంటి పీవీ కండ్రి పంచాయతీ. పార్లపల్లి గ్రామం నందు జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్న పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆరనివిద్యానందరెడ్డిమాట్లాడుతూ మండలంలో జరుగుతున్నటువంటి జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని అన్ని సచివాలయ పరిధిలో ఉన్నటువంటి సచివాలయ కన్వీనర్సు, గృహ సారధులు, వాలంటీర్స్ అందరూ కలిసి ప్రజల్లోకి వెళుతున్నారని తెలిపారు. అలాగే జగనన్న ఆదేశించినటువంటి ఈ కార్యక్రమాన్ని తప్పకుండా వైఎస్ఆర్సిపి నాయకులు మరియు సర్పంచులు, ఎంపిటిసిలు గృహ సారధులు, వాలంటీర్స్, సచివాలయం కన్వీనర్సు. ప్రతి ఇంటింటికి వెళ్లి జగనన్నే. మా భవిష్యత్తు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలతూరు ఎంపీటీసీ కోకిల, వరలక్ష్మి సచివాలయం కన్వీనర్ రమేష్., భాస్కర్ రెడ్డి. తులసి రామ్, అజయ్ కుమార్ రెడ్డి. పుట్టయ్య. వీరాస్వామి. మనోహర్. రవి. లక్ష్మీనారాయణ. రమణయ్య. మరియు వాలంటీర్లు వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

# జయహో జనతా కార్యక్రమం



కుప్పం, ఏప్రిల్ 9, మనం న్యూస్: ఎన్టీఆర్ మాటల స్ఫూర్తితో మొదలైన ప్రయాణానికి రెండు సంవత్సరాలు. రెండు సంవత్సరాలుగా మాతో కొనసాగుతున్న మా సభ్యులను నేరుగా కలిసి అభినందించడం. ఇప్పటి వరకు చేస్తున్న కార్యక్రమాలను కొనసాగిస్తూ నూతన కార్యక్రమాల గురుంచి వివరించటం. జయహో జనతా కార్యక్రమం ద్వారా 2023లో 10,000 మంది వాలంటీర్స్ ని ట్రస్ట్ సభ్యులుగా చేర్చటం మా మీట్ గ్రీట్ ముఖ్య ఉద్దేశం. వేసవి కాలంలో పశువులు సంరక్షణ కోసం, పశువుల ఆరోగ్యం పట్ల, మందులు, రైతులకు సూచనలు మరియు సలహాలు, వెటనరి వైద్యుల సహాయంతో ఖ. లీలా వినోద్ అధ్వర్యంలో పి ఈ ఎస్ మెడికల్ కాలేజి పరిధిలోని ఈ మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగింది. సాయి రూప్, లీలా వినోద్, మణి, బుల్లెట్ నాయుడు, హోసూర్ శ్రీనివాసులు, మీసేవ, వెంకటేష్, రాజేంద్ర, రంగ, శివ కుమార్, హర్ష, భాస్కర్, రవి, కుమార్, చందు, తిరుమల, చలపతి, కోదండ రామయ్య, . సుబ్రహ్మణ్యం, మదన్, మంజునాథ్, గోవిందప్ప తదితదురులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మా నమ్మకం మా భవిష్యత్ జగనన్న కార్యక్రమం

రామకుప్పం, ఏప్రిల్ 9, మనం న్యూస్ : మండల రామకుప్పం రామనగర్ కాలనీలో ఆదివారం వై. సి. పి నేతలు మా నమ్మకం మా భవిష్యత్ నువ్వే జగనన్న కార్యక్రమాన్ని నిర్వహించారు గడపగడపకి వెళ్ళి వై. ఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలు గురించి ప్రజలకు కరపత్రాలు పంపిణి చేసి వివరించారు ఈ కార్యక్రమంలో ఎం. పి. పి సుబ్రమణ్యం స్థానిక ఎం. పి. టి. సి పంచాయితీ పార్టీ అధ్యక్షడు అప్పి, సందీల్,శంకర్, యస్వంత్ పెనువేలు, గోపి, హరీష్ తదితరులు పాల్గొన్నారు

# క్రైస్తవ్యానికి పునాది పునరుత్థానం

- దేవుని యందు భయభక్తులతో జీవించాలి
- పాస్టర్ అబ్రహాం బాబు



కురబలకోట, ఏప్రిల్ 9, మనం న్యూస్: క్రైస్తవ్యానికి పునాది పునరుత్థానమేనని మండలంలోని ఆరోగ్యపురం సీఎస్ఐ చర్చి ఫాస్టర్ ఎ.అబ్రహాం బాబు ఉద్బోధించారు. ఈస్టర్‌ను పురస్కరించుకుని ఆదివారం ఆయన వాక్యోపదేశం చేస్తూ మనందరి కొరకు యేసు క్రీస్తు మాదిరికరంగా జీవించి వెళ్లారన్నారు. యోగ్యతగా ఎలా జీవించాలో చూపారన్నారు. మనస్సు మాట కాకుండా బుద్ధిని అనుసరించి నడచుకోవాలన్నారు. దేవుని యందు భయభక్తులతో బుద్ధి సాధ్యమవుతుందన్నారు. ఇతరుల పట్ల మీరు ఎలా మసలుకుంటారో వారి నుం డి అలాంటిదే లభిస్తుందన్నారు. ఏదో చిన్న మాటన్నా రని లేదా నష్టం, బాధ కలిగించారని పెద్ద వాటిని వదిలించుకోవడం సరికాదన్నారు. ఎంత ఏడ్చినా గడచిన కాలం రాదన్నారు. ఉన్నప్పుడే సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ముఖ్యంగా విరిగి నలిగిన హృదయంతో దేవుని మాట వినే వారికి నిత్య జీవం లభిస్తుందన్నారు. స్వంత ప్రయోజనం కన్నా పది మందికి ఉపయోగపడేవాటిపై తాపత్రయం ఉండా లన్నారు. నిన్ను అందరూ ఇష్టపడాలంటే ఇతరులతో కూడా మీ ప్రవర్తన అలానే ఉండాలన్నారు. విరోధం, ఈర్ష్యాద్వేషాలు పతనానికి దారితీయిస్తాయన్నారు. కలసిమెలసి జీవించేవారికి కాలం కూడా కలసి వస్తుందన్నారు. వినయ విధేయతలు కలిగిన వారికి భవిష్యత్తు కూడా దారి ఇస్తుందన్నారు. గ్రామస్తులతో పాటు వైఎస్సార్ సీపీ యువనాయకులు ఆరోగ్యపురం జి. ఆనందకుమార్ పాల్గొన్నారు.

# కొత్త జీవితానికి నాంది యేసు పునరుత్థానం



మదనపల్లి, ఏప్రిల్ 9, మనం న్యూస్ క్రైమ్: కొత్త జీవితానికి నాంది యేసు పునరుత్థానం అని ప్రజలందరి విమోచనం యేసు తన ప్రాణాలను ఫణంగా పెట్టి కొత్త జీవితాన్ని ప్రసాదించారని మదనపల్లె సియస్ఐ జెసిఎం చర్చి పాస్టర్ రెవరెండ్ సునీల్ వరకుమార్ అన్నారు. ఆదివారం మదనపల్లి సిఎస్ఐ జెసిఎం చర్చి ఆలయంలో ఈస్టర్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సంద ర్భంగా ఆలయాన్ని పరిమళ సువాసనలు వెదజల్లే గుండుమల్లెలు, కనకాంబరాలు తదితర పూలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. ముందుగా జ్ఞానోదయ క్షేత్రమైన మిషన్ కాంపౌండ్ నుంచి చర్చ్ వరకు క్రైస్తవ భక్తిగీతాలు పాడుకుంటూ ర్యాలీగా చేరుకున్నారు. ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసిన భక్తులు ఈస్టర్ ప్రత్యేక ఆరాధనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డేవిడ్ స ంజయ్ కొయర్ బృందం ఆలపించిన ప్రత్యేక గీ తాలు ఆకట్టుకున్నాయి. అనంతరం బైబిల్ వా క్యాలు చదువుకుని పాస్టర్ సునీల్ వరకుమార్ ప్రసంగంలోకి వెళ్లారు. ఈ సందర్భంగా పాస్టర్ ఈస్టర్ సందేశంలో యేసు పునరుత్థాన సందేశాన్ని వివరించారు. ప్రభువైన ఏసుక్రీస్తు గుడ్ ఫ్రైడే రోజున శిలువ మరణం పొందిన తరువాత సమాధి చేయబడ్డాడని అయితే ఆయన చెప్పిన విధంగా మరణాన్ని జయించి తిరిగి లేచాడన్నారు. ఆయన నీ నా పాపముల కోసం చనిపోయి తిరిగి జన్మించి పునరుత్థాను డైనట్లు స్పష్టం చేశారు. మన జీవితాల్లో కొత్త వె లుగులు నింపడానికి సరికొత్త జీవితం ప్రారంభి ంచడానికి నాందీనే యేసు పునరుత్థానం అని ప్రసంగంలో తెలిపారు. ప్రతి ఒక్కరు తాము చేసిన పాపాలను ఒప్పుకొని యేసు వైపు చూస్తే మంచి జీవితం అబ్బుతుందని, మంచి నడవడిక లభిస్తుందని వివరించారు. అనంతరం ఆయన కొన్ని ఉపమానాలను ఉటంకిస్తూ కోడి గుడ్డులో ంచి పిల్ల ఏ విధంగా అయితే రూపాంతరం జరుగుతుందో, గొంగలి పురుగు నుంచి సీతాకోక చిలుక గా ఏ విధంగా రూపాంతరం చెంది బయటకు వస్తుందో, చెట్టుకున్న ఆకులన్నీ రాలిపోయి కొత్త చిగురు ఎలాగా చిగురుస్తుందో మన జీవితాలు కూడా కొత్తగా చిగురిస్తాయన్నారు. యేసు తన ప్రాణాన్ని పణంగా పెట్టి విజయాన్ని మనకు చేకూర్చారని తెలిపారు. అనంతరం భక్తులు ఈస్టర్ సందేశాన్ని పంచుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ జేఈ భక్తవత్సలం, ట్రెజరర్ ఆనంద్ కుమార్, కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# నేచురల్స్ బ్యూటీ అకాడమీ ప్రారంభం



తిరుపతి, ఏప్రిల్ 9, మనం న్యూస్: నేచురల్ బ్యూటీ అకాడమిని పృథ్వి హీరో డైరెక్టర్, వంశీ రామ్ పృథ్వి బిల్డర్స్ అధినేత పృథ్వీ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. డాక్టర్ రేఖ దీప ప్రజ్వాలన చేశారు.స్థానిక లీల మహల్ సర్కిల్ సమీపంలో ఉన్న కీర్తి మెడికల్స్ ఎఫ్బి కేక్స్ పక్కన నేచురల్ బ్యూటీ అకాడమి ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పృద్వి మాట్లాడుతూ తిరుపతి నగరంలో చాలా చోట్లలో సెలూన్ వంటి పార్లాల్ లు ఉన్నాయని కానీ ఇక్కడ బ్యూట్యూషన్ ట్రైనింగ్ కోర్స్‌లు చేసి అనుభవం కలిగిన ఈ అకాడమీలో వున్నారని, దీనివల్ల ఎవరికి ఇటువంటి ఇబ్బందులు ఉండవని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు . అలాగే డాక్టర్ రేఖ మాట్లాడుతూ న్యాచురల్స్ బ్యూటీ అకాడమీలో బ్యూటిషన్ కోర్సులు చేసి నైపుణ్యం కలిగిన వీరి వద్ద బ్యూటిఫుల్ చేయించుకోవచ్చు ఎటువంటి సైడ్ ఎఫెక్టులు ఉండవని నిజానికి కళ్లై సెల్వి తను చేస్తున్న పనిలో మరి కొంతమందికి ఉపాధిని కల్పిస్తూ బ్యూటీ అకాడమీ ని తిరుపతి లో ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని సెల్వి ని అభినందించారు. న్యాచురల్ బ్యూటీ అకాడమీ ప్రోపరేటర్ కళ్లై సెల్వీ మాట్లాడుతూ మా అకాడమీలో స్కిన్ మరియు మేకప్ బ్యూటిషన్ లతోపాటు బేసిక్ , అడ్వాన్స్ , డిప్లమా వంటి భ్యూటిషన్ కోర్సులు ఇచ్చుట నేర్చు కొన్నవారికి వారికి సర్టిఫికెట్స్ మరియు ప్లేస్మెంట్స్ ఇప్పించగలమని , ఐ.ఎస్.ఐ మార్కు కలిగిన అకాడమీ అని కావున తిరుపతి ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఆశక్తి కలిగిన వారు ఈ నంభర్ను. 9133331617 సంప్రదించగలరని కోరారు.



# అర్హతే ప్రామాణికంగా..

బోడివాండ్లపల్లి(ఎర్రావారిపాలెం), ఏప్రిల్ 9, మనం న్యూస్: అర్హతే ప్రామాణికంగా.. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పార్టీలకు, మతాలకు, వర్గాలకు అతీతంగా అందజేస్తున్నట్లు చంద్రగిరి వైఎస్ఆర్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా సీఎం జగన్ పాలన కొనసాగిస్తున్నారన్నారు. ఆదివారం ఎర్రావారిపాలెం మండల పరిధిలోని బోడివాండ్లపల్లి పంచాయతీలో నాలుగో రోజు గడప గడపకు మహా పాదయాత్ర కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. ప్రతి గడపలో ఆత్మీయ పలకరింపు.. ఆశీర్వచనాలు అందజేశారు. మహిళలు హారతులు పట్టి ఆహ్వానం పలికారు. అంతకుముందు పంచాయతీ సర్పంచ్ మధుసూదన్ రెడ్డి, ఎంపీటీసీ చందన ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా మేకలోల్లపల్లి రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మేకలోల్ల పల్లి, వడ్డిపల్లి, కోనేటి వారి పల్లి, బోడి వాండ్ల పల్లి, మేదర మిట్ట, భూమిరెడ్డి గారి పల్లి, తోటి హరిజన వాడ, జట్టి హరిజనవాడ, దిగుమతి వాటి పల్లి, నాగలకుంట, వలస పల్లి, సారవంత పల్లిలో మోహిత్ రెడ్డి పర్యటించారు. అవ్వ ఎలా ఉన్నావు.. ఆరోగ్యం ఎలా ఉంది.. అంటూ చేతులు పట్టుకొని అప్యాయ పలకరింపులు.. చిన్నపిల్లలను ముద్దాడుతూ.. పలకరిస్తూ ఆకట్టుకున్నారు. ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. హౌసింగ్ సమస్యలపై సదరు ఏఈ పనితీరు పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు.

వైఎస్ఆర్సీపీకి ప్రజల్లో తరగని ఆదరణ.. సందర్భంగా మోహిత్ రెడ్డి మాట్లాడుతూ.. చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థిగా వైఎస్ఆర్సీపీ జాతీయ అధ్యక్షుడు, సీఎం జగనన్న అవకాశం కల్పించారని తెలిపారు. నన్ను ఆశీర్వదించి ఎమ్మెల్యే గా అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజా క్షేత్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఆదరణ పెరుగుతోందన్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి సఫలీకృతలయ్యారన్నారు. 2024లో జరిగే ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయ ఢంకా మోగిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా, రాష్ట్రాభివృద్దే అభిమతంగా సీఎం వైఎస్ జగన్ చేపట్టిన పాలన ఆదర్శమన్నారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి నియోజకవర్గ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పట్ల ప్రజల హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. స్థానిక సమస్యలు, సంక్షేమ పథకాల అమలు తీరు అడిగి తెలుసుకున్నారు. స్థానిక సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించారు.

రూ.1.49 కోట్లు నిధులతో అభివృద్ధి పనులు.. బోడివాండ్లపల్లి పంచాయతీలో రూ.1.49 కోట్ల నిధులతో అభివృద్ధి పనులు చేపట్టారు. గతంలో ఏ అభివృద్ధికి నోచుకోని పంచాయతీలు తుడా పరిధిలో చేరికతో రహదారులు ఏర్పాటు చకచకా సాగుతున్నాయని మోహిత్ రెడ్డి తెలిపారు. ఈ అభివృద్ధి పనులు చంద్రగిరి ఎమ్మెల్యే, తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చొరవ తీసుకున్నారని పేర్కొన్నారు. నియోజకవర్గంలో అన్ని ప్రాంతాలు సమానంగా అభివృద్ధి చెందాలని ఎమ్మెల్యే చెవిరెడ్డి సంకల్పించారని వివరించారు. అంతే కాకుండా గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం తదితర ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ పాఠశాలల్లో రూ.35 లక్షల నాడు - నేడు నిధులతో ఆధునీకరించారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మధు సూదన్ రెడ్డి. ఎంపీటీసీ చందన, మండల అధ్యక్షులు చెంగల్ రెడ్డి, కన్వీనర్ నాగార్జున రెడ్డి, డివిజనల్ అధ్యక్షులు శంకర్ రెడ్డి, నిరంజన్ రెడ్డి, జెడ్పీటీసీ కరుణాకర్ రెడ్డి, మహా పాదయాత్ర పర్యవేక్షకులు చెవిరెడ్డి రఘునాథ రెడ్డి, మాజీ ఎంపీటీసీ రామచంద్రా రెడ్డి, హరినాథ్ రెడ్డి, మాజీ ఎంపీపీ మహేశ్వర్ రెడ్డి, వెంకట సిద్దులు, మాజీ సర్పంచ్ కంచన లోకేష్, నెరబైలు డివిజనల్ కన్వీనర్ గుణశేఖర్ రెడ్డి తదితర పాల్గొన్నారు.

# నేడు రామకుప్పం సబ్ స్టేషన్ వద్ద నిరసన కార్యక్రమం

రామకుప్పం, ఏప్రిల్ 9, మనం న్యూస్: రామకుప్పం టి. డి. పి కార్యాలయంలో ఆదివారం మండల టీడీపీ అధ్యక్షడు ఏ. ఆనందరెడ్డిరాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షడు మునస్వామి కుప్పం మాజీ జడ్. పి. టి. సి రాజ్ కుమార్ చేతులు మీదగా కార్యకర్తలకు అంబెడ్కర్ జయంతి కరపత్రాలు పంపిణీ చేశారు టీడీపీ జాతీయ అధ్యక్షడు మాజీ సి. ఎం చంద్రబాబూనాయుడు ఆదేశానుసారం పెంచిన విద్యుత్ చార్జీలుపై నిరసన తెలియజేస్తూ నేడు ఉదయం 10 గంటలకు రామకుప్పం 32/ కె. వి సబస్టేషన్ వద్ద టి. డి. పి ఆధ్వర్యంలో నిరసనకార్యక్రమం చేపట్టాలన్నారు ఏప్రిల్ 14 తేది శుక్రవారం డాక్టర్ అంబెడ్కర్ జయంతి సందర్బంగా రామకుప్పం మండలంలో డాక్టర్ అంబెడ్కర్ 132 వ జయంతిని ఘనంగా నిర్వహించాలన్నారు రాష్ట్రంలో వై. సి. పి ప్రభుత్వం వచ్చినప్పటి నుండి 7 సార్లు విద్యుత్ చార్జీలు పెంచినందుకు నిరసన తెలియజేయుటకు తెలుగుదేశం కుటుంబ సభ్యులు పంచాయితీనాయకులు క్లస్టర్ యూనిట్ ఇంచార్జీలు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# ఐఎఫ్‌టీయూ అఖిలభారత మహాసభల గోడపత్రిక విడుదల

చిత్తూరు, ఏప్రిల్ 9, మనం న్యూస్: ఐఎఫ్‌టీయూ ఏడవ అఖిలభారతమహాసభలను జయప్రదం చేయాలని కార్మిక వర్గం రైతు కూలీలు పేదలంతా మహాసభలలో పాల్గొనాలని ఐ ఎఫ్ టి యు చిత్తూరు జిల్లా కార్యదర్శి సురేంద్రనాథ్ పిలుపునిచ్చారు. ఆదివారం మహాసభల జయప్రదానికి ముద్రించిన గోడపత్రికలను చిత్తూరు గాంధీ విగ్రహం వద్ద నాయకులు విడుదల చేశారు ఈ మహాసభలలో కార్మిక వర్గం ఎదుర్కొంటున్న అనేక సమస్యలను చర్చించనున్నట్లు ఆయన తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వర్గాన్ని పెట్టుబడిదారులకు తాకట్టుపట్టే విధంగా చట్టాలను మార్పు చేస్తున్నారని అనేక ప్రాణ త్యాగాలతో సాధించుకున్న హక్కులను ఈ ప్రభుత్వాలు కాలరాస్తున్నాయని కార్మిక వర్గాన్ని మొత్తం సమీకరించి హక్కులను చట్టాలను కాపాడుకోవడానికి ఈ మహాసభలలో చర్చకు రానున్నాయని తెలిపారు. స్కీం వర్కర్ల పేరుతో స్కీములో పనిచేసేటువంటి కార్మికులను వేధింపులకు గురిచేస్తూ మహిళలతో వెట్టిచాకిరి చేయించుకుంటున్నారు.

# భూములు బాగపరిష్కారం కాకుండా అమ్మడానికి ప్రయత్నం

- అభ్యంతరం తెలుపుతున్న మిగతా వారసులు




బంగారుపాలెం/ తవణంపల్లి, ఏప్రిల్ 9, మనం న్యూస్: పూతలపట్టు నియోజకవర్గం తవణంపల్లి మండలం పైమాఘం గ్రామం నివసించు కేసాని జయలక్ష్మి ఈమెకు భర్త మరణించి తర్వాత ఈమె చిన్న అల్లుడు బి.సురేంద్ర దగ్గర నివాసము ఉన్నది.ఆమె లేని సమయంలో భూములను పంచాలని రెండో అల్లుడు అయినా జె. శివయ్య అడగడం జరిగింది. ఆమె ఇంత వరకు బాగా పరిష్కారం చేయలేదు.ఈ బాగ పరిష్కారం విషయం జరుగుతుండగానే బెంగళూరులో కాపురం ఉన్న కేసాని చంద్రశేఖర్ అనే వ్యక్తి 29. 9. 2012 లో తన అల్లులను సంప్రదించకుండా పాసుపుస్తకాలు లేకనే తన ఇష్టానుసారంగా తప్పులుతడకతో భాగాలు పంచినారు.పంచిన దానిలో సమానంగా భాగాలు పంచక ఇప్పుడు రెండో అల్లుడైన జే శివయ్య.అతని భార్య రేణుక తప్పుడు డాక్యుమెంట్లు పెట్టుకుని భూములను అమ్మాలని ప్రయత్నిస్తున్నారు.ఇందులో సంబంధం లేని వ్యక్తులు నారాయణ. పైయ్యావుల చంద్రశేఖర్.అనే వ్యక్తులు భూముల్లో ప్రవేశించడం దౌర్జన్యంతో మాట్లాడడం చేస్తున్నారు.ఈ విషయంపై ఆదివారం మీడియా సమావేశంలో మనవడైన బి సురేంద్ర కుమారుడు మల్లికార్జునుడు మాట్లాడుతూ ఈ భూములలో కానీ ఇల్లులో కానీ ఇతరుల ప్రవేశించకూడదని అట్లు ప్రవేశించిన యెడల చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ భూమికి సంబంధించిన సర్వే నెంబర్లు 518- 1.92 సెంట్లు,396-74. సెంట్లు సెంట్లు, 401.402- 78. సెంట్లు. ఈ భూమిపై చిత్తూరు జిల్లా కోర్టులో కేసు కూడా నడుస్తుంది.

కేసు ఓ ఎస్ నెంబరు 430 కాబట్టి మా అమ్మమ్మ సొత్తును బాగా పరిష్కారం చేసుకున్నాక ఎవరైనా అమ్ముకొనుటకు అర్హులని తెలిపారు.ఈ విషయంపై తవణంపల్లి మండలం తాసిల్దార్ గూడా వినతిపత్రం సమర్థించడం జరిగింది.అలాగే బంగారు పాలెం సబ్ రిజిస్టర్ కూడా ఇవ్వడం జరిగింది.ఎవరైనా అధికమించి భూములు కాడికి వెళితే భూములు కొన్న భూమిలో ప్రవేశిస్తే వారిపై చట్టరీత్యా చర్య తీసుకుంటా మని జె మల్లికార్జున తెలిపారు..అలాగే ఈ భూమిపై ఎవరైనా అధిగమించి భూములు అమ్మితే వారి పైన కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## గుర్తు తెలియని వ్యక్తులు మెకానిక్ షెడ్‌కి నిప్పు



గోరంట్ల, ఏప్రిల్ 9 మనం న్యూస్: ద్విచక్ర వాహనాల మెకానిక్ షెడ్ కు అంటుకొని షెడ్ లో ఉన్న నాలుగు ద్విచక్ర వాహనాలు ఒక గాలి మిషన్ కాలి ధ్వంసం అయిన సంఘటన గోరంట్ల పట్టణంలో ని మార్కెట్ రోడ్ లో చోటు చేసుకుంది. దాదాపు నాలుగు లక్షల రూపాయల నష్టం వాటిల్లినట్లు బాధిత మెకానిక్ తెలిపారు. వివరాల్లోకెళ్తే.... స్థానిక పట్టణంలోని మూడవ వార్డు లో సాధిక్ లాడ్జ్ వెనుక భాగంలో నివాసం ఉంటున్న ద్విచక్ర వాహనాల మెకానిక్ ఆరిఫ్ ( రఫీ) నిరుపేద శ్రామికుడు. మార్కెట్ రోడ్డులో అప్పు చేసి షెడ్ ఏర్పాటు చేసుకొని ద్విచక్ర వాహనాలు రిపేరు చేసుకుంటూ కష్టతరంగా కుటుంబ పోషణ చేసుకుంటూ జీవనం గడుపుతున్నాడు. ఈ సందర్భంలో షెడ్ వెనుక భాగంలో చెత్తాచెదారంతో ఉన్న దిబ్బ ఉన్నది. దిబ్బకు ఎవరైనా నిప్పుపెడితే దగ్గరలో ఉన్న షెడ్ అంటుకుందా? లేదా షెడ్డుకే ఎవరైనా నిప్పు పెట్టారా? అన్న అనుమానం అయితే ప్రజల్లో వ్యక్తం అవుతుంది. షెడ్డులో రిపేరికి వచ్చిన కరావులపల్లికి చెందిన రాము వాహనం, ఒడిసి మూర్తికి చెందిన ఒక వాహనం, పాలసముద్రం గ్రామానికి చెందిన ఆదిమూర్తి వాహనం ఒకటి, మరియు ఇంకొక వాహనం, గాలి మిషన్ మెకానిక్ పరికరాలు మొత్తం దాదాపు నాలుగు లక్షల రూపాయల వరకు నష్టం వాటిల్లినట్లు బాధిత మెకానిక్ ఆరిఫ్ తెలిపారు. గతంలో కూడా ఈ షెడ్డు ప్రక్కన ఉన్న ఇంకొక మెకానిక్ షెడ్ కూడా ఇలాగానే అంటుకొని పాక్షికంగా మెకానిక్ షెడ్ ధ్వంసం అయినట్లు మెకానిక్లు తెలిపారు. ఇలా మెకానిక్ షెడ్లు కు ఎవరైనా నిప్పు పెడుతున్నారా?యాదృచ్ఛికంగా ఏదైనా షార్ట్ సర్క్యూట్ వల్ల జరుగుతుందా? ఏది అర్థం కాలేదని ప్రజలు, మెకానిక్ ఆందోళన పడుతున్నారు. ఏది ఏమైనా నష్టం వాటిల్లింది. ఆర్థికంగా మెకానికులు నష్టపోతున్నారని ప్రజలు వాపోయారు. మెకానిక్ పనిచేసుకుంటూ జీవనం గడుపుతున్న ఇలాంటి మెకానికులకు ప్రభుత్వం ఏదైనా ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని ప్రజలు మెకానికులు కోరుకుంటున్నారు.

## అందుబాటులో లేని వైద్యులు

### నిర్లక్ష్యం వహిస్తున్న సిబ్బంది... రోగులకు తప్పని తిప్పలు




చిలమత్తూరు, ఏప్రిల్ 9, మనం న్యూస్: ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు రోజు 24స7 అందుబాటులో వైద్యులు స్టాప్ నర్సులు అందుబాటులో ఉండాలి కానీ చిలమత్తూరు మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందుకు విరుద్ధంగా సిబ్బంది చేస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి .ఆదివారం నాడు రోగులకు ఒక్క డాక్టర్ కూడా అందుబాటులో లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు...ఆదివారం వస్తే అడిగేవారు లేరనే నెపం తో ఇష్టానుసారంగా వ్యాహరిస్తున్నరు.. డ్యూటీ డాక్టర్ కూడా అందుబాటులో లేకపోవడం తో రోగులకు తిప్పలు తప్పడం లేదు ..సిబ్బంది మాత్రం నిద్రమత్తులో తేలాడుతున్నారనీ స్థానిక ప్రజలు విమర్శలు కురిపిస్తున్నారు..జిల్లా స్థాయి అధికారులు స్పందించి వెంటనే వీధుల పట్ల నిర్లక్షం వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## కేఆర్‌పీపీలోకి మాజీ మేయర్, కార్పొరేటర్లు




బళ్ళారి, ఏప్రిల్ 9, మనం ప్రతినిధి: గాలి జనార్దన్ రెడ్డి స్థాపించిన కళ్యాణ కర్ణాటక ప్రగతి పక్ష కె ఆర్ పి పి పార్టీలోకి ఆదివారం నాడు, కాంగ్రెస్ పార్టీ నాయకుడు మాజీ మేయర్ గుర్రం వెంకటరమణ తో పాటు మాజీ కార్పొరేటర్లు పలువురు చేరారు. కె ఆర్ పి పి నాయకురాలు, గాలి లక్ష్మీ అరుణ, నాయకుడుశ్రీనివాస్ రెడ్డి, గోనాళ్,రాజశేఖర్ గౌడ్, తదితరులు వీరికి పార్టీ కండువాను కప్పి పార్టీలోకి చేర్చుకున్నారు. ఇప్పటివరకుకె ఆర్ పి పి లోకిప్రభావితమైన నాయకులుచేరలేదు.కానీ ఆదివారం, కమ్మ సామాజిక వర్గానికి చెందిన మాజీ మేయర్, గుర్రం వెంకటరమణ, లింగాయత్ సామాజిక వర్గానికి చెందిన మాజీ కార్పొరేటర్ వి ఎస్ మర్రిదేవయ్య, ముస్లిం సామాజిక వర్గానికి చెందిన పర్వీన్ భాను, నడాప్ కులానికి చెందిన చెందిన కసబ్,వడ్డెర సమాజానికి చెందిన,రాముడు కె ఆర్ పి పి లోకి చేరడంతో బిజెపి కాంగ్రెస్ పార్టీలో ఆందోళన మొదలైందని చెప్పవచ్చు. మాజీ మేయర్ గుర్రం వెంకటరమణ, కాంగ్రెస్ పార్టీ బళ్ళారి సిటీ శాసనసభ స్థానానికి టికెట్ ఆకాంక్షిగా ఉండేవారు. కాంగ్రెస్ పార్టీ బళ్లారి నగర స్థానానికి ఇప్పటివరకు అభ్యర్థిని ప్రకటించడంలో కుస్తీలు పడుతుంటే,, వెంకటరమణ కె ఆర్ పి పి చేరడం చర్చనీయా అంశంగా మారింది. ఈ సందర్బంగా వెంకటరమణా మాట్లాడుతూ, మొట్టమొదటిసారిగా బళ్లారి నగరానికి మహిళా పోటీ చేయడం వల్ల తాము కె ఆర్ పి వి సిద్ధాంతాలకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు ప్రకటించారు.

## పండుగలా 'జగనన్నే మన భవిష్యత్తు'

ఉరవకొండ, ఏప్రిల్ 9, మనం న్యూస్: పట్టణంలోని పలు సచివాలయాల పరిధిలో ఆదివారం 'జగనన్నే మన భవిష్యత్తు' కార్యక్రమాన్ని పండుగ వాతావరణం లో నిర్వహించారు.సచివాలయం-2 పరిధిలో సచివాలయ కన్వీనర్ పద్మావతి ఆధ్వర్యంలో గృహసారథులు నగేష్,ఓబులేసు, మోహన్, రామాంజనేయులు, అంజలి,పుష్పా, చాముండీ తదితరులు ఇంటింటికి తిరిగి ప్రతి కుటుంబానికి అందుతున్న సంక్షేమ పథకాలు గురించి వివరించారు. జగన్ పాలనపై సంతృప్తికరంగా ఉన్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆ వార్డు ప్రజల నుంచి వారికి అపూర్వ ఆదరణ లభించింది. ఇళ్ల యజమానుల అనుమతితో 'మా నమ్మకం నువ్వే జగన్' అనే స్టిక్కర్లను ఇళ్లకు,ఫోన్ లకు అతికించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపిపి చందా చంద్రమ్మ, పార్టీ పంచాయతీ రాజ్ జిల్లా విభాగం అధ్యక్షుడు బసవరాజు,జేసిఎస్ పట్టణ కన్వీనర్ ఆసిఫ్, కో అప్షన్ సభ్యులు పామిడి సలీం, నాయకులు ఆటో సీనా తదితరులు మాట్లాడుతూ మళ్లీ జగనన్న రావాలని ప్రజలు కోరుతున్నారని చెప్పారు.ఇంటింటికి వెళ్ళినప్పుడు వాళ్ళ ఆదరణ చూస్తే తమకు అర్థం అవుతోందన్నారు. జగన్మోహన్ రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు రాము, భాస్కర్, సుధా, చిన్నా, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం హయాంలో పరిటాల కుటుంబం అభివృద్ధి చెందింది

### లోకేష్ మాట్లాడినంత మాత్రాన అబద్ధాలు నిజాలు కావు

### రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ధ్వజం

### రామగిరి, కనగానపల్లి మండలాల్లో ఆసరా ప్రారంభం

ధర్మవరం. ఏప్రిల్ 9, మనం న్యూస్: అధికారం ఉన్నంతకాలమూ పరిటాల కుటుంబం అభివృద్ధి చెందింది తప్ప నియోజకవర్గం అభివృద్ధి కాలేదని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్రెడ్డి ధ్వజమెత్తారు. ఆదివారం రాప్తాడు నియోజకవర్గం పరిధిలోని రామగిరి, కనగానపల్లి మండలాల్లో ఆసరా కార్యక్రమం ప్రారంభమైంది.పేరూరులో జరిగిన ఆసరా కార్యక్రమంలో రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డితో పాటు ఎంపి గోరంట్ల మాధవ్, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, ఎమ్మెల్సీ గుట్టూరు మంగమ్మ, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు తోపుదుర్తి ఆత్మారామిరెడ్డి, తోపుదుర్తి రాజశేఖర్రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో పరిటాల కుటుంబం 20 ఎకరాల నుంచి వేల ఎకరాలకు ఎదిగిందన్నారు. పరిటాల కుటుంబం అభివృద్ధి చెందింది తప్పా నియోజకవర్గం ఏమాత్రం అభివృద్ధి చెందలేదన్నారు.తనను ఇంటిబిడ్డగా ఆశీర్వదించి 26 వేల ఓట్ల మెజార్టీతో గెలిపించారని,కనుక ప్రజల రుణం తీర్చుకునేందుకు గత నాలుగేళ్లుగా కష్టపడుతూనే వున్నానన్నారు.ప్రజల ఆశీర్వాదం, భగవంతుడి దయతో అనేక కార్యక్రమాలు తీసుకు రావడం జరిగిందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో పరిటాల కుటుంబ పెత్తనం జరిగిందన్నారు. 25 ఏళ్ల పాటు రాప్తాడు, పెనుకొండ నియోజకవర్గాల్లో అనేక దౌర్జన్యాలు, ఎన్నో హత్యలు, దోపిడీలు, మానభంగాలు జరిగాయన్నారు.తాను ఎమ్మెల్యే అయిన నాలుగేళ్లలో జగనన్న ఆశీర్వాదంతో ఎక్కడా దౌర్జన్యం, దుర్మార్గం, దోపిడీ, అరాచకాలు లేకుండా శాంతిభద్రతలు కాపాడ గలిగామన్నారు.గత తెలుగుదేశం ప్రభుత్వంలో అనేక హామీలు ఇచ్చి చంద్రబాబు ప్రజలను మోసం చేశారన్నారు.అయితే జగనన్న పాదయాత్రలో అయన ప్రజల ఇబ్బందులను తెలుసుకుని అధికారం లోకి రాగానే హామీలన్నీ నెరవేర్చడం జరిగిందన్నారు. గతంలో చంద్రబాబు ప్రజలకు ఇచ్చిన హామీలలో ఏ ఒక్కటీ నెరవేర్చలేదన్నారు. ప్రజలను మోసం చేశామనే సిగ్గుతో మేనిఫెస్టోను కూడా వెబ్సైట్ నుంచి తొలిగించారన్నారు. మాజీ మంత్రి పరిటాల సునీత స్వయంగా అసెంబ్లీలోనే డ్వాక్రా రుణాలు మాఫీ చేయడం లేదని, చేసే ఆలోచన కూడా లేదని చెప్పడం జరిగిందన్నారు. గత ఎన్నికలకు మునుపు డ్వాక్రా రుణాలన్నీ మాఫీ చేస్తామని, అంతేకాక బంగారు రుణాలు కూడా మాఫీ చేస్తామని చెప్పడం జరిగిందన్నారు.



దివంగత ఎన్టిఆర్ నుంచి తెలుగుదేశం పార్టీని లాక్కున్న చంద్రబాబు దానిని వ్యాపార సంస్థగా మార్చేశాడన్నారు.పైసా ఖర్చు లేకుండా పేరూరు డ్యాంకు నీళ్ల తీసుకురావచ్చని తాను అనేకమార్లు బహిరంగసభల్లో ప్రకటిస్తే ఎలా తీసుకొస్తారంటూ పరిటాల సునీత తనను అవహేళన చేశారన్నారు.జగనన్న ముఖ్యమంత్రి కాగానే ఆయన ఆశీస్సులు, రైతుల సహకారంతో పేరూరు డ్యాంకు నీళ్ల తీసుకొచ్చామన్నారు. మూడేళ్లుగా డ్యాంను నీటితో నింపుతున్నామన్నారు.చుట్టు పక్కల మండలాల్లో పూర్తిగా ఇంకిపోయిన బోర్లలో సైతం నేడు నీళ్లు వస్తున్నాయన్నారు.. నియోజకవర్గంలో 65 చెరువులకు నీళ్లిచ్చామన్నారు.ప్రజలకు మంచి చేయాలనే ఆలోచనతో తాను రాజకీయాల్లోకి వచ్చానన్నారు.తాను రాజకీయాల్లోకి రాకమునుపే ట్రస్ట్ ఏర్పాటు చేసి రామగిరి మండలంలో రాజకీయాలకు అతీతంగా పేదలకు ఉచితంగా గొర్రెలు అందించామన్నారు. బోర్లు వేయించామన్నారు, గేదెలు ఇప్పించామన్నారు.. అప్పట్లో ఈ కార్యక్రమాలను అడ్డుకునేందుకు పరిటాల కుటుంబం ఎంత ప్రయత్నించినా ప్రజల ఆశీస్సులతో ఎక్కడా ఆపకుండా తాము అన్ని చేశామన్నారు.

గత తెలుగుదేశం ప్రభుత్వంలో పరిటాల రవీంద్ర, అతడి సతీమణి పరిటాల సునీతలు మంత్రి పదవులు అనుభవించినప్పుడు నియోజకవర్గానికి తాగునీటి పథకం తీసుకొద్దామని ఏనాడు ఆలోచించలేదన్నారు.ఈరోజు తాము జగనన్న ఆశీస్సులతో కేంద్ర ప్రభుత్వ నిధులతో జల జీవన్మిషన్ ద్వారా రూ. 110 కోట్లతో ఆరు మండలాల్లో ప్రతి ఇంటికీ తాగునీరు అందించే పథకాన్ని మంజూరు చేయించడం జరిగిందన్నారు. తెలుగుదేశం హయాంలో రైతులు కూలీలయ్యారని, వలసలు పోయారని,నేడు పేరూరు డ్యాంలో నీళ్ల ఉండడం వల్ల ప్రజలంతా సంతోషంగా ఉన్నారన్నారు.. రాప్తాడు మండలం గంగలకుంట చెరువుకు నీళ్లిస్తామని పరిటాల సునీత మాట ఇచ్చి పట్టించుకోలేదన్నారు.తాము తమ సొంత నిధులతో పీఏబీఆర్ కుడికాలువ నుంచి కాలువ తవ్వించి నీళ్లిచ్చామన్నారు. పరిటాల సునీత మంత్రిగా ఉండి 1200 ఇళ్లు తీసుకొస్తే తాను 25 వేల ఇళ్లు మంజూరు చేయించానన్నారు.పరిటాల రవీంద్ర హయాంలో రామగిరి గనులు మూతపడ్డాయని,నేడు వాటిని తెరిపించేందుకు తాము చర్యలు తీసుకుంటున్నామన్నారు.వారి హయాంలో దొంగ పాసు బుక్కులు తయారు చేసుకోవడం, వాటితో రుణాలు తీసుకోవడం వంటివి చేశారని,అయితే తాము అర్హులైన వారికి భూ పంపిణీ చేస్తున్నామన్నారు. నియోజవకర్గంలో 6 వేల ఎకరాల భూ పంపిణీకి చర్యలు తీసుకుంటున్నామన్నారు. పాడి మహిళా రైతుల కోసం తమ సొంత నిధులు రూ. 15 కోట్లతో పాల డెయిరీని నిర్మిస్తున్నామన్నారు.ప్రజల ఆధరాభిమానాలు, ఆశీర్వాదంతో రిజర్వాయర్ల నిర్మాణాలను పూర్తి చేస్తామన్నారు. కనుక ఎవరు దోపిడీ దారులో ప్రజలే చెప్పాలన్నారు.తమ కుటుంబం అద్దె ఇంట్లో ఉంటున్నా, పేదలకు సొంతింటి కల నెరవేర్చుతున్నామన్నారు.తన భూమిలో తాను బోరు వేయించుకోలేదు కాని పేద రైతులకు తన సొంత డబ్బుతో ఉచితంగా బోర్లు వేయిస్తున్నానన్నారు. తెలుగుదేశం నేత నారా లోకేష్ ఈ ప్రాంతానికి వచ్చి లొల్లి చేస్తున్నాడని, అయన మంత్రిగా ఉండికూడా జాకీ పరిశ్రమను తీసుకురాలేక పోయారన్నారు. 2015లో పరిశ్రమ ఏర్పాటుకు అనుమతులు లభించినా జాకీ కంపెనీ ఎందుకు ఏర్పాటు కాలేదని అయన ప్రశ్నించారు.. రూ. 150 కోట్ల విలువైన భూములను కేవలం రూ. 3 కోట్లకే అప్పగించి, మూడేళ్లలో ఆ భూములు అమ్ముకునేలా జీఓ ఇచ్చింది తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే అన్నారు.జాకీ పరిశ్రమకు కేటాయించిన 25 ఎకరాల భూమిని తమకు అప్పగిస్తే,తాము ఆరు వేలమంది అక్కచెల్లెమ్మలకు ఉపాధి కల్పించే పరిశ్రమను ఏర్పాటు చేసి చూపిస్తామన్నారు. నియోజకవర్గ ప్రజలు కోరుకుంటున్నట్లు తాను శాంతిభద్రతలు కాపాడి మాట నిలబెట్టుకోవడం జరిగిందన్నారు. తనను ఎన్నోమార్లు రెచ్చగొట్టారని, అవమానాలకు గురి చేశారన్నారు.అయినప్పటికీ తన కుటుంబీకులు,కార్యకర్తలు ఓర్పుగానే ఉన్నారన్నారు. నియోజకవర్గంలో కులం, మతం అనేది చూడకుండా శాంతిభద్రతలు కాపాడగలిగామన్నారు. నారా లోకేష్ వచ్చి నాలుగు మాటలు మాట్లాడినంత మాత్రాన అపద్దాలు నిజాలు కావన్నారు.. తన కట్టె కాలేంతవరకు తాను నిజాయితీగానే బతుకుతానన్నారు. సమావేశంలో వై సి పి మండల కన్వీనర్లు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, చైర్మన్లు, డైరెక్టర్లు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్నే మా భవిష్యత్ మా నమ్మకమే జగనన్న



డి.హిరేహాల్, ఏప్రిల్ 9, మనం న్యూస్: మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో జగనన్న మా భవిష్యత్ మా నమ్మకం జగనన్నే అనే కార్యక్రమాన్ని స్థానిక నిర్వహించారు. ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి ఆదేశాల మేరకు మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బోయ నాగ ఎంపీటీసీ ఎర్రి స్వామి సచివాలయ కన్వీనర్ రాళ్ల తిమ్మారెడ్డి అధ్యక్షతగా గత నాలుగు సంవత్సరాలుగా ప్రజలకు వైసీపీ ప్రభుత్వం అందించిన సంక్షేమ అభివృద్ధి పథకాల విప్లవాత్మక సంస్కరణలతో సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సుపరిపాలన క్షేత్రస్థాయిలో ఇంటింటికి వెళ్లి వివరించడమే లక్ష్యంగా జగనన్ననే మా భవిష్యత్తు మా నమ్మకం నువ్వే జగనన్న పేరు వైఎస్ఆర్సిపి నాయకులు గడపగడపకు వెళ్లి జగనన్న అందించిన సంక్షేమ పథకాలు వివరిస్తూ రాబోయే రోజుల్లో ఎమ్మెల్యేగా కాపు రామచంద్రారెడ్డిని మరియు సీఎంగా జగన్మోహన్ రెడ్డిని గెలిపించవలసిందిగా ప్రజలను కోరుతూ ఈ కార్యక్రమాన్ని కొనసాగించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ హెచ్ లక్ష్మి ఎంపీటీసీఎర్రి స్వామి సచివాలయ కన్వీనర్ రాళ్ల తిమ్మారెడ్డి బోయ నాగ వైఎస్ఆర్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

## జగనన్నే మా నమ్మకం మా భవిష్యత్తు



నల్లచెరువు, ఏప్రిల్ 9, మనం న్యూస్: కదిరి శాసనసభ్యులు పెడబల్లి వెంకట సిద్దారెడ్డి ఆదేశానుసారం సీఎం జగన్మో హన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్నే మా భవిష్యత్తు కార్యక్ర మం తవలమ్మర్రి , బండ్రేపల్లి ,గ్రామాల యందు శనివారం నల్లచెరు వు సింగిల్ విండో అధ్యక్షుడు కె.జయచంద్ర రెడ్డి ప్రారంభించారు. గత ప్రభుత్వానికి ప్రస్తుత ప్రభుత్వానికి గల తేడాను వివరిస్తూ అనంతరం టోల్ ఫ్రీ నెంబర్ 82960 82960 నెంబర్ కు మిస్డ్ కాల్ ఇప్పించడం జరిగింది. మూడు నిమిషాల్లో తిరిగి వారికి మన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి సందేశాన్ని వినిపించడం జరిగింది. ఈ కార్య క్రమంలో సచివాలయ కన్వీనర్ బోలే సుధాకర్, వాలంటీర్ బీరప్ప, సునీత, ఆదినారాయణరెడ్డి, గృహసారథులు, అనితమ్మ, శంభ ప్రసాద్, గోపాల్, గిరి, చిన్నపరెడ్డి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# వైస్సార్ భీమా అమలులో జాప్యం

### బీమా కోసం ఎందరో అభాగ్యులు ఎదురుచూపు

గోరంట్ల, ఏప్రిల్ 9, మనం న్యూస్: పేరుకు మాత్రమే వైస్సార్ భీమా సహజ మరణమైతే ఆర్థిక సహాయంగా లక్ష రూపాయలు ప్రభుత్వం 15 రోజుల్లోగా ఇస్తుంది, కానీ ఈ పథకం అమలులో చాలా జాప్యం జరుగుతోందని నిరుపేద అభాగ్యులు వాపోతున్నారు. ఇంటి పెద్దలను, నమ్ముకుని బ్రతుకుతున్న అభాగ్యులు ఆ ఇంటి పెద్ద అకస్మాత్తుగా చనిపోతే వారి బతుకులు రోడ్డున పడతాయి. ఇలాంటి వారికోసం జగనన్న ప్రభుత్వం వైస్సార్ భీమా పథకం అమలు చేసిన ప్రభుత్వం ఆ పథకం అమలులో మాత్రం చాలా ఆలస్యం జరుగుచున్నది. ఇంటి పెద్ద మరణించిన15 రోజుల్లో వైస్సార్ భీమా డబ్బులు నేరుగా నామినీ అకౌంట్ లోకి పడతాయి అని చెప్పిన ప్రభుత్వం దానిని ఆచరణలో మాత్రం చాలా ఆలస్యం చేస్తోందని నిరుపేద అభాగ్యులు అసంతృప్తిగా ఉన్నారు. ఎంతో మంది అభాగ్యులు ఈ భీమా డబ్బులు కోసం ఎదురుచూస్తున్నారు, వీటి కోసం ఎవరిని అడగాలో తెలియక సచివాలయ సిబ్బందిని అడిగితే వారికి కూడా వైస్సార్ భీమా డబ్బులు ప్రభుత్వం ఎప్పుడు ఇస్తుందో కూడా తెలియదు, జిల్లా కలెక్టర్లు, స్థానిక ప్రజా ప్రతినిధులు స్పందించి



పెండింగులో ఉన్న వైస్సార్ భీమా డబ్బులు సకాలంలో వచ్చేలా చూస్తే నిరుపేద అభాగ్య జీవులుకు మంచి జరుగుతుంది అని పలువురు ప్రజానీకం ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## సేవా కార్యక్రమాలతోనే సంతృప్తి: రోటరీ క్లబ్ ఉపాధ్యక్షులు నరేంద్ర రెడ్డి

ధర్మవరం. ఏప్రిల్ 9, మనం న్యూస్: సమాజంలో సేవా కార్యక్రమాలు చేయడంలోనే సంతృప్తి ఉందని రోటరీ క్లబ్ ఉపాధ్యక్షులు కె.నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని కోట మున్సిపల్ పాఠశాలలో రోటరీ క్లబ్,బెంగళూరు శంకర కంటి ఆసుపత్రి, జిల్లా అందత్వ నివారణ సంస్థల సహకారంతో ఉచిత కంటి ఆపరేషన్ల శిబిరము నిర్వహించారు. శిబిరానికి 207 మంది రోగులు హాజరుకాగా, ఆపరేషన్లకు 122 మంది ఎంపిక అయ్యారు.ఈ శిబిరానికి దాతలుగా కీర్తిశేషులు మామిళ్ల రంగప్ప జ్ఞాపకార్థం అయన కుమారుడు మామిళ్ల ప్రసాద్ వ్యవహరించారు. అదేవిధంగా శిబిరంలో ఆపరేషన్లకు ఎంపికైన వారికి రవాణా సౌకర్యాన్ని ఉళ్ళక్కిరెడ్డి కుమారుడు కె. రామ చంద్రారెడ్డి వ్యవహరించారు. తదుపరి ఇరువురి దాతలకు ప్రత్యేకంగా క్లబ్ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలియజేశారు. దాతలు మామిళ్ళ ప్రసాద్, రామచంద్ర రెడ్డి, శంకర కంటి ఆసుపత్రి వైద్యులు సుష్మ ,ఆసుపత్రి సీఈవో.. శివప్రకాశ్ లను ఘనంగా సన్మానించారు. అనంతరం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ నేత్రదానంతోనే ఇద్దరి జీవితాలలో వెలుగు నింపుతుందన్నారు. ప్రతి ఒక్కరికి కంటి చూపు ప్రసాదించడం లక్ష్యంగానే రోటరీ క్లబ్ పని చేస్తోందన్నారు. రోటరీ క్లబ్ సేవలను గ్రామీణ ప్రాంతాలలో కూడా విస్తృతం చేయడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ రోటరీ క్లబ్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని అయన కోరారు.కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు కృష్ణమూర్తి, కార్యదర్శి రామకృష్ణ, కోశాధికారి జయసింహ, క్యాంపు చైర్మన్ నాగభూషణ,సభ్యులు శ్రీనివాసుల రెడ్డి, శివయ్య, రమేష్ బాబు, సోలిగాళ్ల వెంకటేశులు, సుదర్శన గుప్త, సాంస్కృతిక మండలి వ్యవస్థాపకులు సత్రశాల ప్రసన్న కుమార్, చందా జయచంద్ర, మనోహర్ గుప్తా, గట్టు హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.




# సీఎం జగన్ సారథ్యంలో మంచి భవిష్యత్

### ముగిసిన అధ్యాయంలో టీడీపీ

### ఎమ్మెల్యే తిప్పేస్వామి

మడకశిర, ఏప్రిల్ 9, మనం న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సారథ్యంలోనే మనందరి భవిష్యత్ సాధ్యమని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి తెలిపారు.మండల కేంద్రమైన రొళ్లలో ఆదివారం మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో పాల్గొని ప్రజాప్రతినిధులు,పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటా వెళ్లి వైసిపి ప్రభుత్వం పాలనలో అమలు అవుతున్న సం క్షేమ పథకాలను వివరిస్తూ,ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారంనకు తమవంతు బాధ్యతగా కృషి చేస్తానన్నారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి



ప్రత్యేక కృషితోనే పార్టీలకతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు.వివరిస్తమడకశిర నియోజకవర్గంలోని గ్రామాల్లో సచివాలయ కన్వీనర్లు గృహ సారధులు ఉత్సాహంతో జగనన్న మా భవిష్యత్తు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారన్నారు.

ప్రతి ఇంటి వద్ద ప్రజలు జగన్ కు తమ సంపూర్ణ మద్దతు తెలుపుతున్నారని ఆయన వివరించారు.ఏది ఏమైనను అన్నివర్గాల ప్రజలు మరొక్కసారి జగన్ ను ఆశీర్వదించల్సిందిగా ఆయన అభ్యర్థిం చారు. టిడిపి నాయకుల మోసాలను, అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మరని ప్రస్తుతం టిడిపి కథ ముగిసిన అధ్యాయం లా తయారు అయ్యిందన్నారు.ఎప్పుడు ఎన్నికలు జరిగినా వైఎస్ఆర్సిపిని గెలిపించడానికి ప్రజలు ఉత్సాహం చూపుతున్నారని ఆయన గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్లు ప్రజాప్రతినిధులు, గృహసారథులు, నాయకులు, కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.

## 'నాథురామ్ గాడ్సే భారత మొదటి ఉగ్రవాది'..

### అసదుద్దీన్ ఒవైసీ వివాదాస్పద వ్యాఖ్యలు



హైదరాబాద్, ఏప్రిల్ 9 (మనం న్యూస్): హైదరాబాద్ ఎంపీ, ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ వివాదస్పద వ్యాఖ్యలు చేశారు. శ్రీరామనవమి సందర్భంగా శోభయాత్రలో గాడ్సే ఫోటోలు ప్రదర్శించారని, దేశంలో మొదటి టెర్రరిస్టు నాథురామ్ గాడ్సే ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. అతని ఫోటోలు ప్రదర్శిస్తుంటే పోలీసులు ఏం చేశారంటూ ఒవైసీ ప్రశ్నించారు. మేము లాడెన్, హజరీ ఫోటోలు ప్రదర్శిస్తే ఊరుకుంటారా..? అంటూ ఘాటుగా వ్యాఖ్యలు చేశారు. దీనిపై హైదరాబాద్ పోలీసులు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.అయితే మహాత్మాగాంధీని కాల్చి చంపిన వారి ఫోటోలతో డ్యాన్స్ చేస్తున్న వారు ఎవరు? ఒసామా బిన్ లాడెన్ ఫోటో తీసి ఎవరైనా ఇలా చేసి ఉంటే మజ్లిస్ కారణంగా హైదరాబాద్ ఉగ్రవాదుల స్థావరంగా మారిందని, పోలీసులు ఇంటి తలుపులు పగులగొట్టి ఉండేవారని, కానీ ఇప్పుడు పోలీసులు ఎందుకు మౌనం వహిస్తున్నారు? అంటూ ప్రశ్నించారు.అయితే శ్రీరామనవమి సంద ర్భంగా బీహార్, పశ్చిమబెంగాల్లో హింస చెలరేగింది. అదే సమ యంలో హైదరాబాద్ లో శ్రీరామనవమి ఊరేగింపు సందర్భంగా నాథూరామ్ గాడ్సే ఫోటోతో పలువురు డ్యాన్స్ చేస్తూ కనిపించారు. ఇదే విషయంపై అసదుద్దీన్ ఒవైసీ స్పందిస్తూ పై వ్యాఖ్యలు చేశారు. గాంధీని కాల్చి చంపిన నాథూరామ్ గాడ్సే ను భారత దేశపు తొలి ఉగ్రవాది అంటూ ఘాటు వ్యాఖ్యలు చేయడం సంచలనంగా మారింది.

## 'నా ఫోన్ పోయింది'..

### పోలీసులకు బండి సంజయ్ ఫిర్యాదు



కరీంనగర్, ఏప్రిల్ 9 (మనం న్యూస్): తన ఫోన్ పోయిందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ కరీంనగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పదో తరగతి హిందీ ప్రశ్నపత్రం బయటకు వచ్చిన వ్యవహారంలో ఈనెల 5న సంజయ్ అరెస్టు సమయంలో పోలీసులకు, బీజేపీ కార్యకర్తలకు మధ్య తోపులాట జరిగింది. ఈ తోపులాటలో తన ఫోన్ పడిపోయినట్లు ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు మెయిల్ ద్వారా కరీంనగర్ టూ టౌన్ పోలీసులకు బండి సంజయ్ ఫిర్యాదు పంపారు.

**ఫోన్ చుట్టూ రాజకీయం..**

హిందీ ప్రశ్నపత్రం లీకేజీ వ్యవహారంలో బండి సంజయ్ చుట్టూ రాజకీయం నడుస్తోంది. ''ఎంపీ బండి సంజయ్‌ను ఫోన్ గురించి అడిగితే లేదన్నారు. ఎక్కడుందంటే తెలియదంటున్నారు. ఫోన్ ఇస్తే కీలక సమాచారం బయటకు వస్తుందని వారికి తెలుసు. అందుకే ఫోన్ ఇవ్వట్లేదు. అయినా.. బండి సంజయ్ ఫోన్‌కాల్ డేటా సేకరిస్తాం. పేపర్ షేర్ అయిన అందరికీ ప్రశాంత్ ఫోన్ చేయలేదు. పిల్లల సాయంతో ప్రశ్నపత్రం బయటకు తెచ్చుకున్నారు. కొన్ని ఫోన్లలో మెసేజ్‌లు డిలీట్ చేశారు.. వాటిని రిట్రైవ్ చేయాలి. కాల్ డేటా సేకరించాల్సి ఉంది. ఎలాంటి కుట్ర చేయకపోతే బండి సంజయ్ ఫోన్ ఇవ్వొచ్చు కదా?'' అని ఇటీవల వరంగల్ సీపీ రంగనాథ్ మీడియా సమావేశంలో చెప్పిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తన ఫోన్ పోయిందంటూ బండి సంజయ్ పోలీసులకు ఫిర్యాదు చేయడం చర్చనీయాంశంగా మారింది.

## యాదగిరిగుట్టకు పోటెత్తిన భక్తులు..



యాదగిరిగుట్ట, ఏప్రిల్ 9 (మనం న్యూస్): యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మినరసింహస్వామి దేవాలయానికి ఆదివారం భక్తులు పోటెత్తారు. వరుస సెలవులు కావడంతో స్వామివారి దర్శనానికి వివిధ ప్రాంతాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు. కొండపైన వాహనాల రద్దీ కొనసాగుతున్నది. ఎటు చూసినా భక్తులే దర్శనమిస్తున్నారు. క్యూలైన్‌లో భక్తులు గంటల కొద్దీ వేచి ఉండి స్వామి వారిని దర్శించుకుంటున్నారు. ధర్మ దర్శనానికి 5 గంటలు, వీఐపీ దర్శనానికి 4 గంటల సమయం పడుతుందని ఆలయ అధికారులు వెల్లడించారు. భక్తులకు అసౌకర్యం కలుగకుండా ఆలయ అధికారులు పలు చర్యలు తీసుకున్నారు.

## అభివృద్ధిలో మేమే ఫస్ట్..

-తెలంగాణతో సమానంగా వృద్ధి చెందిన రాష్ట్రాన్ని చూపించగలరా?

-యువత కోసం అత్యధిక ఐటీ ఉద్యోగాలు

-గ్రామాల్లో వంద శాతం ఓడీఎఫ్ ప్లస్ సాధించాం

-చిల్లర రాజకీయాల కోసమే ప్రధాని పర్యటన

-మోదీపై మంత్రి కేటీఆర్ ఫైర్



హైదరాబాద్, ఏప్రిల్ 9 (మనం న్యూస్): గడిచిన తొమ్మిదేళ్లలో తెలంగాణ కంటే మెరుగైన పనితీరు కనబరిచిన రాష్ట్రం పేరు చెప్పాలంటూ ప్రధాని మోదీకి మంత్రి కేటీఆర్ సవాల్ విసిరారు. కేవలం రాజకీయాల కోసమే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హైదరాబాద్ వచ్చారని మంత్రి కేటీఆర్ విమర్శించారు. బీఆర్ఎస్‌పై ప్రధాని మోదీ విమర్శలు చేసిన నేపథ్యంలో ఆయన ట్విటర్ వేదికగా కీలక వ్యాఖ్యలు చేశారు.''దేశ జీడీపీ వృద్ధికి తోడ్పడుతున్న రాష్ట్రాల్లో తెలంగాణ నాలుగో స్థానంలో ఉంది. దేశంలోనే అత్యుత్తమ పారిశ్రామిక విధానం, అతిపెద్ద టెక్స్‌టైల్ పార్క్, ప్రపంచ వ్యాక్సిన్ హబ్‌లు తెలంగాణ ప్రత్యేకతలు. రాష్ట్ర యువత కోసం అత్యధిక ఐటీ ఉద్యోగాలను సృష్టిస్తున్నాం. భవిష్యత్తు తరాలను దృష్టిలో ఉంచుకొని ప్రపంచంలోనే అతిపెద్ద ఎత్తిపోతల ప్రాజెక్టును పూర్తి చేశాం. దేశంలో ఉత్తమ గ్రామీణ అభివృద్ధి నమూనా కలిగి వంద శాతం ఓడీఎఫ్ ప్లస్ సాధించాం. వరి ఉత్పత్తి చేస్తున్న రెండో రాష్ట్రంగా తెలంగాణ నిలిచింది. ఎన్నో అంతర్జాతీయ ప్రశంసలు అందుకున్న తెలంగాణ గురించి మోదీ నోటి నుంచి ఒక్క అభినందనా రాలేదు. గడిచిన 9 ఏళ్లలో తెలంగాణతో సమానంగా వృద్ధి చెందిన ఒక్క రాష్ట్రాన్ని చూపించగలరా?''అంటూ మోదీకి కేటీఆర్ సవాల్ విసిరారు.

# కలిసికట్టుగా కమ్యూనిస్టులు..

-మోదీని గద్దె దింపితేనే దేశానికి రక్షణ

-సీపీఎం జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి

-సీపీఐ, సీపీఎం కలయిక నాంది ప్రస్తావన

-సీపీఐ జాతీయ కార్యదర్శి డి. రాజా

-సీపీఐ, సీపీఎం కలిసి సమావేశమవడం ఇదే తొలిసారి

-జెండాలు ఒక్కటి చేసి కొట్లాడదాం


-సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని

-ఈ గడ్డ మీద కాషాయ జెండాను తరిమి కొడదాం

-సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం







హైదరాబాద్, ఏప్రిల్ 9 (మనం న్యూస్): కమ్యూనిస్టులు కలిసికట్టుగా ముందుకు వెళ్ళేందుకు నిర్ణయించారు. ఈ మేరకు ఆదివారం నాడు తెలంగాణ రాష్ట్ర సీపీఐ, సీపీఎం ఉమ్మడి సమావేశం నాంపల్లి గ్రౌండ్స్‌లో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి సీపీఐ, సీపీఎం జాతీయ నేతలు హాజరయ్యారు. మోదీని గద్దె దింపితేనే దేశానికి రక్షణ అని, అందుకోసం ప్రజా ఉద్యమాలు నిర్మిస్తూ లౌకిక శక్తులను ఏకం చేయాలని సీపీఐ(ఎం) నేత సీతారాం ఏచూరి పిలుపునిచ్చారు. ఆ బాధ్యత ఉభయ కమ్యూనిస్టులపై ఉందని అన్నారు. కమ్యూనిస్టు ఉద్యమానికి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు తెలంగాణ సీపీఎం, సీపీఐ చేస్తున్న కృషి అభినందించారు. తెలంగాణలో మొదలైన ఈ ఐక్యత దేశానికి దిక్సూచిగా ఉంటుందని, లౌకిక శక్తులన్నీ ఏకమయ్యేందుకు దోహదపడుతుందని ఆకాంక్షించారు. బీజేపీ మతోన్మాద, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలని కోరారు.మోదీ చెబుతున్న అభివృద్ధి మాటల్లో తప్ప చేతల్లో లేదని విమర్శించారు. ప్రజల సొమ్ముతో చేస్తున్న కార్యక్రమాలు ఆర్భాటంగా ప్రారంభిస్తూ.. నేను తప్ప ఎవరూ చేయలేరని మోదీ ప్రచారం చేసుకుంటున్నారని ఆరోపించారు. గతంలో ఏ ప్రధానమంత్రి ఇలా చేయలేదన్నారు. బీజేపీ ప్రభుత్వ హయాంలో ప్రజాస్వామ్యం కూని అవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. అదానీ కుంభకోణానికి సమాధానం చెప్పకుండా పార్లమెంట్ను కేంద్రం అడ్డుకుందని చెప్పారు.

**ఈ కలయిక నాందీ ప్రస్తావన..**

సీపీఐ, సీపీఎం కలయిక నాంది ప్రస్తావన అని సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా అన్నారు. రాజ్యాంగానికి ప్రమాదకారిగా మారిన ఆర్ఎస్ఎస్, బీజేపీ కూటమిని సమర్ధవంతంగా ఎదుర్కోవాలని, ఆ శక్తి కమ్యూనిస్టులకు మాత్రమే ఉందన్నారు. కమ్యూనిజం అనేది అత్యంత ప్రమాదకరమైనది అని మోదీ చెబుతున్నారని తెలిపారు. మేము చెబుతున్నాం కమ్యూనిజం ముఖ్యం ప్రమాదమే కానీ అది మోదీ, బీజేపీ లకు ప్రమాదమని సంచలన వ్యాఖ్యలు చేశారు. మనుస్మృతి అమలు చేసేందుకు బీజేపీ కుట్ర చేస్తోందని మండిపడ్డారు. ఒకే భాష, ఒకే దేశం ఒకే పార్టీగా మారాలని మోడీ చూస్తున్నాడని మండిపడ్డారు. ఈ దేశాన్ని, రాజ్యాంగన్ని కాపాడుకోవాలన్నారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీని ఒడించడానే లక్ష్యంగా పనిచేయాలని పిలుపు నిచ్చారు.

**జెండాలు ఒక్కటి చేసి కొట్లాడదాం: కూనంనేని**

సీపీఐ, సీపీఎం కలిసి సమావేశం అవడం ఇది తొలిసారి హిస్టారికల్ అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు హర్షం వ్యక్తం చేశారు. రెండు పార్టీల జెండాలు ఒక్కటి చేసి కొట్లాడదామన్నారు. 100 సంవత్సరాలు చరిత కలిగిన పార్టీ అన్నారు. ఈరోజు ఒక పండగ రోజు అని తెలిపారు. ఇది శుభోదయం, ఒక అరుణోదయమని తెలిపారు. దేశానికి దశ, దిశ చూపిన పార్టీలు ఎత్తిన జెండాలని, ఈ సమావేశం ఒక యూనిక్ అని తెలిపారు. బతికి ఉన్నంత కాలం జెండాను మోద్దాం.. చనిపోయాక జెండా కప్పుకొని చనిపోదామన్నారు. వాళ్ళకు అవసరం వస్తే వాళ్ళు మన దగ్గరకి వస్తున్నారని తెలిపారు. బీజేపీ జెండా మోసిన వాళ్లకి మనం దూరంగా ఉన్నామని స్పష్టం చేశారు. వాళ్ళంతట వాళ్ళు వస్తేనే మద్దతు ఇస్తున్నాం తప్ప మనం ఎన్నడూ వాళ్ళ వద్దకు వెళ్ళలేదని కూనంనేని వ్యాఖ్యానించారు.

**కాషాయ జెండాను బొంద పెడతాం: తమ్మినేని**

ఈ గడ్డ మీద కాషాయ జెండాను ఎరుగానివ్వడం కాదు, తరిమి తరిమి కొడతాం, గోల్కొండ కోట కింద బొంద పెడతామని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రపంచం మొత్తం మళ్ళీ ఎర్ర జెండా వైపు చూస్తున్న క్రమంలో మనం ఈ నిర్ణయం తీసుకున్నామని అన్నారు. కమ్యూనిస్టుల ఓట్లు సీట్లు లేకుండా పోతున్నాయి భవిష్యత్ ఉందా అని ఆలోచిస్తున్నారని అన్నారు. కమ్యూనిస్టుల భవిష్యత్ ఉందా అనేది కాదు, కమ్యూనిస్టులు లేకపోతే మీకు భవిష్యత్ ఉందా అనేది ఆలోచించండి? అని ప్రశ్నించారు. భారతదేశానికి స్వాతంత్ర్యం ప్రతిపాదించిన చరిత్ర కాంగ్రెస్‌ది కాదు, కమ్యూనిస్టులదే అన్నారు. సమస్త సంపదకు మూలం అయిన అన్నింటినీ కార్పొరేట్ పరం చేస్తున్నారని తెలిపారు. ఒకే దేశం ఒకే టాక్స్ అని చెప్పే మోడీ ఎందుకు ఒకే కులం అని చెప్పడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# మీరే నా బలగం..

-మీ ప్రేమ వెలకట్టలేనిది

- ఎన్ని జన్మలెత్తినా రుణం తీర్చుకోలేను

- కాలం కోసం ఎదురుచూపుల్లేవు

- డబుల్ ఇంజన్ యూపీలో ఆయిల్ ఇంజన్లు

- మీ వెంట ఉండే వారెవరో మీకు తెలుసు

- ప్రభుత్వ ఆసుపత్రి ఇక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి

- రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు

- ఆత్మీయ సమావేశంలో భావోద్వేగం



సిద్దిపేట/సిద్దిపేట రూరల్, ఏప్రిల్ 9 (మనం న్యూస్): మీరే నా బలం, మీరే నా బలగం... నాపై మీరు చూపిస్తున్న ప్రేమను చూస్తుంటే కళ్ల వెంట నీళ్లొస్తున్నాయి. ఇంత ప్రేమ చూపే మీకు నేను ఎంత చేసినా తక్కువే. చివరి ఊపిరి ఉన్నంత వరకు మీసేవలోనే ఉంటా ... అంటూ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు స్పష్టం చేశారు. పదవులు ఉంటాయి, పోతాయి... కానీ మీ ప్రేమ మాత్రం ఎప్పుడూ ఇలానే ఉంటుంది. మండుటెండల్లో నన్ను దీవించడానికి మీ అందరినీ చూస్తుంటే ఎన్ని జన్మలెత్తినా రుణం తీర్చుకోలేనేమో అనిపిస్తుందని, చర్మం వొలిచి మీకు చెప్పులు కుట్టించినా మీ ప్రేమ ముందు తక్కువే అవుతుందన్నారు. ఎప్పుడు అవసరం వచ్చినా ప్రతీసారి రూరల్ మండల ప్రజలు అంతకంతకూ తీరుస్తూ మేమున్నాము...మీరు వెళ్లండి అంటూ చూపుతున్న ప్రేమ, ఆదరణ మూలంగానే ప్రస్తుతం ఈ స్థాయిలో ఉన్నానన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని తేవడంలో ఉద్యమంలో మీ పాత్ర మరువలేనిదన్నారు. ఆదివారంనాడు సిద్దిపేట రూరల్ మండల బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యుల ఆత్మీయ సమ్మేళనం రాఘవాపూర్ గ్రామ శివారులో జరిగింది. ఈ సందర్భంగా హాజరైన హరీష్‌రావుకు మహిళలు, యువకులు ఘన స్వాగతం పలికి పూలవర్షం కురిపించారు. గజమాలలు వేసి సన్మానం చేశారు. కుటుంబ సభ్యులను ఉద్దేశించి హరీష్‌రావు మాట్లాడుతూ రానే రాదనుకున్న తెలంగాణ కోసం చింతమడక బిడ్డ కేసీఆర్ పిడికిలి బిగిస్తే మీరంతా వెంట నడిచారు. మీ అందరి బలంతో కేసీఆర్ తెలంగాణ సాధించాడు. ఎప్పుడూ రావనుకున్న నీళ్లు కాళేశ్వరం ప్రాజెక్టుతో తెచ్చి చూపించాడు. కేసీఆర్ పట్టుదల, ప్రభుత్వ నిబద్ధత మీ అందరికీ తెలుసు. ప్రజలకేం చేయాలో, ఏం చేస్తే వారి బతుకుల్లో వెలుగులు వస్తాయో ఆలోచించే వారికి అండగా ఉండాలే తప్ప ఎన్నికలప్పుడు వచ్చి నాలుగు మాటలు చెప్పే వారిని దరిస్తే తీవ్రంగా నష్టపోతామన్నారు. నాడు యాసంగి పంటను కాపాడుకోవడానికి వరుణదేవుని కృపకోసం కప్ప తల్లికి నీళ్ల పోయడం, గుళ్లో దేవుళ్లకు నీళ్ల పోసే కార్యక్రమాల్లో నేను పాల్గొన్నా... ప్రస్తుతం చూస్తే మండుటెండల్లో రాఘవాపూర్, చింతమడక చెరువులు మత్తళ్లు దుంకుతున్నాయి. ఇదంతా రాష్ట్రం సాధించుకోవడం, కేసీఆర్ ముఖ్యమంత్రి కావడం ద్వారానే సాధ్యం అయిందన్నారు. ఒకప్పుడు ఉగాది పండుగ వచ్చిందంటే కాలం ఎలా ఉంది, వర్షాలు ఎప్పుడొస్తాయి అనే విషయమై ప్రజలంతా పంచాంగ శ్రవణం వద్దకు వెళ్లేవారు. కానీ ఇప్పుడు కాళేశ్వరం పూర్తి కావడంతో మండుటెండల్లోనూ గోదావరి జలాలు బీళ్లను తడుపుతున్నాయన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన కొత్తలో 2014 సంవత్సరంలో జిల్లా వ్యాప్తంగా 138 కోట్ల రూపాయల విలువైన ధాన్యం పండితే గత యేడు 2021-2022 సంవత్సరానికి గాను జిల్లాలో 1548 కోట్ల రూపాయల పంట పండిందని, ఈ పరిణామం మ్యాజిక్ చేస్తేనో, ఝూం మంతర్ అంటూ మాయ చేస్తేనో రాలేదని, కేసీఆర్ అనే అద్భుత దీపం పట్టుదలతో సాకారమైందన్నారు. నేడు కేసీఆర్ అన్ని వర్గాల, అన్ని రంగాల ప్రజలకు అండగా నిలుస్తూ ఆదుకుంటున్నారన్నారు. కన్న కొడుకువలె కంటి వెలుగు పెట్టి దృష్టి లోపాలను సవరిస్తూ ఇంటి పెద్ద దిక్కుగా మారారని, ఆసరా పెన్షన్, రైతుబంధుతో, ప్రతి ఇంటిలో కుటుంబ సభ్యుడయ్యాడని, ఈ యేడు గృహలక్ష్మి పేరుతో ఇంటి అడుగు స్థలంలో ఇంటిని నిర్మించుకునేందుకు కొత్త పథకం ప్రవేశపెట్టబోతున్నామన్నారు. కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రానికి హితోధికంగా సహాయపడుతూ అండగా నిలవాల్సిన మోదీ సర్కార్ అడుగడుగున బురదజల్లే పనే చేస్తుందని, నిన్న హైదరాబాద్‌లో ప్రధాని మాటలు చూస్తుంటే దొంగే దొంగ... దొంగ అని అరిచినట్లుందన్నారు. విభజన హామీ చట్టంలో ఖాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ హామీ ఏమైందని, బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ ఊసే లేకుండా పోయిందని, పైపెచ్చు మోటార్లకు మీటర్లు పెడితే తప్ప 30 వేల కోట్లు ఇవ్వమన్నది కేంద్ర సర్కారా కాదా... ఒక్కసారి ఆలోచించాలన్నారు. తెలంగాణ అభివృద్ధిని బీజేపి అడుగడుగునా అడ్డుకుంటుందని ఆరోపించారు. డబుల్ ఇంజన్ సర్కార్‌తో అభివృద్ధిలో అద్భుతాలు చేయొచ్చని చెబుతున్న బీజేపీ ఉత్తర్ ప్రదేశ్‌లో డబుల్ ఇంజన్ సర్కారే ఉందని, కానీ పంట పొలాలకు నీళ్ల మాత్రం రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 20 లక్షల ఆయిల్ ఇంజన్లతో అందుతున్నాయన్న విషయం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో దేశానికి దిక్సూచిగా మారిందని, దేశ వ్యాప్తంగా ఏ విభాగంలో అవార్డులు వచ్చినా వాటిలో తెలంగాణలోని పల్లెలు ముందు వరుసలో ఉంటున్నాయన్నారు. మహారాష్ట్రలోని షోలాపూర్‌లో నాలుగు రోజులకోసారి మంచినీళ్లు వస్తున్నాయని, తెలంగాణలో ఇంటింటికి నల్లా ద్వారా మంచినీళ్లు ఇస్తున్నామన్నారు. నాడు బతుకమ్మలను నిమజ్జనం చేసేందుకు అప్పటికప్పుడు గుంతలు తవ్వి కృత్రిమ చెరువులు ఏర్పాటు చేసుకుంటే నేడు కాళేశ్వరం పుణ్యమా అని ప్రతి చెరువు ప్రతి రోజు అలుగు దాటి వెళ్తుందన్నారు. సిద్దిపేట ప్రజలకు ఎంత చేసినా తక్కువేనని, మీ అందరి దీవెనతో ఆరోగ్య శాఖ మంత్రిగా ఉన్నానని, సిద్దిపేటలోని ప్రభుత్వాసుపత్రిని అతి కొద్దిరోజుల్లోనే సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిగా మార్చబోతున్నట్లు తెలిపారు. ప్రముఖ పుణ్యక్షేత్రం పుల్లూరు బండలో ఒకనాడు సౌకర్యాల కరువు ఉండేదని నేడు రెండు కోట్లతో మెట్ల సౌకర్యం, నీటి సౌకర్యం, ఆలయ జీర్ణోద్ధరణ వంటి ఎన్నో కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్, జిల్లా పరిషత్ ఛైర్మన్ రోజా రాధాకృష్ణశర్మ, సుడా ఛైర్మన్ మారెడ్డి రవిందర్‌రెడ్డి, జెడ్పిటిసి కోటగిరి శ్రీహరి, ఎంపిపి శ్రీదేవి, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు వంగ నాగిరెడ్డి, ఆత్మ కమిటీ ఛైర్మన్ లక్కరసు ప్రభాకర్‌వర్మ, మోహన్‌రెడ్డి, ఎర్ర యాదయ్య, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, విద్యార్థి, యువజన, మహిళ విభాగాల ప్రజలు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

### అక్టోబర్‌లో వరంగల్‌లో మహాసభ

### బీఆర్ఎస్ కార్యానిర్వాహణ అధ్యక్షుడు కేటీఆర్




హైదరాబాద్, ఏప్రిల్ 9 (మనం న్యూస్): తెలంగాణలో విస్తృతంగా భారత రాష్ట్ర సమితి ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాలు చేపట్టేందుకు ఆ పార్టీ సమాయత్తమవుతోంది. రాజకీయ వాతావరణం వేడెక్కుతున్న నేపథ్యంలో ఈ నెల 27న పార్టీ కేంద్ర కార్యాలయం తెలంగాణ భవన్లో భారాస ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించనుంది. ఈ మేరకు భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ప్రకటన విడుదల చేశారు. 27వ తేదీన పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ అధ్యక్షతన జరగనున్న భారాస సర్వసభ్య సమావేశంలో పలు రాజకీయ తీర్మానాలు ప్రవేశపెట్టి, చర్చించనుంది. ఏప్రిల్ 25వ తేదీన నియోజకవర్గ స్థాయి పార్టీ ప్రతినిధుల సమావేశాలు జరగనున్నాయి. అక్టోబరు 10వ తేదీన వరంగల్లో భారాస భారీ మహాసభ నిర్వహించాలని అధిష్ఠానం నిర్ణయించింది. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా విస్తృతంగా నిర్వహించుకుంటున్న బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనాల కార్యక్రమాలకు పార్టీ శ్రేణుల నుంచి మంచి స్పందన వస్తుందని మంత్రి కేటీఆర్ ప్రకటనలో తెలిపారు. ఏప్రిల్ 25న నియోజకవర్గ స్థాయి పార్టీ ప్రతినిధుల సభలు నిర్వహించుకోవాలని... ఈ సమావేశాలు పార్టీ నియమించిన ఇంఛార్జు, స్థానిక ఎమ్మెల్యేల అధ్యక్షతన కొనసాగుతుందన్నారు. జిల్లా పార్టీ అధ్యక్షులు ఈ సమావేశాల నిర్వహణను సమన్వయం చేస్తారని పేర్కొన్నారు. ప్రతి నియోజకవర్గంలో అన్నీ గ్రామాలు,వార్డుల్లో ఆ రోజు ఉదయమే పండగ వాతావరణంలో పార్టీ జెండాలు ఎగరవేయాలని, గ్రామాలు, వార్డుల్లో జెండా పండుగ కార్యక్రమం ముగించుకుని ఉదయం 10 గంటల కల్లా నియోజకవర్గ కేంద్రాల్లో ప్రతినిధులు సభ సమావేశ స్థలికి చేరుకోవాలని పార్టీ శ్రేణులను కోరారు. సమావే శాలకు హాజరయ్యే పార్టీ ప్రతినిధులకు అవసరమైన భోజనాలు, ఇతర వసతులు ఏర్పాటు చేయాలని, వేసవికాలం నేపథ్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని పార్టీ ఎమ్మెల్యేలు, ఇంఛార్జుకు కేటీఆర్ సూచించారు.

**మూడు అసెంబ్లీ నియోజకవర్గాలకు ఇన్‌చార్జ్‌లు..**

మూడు అసెంబ్లీ నియోజకవర్గాలకు ఇన్‌చార్జ్‌ల పార్టీ అధినేత కేసీఆర్ నియమించారు. కంటోన్మెంట్ అసెంబ్లీ ఇంఛార్జ్‌గా మర్రి రాజశేఖర్ రెడ్డి, గోషామహల్ నియోజకవర్గం ఇంఛార్జ్‌గా నంద కిషోర్ వ్యాస్ బిలాల్, భద్రాచలం నియోజకవర్గ ఇంఛార్జ్‌గా ఎంపీ మాలోతు కవితలను నియమిస్తూ చేశారు.వీరుప్రస్తుతం కొన సాగుతున్న ఆత్మీయ సమ్మేళనాలతోపాటు భారాస ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాలనిర్వహణ,నియోజకవర్గాలకు బాధ్యులుగా కొనసాగుతారు.

## రబీలో రాష్ట్రం నుంచి ఉప్పుడు బియ్యాన్ని సేకరించండి

### కేంద్ర ఆహార, ప్రజాపంపిణీ శాఖ మంత్రికి కిషన్ రెడ్డి లేఖ



హైదరాబాద్, ఏప్రిల్ 9 (మనం న్యూస్): ప్రస్తుత రబీ సీజన్‌లో తెలంగాణ నుండి 15 లక్షల మెట్రిక్ టన్నుల ఉప్పుడు బియ్యాన్ని సేకరించండని కేంద్ర ఆహార, ప్రజాపంపిణీ శాఖ మంత్రికి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి లేఖ రాశారు. రైతు సంక్షేమంపై ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రభుత్వంలోని కేంద్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో పనిచేస్తోందని కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర రైతులకు కేంద్రప్రభుత్వం.. నిరంతరం మద్దతుగా నిలుస్తోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు.ఇకపైనా.. ఈ సహాయాన్ని కొనసాగిస్తూ.. ఈ రబీ సీజన్ లో తెలంగాణ నుండి 15 లక్షల మెట్రిక్ టన్నుల ఉప్పుడు బియ్యం (పారా బాయిల్ రైస్) సేకరించమని కోరుతూ కేంద్ర ఆహార, ప్రజాపంపిణీ శాఖమంత్రి శ్రీ పీయూష్ గోయల్ కు లేఖ రాశారు. 2015-16 ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ లో 5.35 లక్షల మంది రైతులు కేంద్ర ప్రభుత్వ ధాన్య సేకరణ ద్వారా లబ్ధి పొందగా.. గత ఖరీఫ్ సీజన్‌లో 20 లక్షలమంది తెలంగాణ రైతులు లబ్ధిపొందారని కిషన్ రెడ్డి ఆ లేఖలో గుర్తుచేశారు. తెలంగాణ రైతుల సమస్యలను దృష్టిలో ఉంచుకుని, ఈ రబీ సీజన్లో రాష్ట్రం నుంచి 15 లక్షల మెట్రిక్ టన్నుల పార్ బాయిల్ రైస్ సేకరణకు ఉపక్రమించాలని పీయూష్ గోయల్ ను కిషన్ రెడ్డి కోరారు.

# ఒక్కపైసా ఇవ్వడం లేదు..

## ప్రధాని మోదీపై కేకే ఫైర్

హైదరాబాద్, ఏప్రిల్ 9 (మనం న్యూస్): ప్రధాని మోదీపై రాజ్యసభ సభ్యుడు కే కేశవరావు ఆగ్రహం వ్యక్తం చేశారు.. తెలంగాణ పర్యటనలో మోదీ చేసిన వ్యాఖ్యలకు ఆయన కౌంటర్ ఇచ్చారు. తెలంగాణ ప్రభుత్వంపై మోదీ చేసిన ఆరోపణలు అసత్యాలు అని కొట్టిపారేశారు. తెలంగాణ అభివృద్ధికి ప్రధాని మోదీనే సహకరించడంలేదని ఆరోపించారు. విభజన హామీలను సైతం మర్చిపో యారని మండిపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు కేంద్రం ఒక్కపైసా ఇవ్వలేదని కేకే వ్యాఖ్యానించారు.



తెలంగాణలో బీఆర్ఎస్ మరోసారి అధికారంలోకి ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమారే బీఆ ర్ఎస్ గెలుపునకు బా టలని కే కేశవరావు తెలిపారు.

# రెగ్యులరైజ్ చేసిన నిషిద్ధ భూముల వివరాలను బహిరంగపరచాలి

**– సీపీఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు డిమాండ్**



చిత్తూరు, ఏప్రిల్ 9, మనం న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం అక్రమార్కుల భూములను క్రమబద్ధీకరించడానికే 2 లక్షల ఎకరాలను నిషిద్ధ జాబితా 22 (ఏ) నుండి తప్పించిందని వార్తలు వస్తున్న నేపథ్యంలో ఈ భూముల వివరాలను తక్షణమే బహిరంగపరచాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు డిమాండ్ చేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యానంతరం భూముల సర్వే (ఆర్ఎస్ఆర్) చేసిన సందర్భంగా తమ బతుకుతెరువు కోసం కొంతమంది పేద రైతులు వలస వెళ్ళడం లేదా సర్వే చేసిన సందర్భంగా అందుబాటులో లేకపోవడంతో అటువంటి భూములను ప్రభుత్వ భూములతో సమానంగా నిషిద్ధ భూములని చుక్కలు పెట్టారు. ఈ భూములు అమ్మకాలు, రిజిస్ట్రేషన్లు చేయడానికి లేదని నిషేధించారు. ఈ నిషిద్ధ భూములలో నిజమైన హక్కుదారులు రాష్ట్ర వ్యాప్తంగా 25 లక్షల వరకు ఉంటారని, జిల్లా లో 10 వేల మంది పైగా గత తెలుగుదేశం ప్రభుత్వం ప్రకటించింది. ఈ భూములకు రిజిస్ట్రేషన్ హక్కు కల్పించాలని 22 (ఏ) ను ఎత్తివేయాలని కొంతమంది రైతులు హైకోర్టుకు వెళ్ళారు. కోర్టు 2014లో అర్హుల భూములకు రిజిస్ట్రేషన్ హక్కు కల్పించాలని, 22 (ఏ)ను ఎత్తివేయాలని ఆదేశించింది. కానీ నేటికీ హైకోర్టు తీర్పును ప్రభుత్వం అమలు చేయలేదు. రాష్ట్రంలో భూముల విలువ పెరిగిన తరువాత అనేక మంది రాజకీయ పలుకుబడి కలిగినవారు, భూకబ్జాకారులు పేదలకు చెందిన భూములను ఆక్రమించుకున్నారు. వీటిలో చుక్కల భూములు కూడా ఉండడం వల్ల ఈ భూములను నిషేధిత జాబితా నుండి తొలగించాలని మంత్రులు, పలుకుబడి కలిగిన వారు ప్రభుత్వంపై ఒత్తిడి తేవడంతో 2 లక్షల ఎకరాలను 22 (ఏ)నుండి తొలగించినట్లు విదితమవుతున్నది. తరతరాలుగా పేదలు సాగు చేసుకుంటున్న భూములకు మాత్రం నిషేధం ఎత్తివేయలేదు. పైగా అక్రమార్కులకు మాత్రం నిషేధం ఎత్తివేయడం గర్హనీయం. మరోవైపు పేదల భూములను రెగ్యులరైజ్ చేయడానికి లక్షల రూపాయిలు వసూలు చేస్తున్నారు. ఇది సరైంది కాదు. రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఉచితంగా రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు.తరతరాలుగా సాగులో ఉన్నటువంటి సన్న, చిన్నకారు రైతుల భూములను రెగ్యులరైజ్ చేయాలి. అనర్హులకు రెగ్యులరైజ్ చేసిన భూములను తిరిగి ప్రభుత్వం స్వాధీనం చేసుకుని పేదలకు ఇవ్వాలని సిపిఎం డిమాండ్ చేస్తున్నది. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టు తీర్పును అమలు చేసి సన్న,చిన్నకారు రైతుల చుక్కల భూములను నిషేధ జాబితా నుండి తొలగించాలని కోరుతున్నది.

ఫోటో: (09 తిరుపతి 33)

# శేష వాహనంపై ఊరేగిన ఎల్లమ్మ....



చంద్రగిరి, ఏప్రిల్ 9, మనం న్యూస్ : చంద్రగిరి గ్రామ దేవత శ్రీ మూలస్థానం ఎల్లమ్మ గ్రామోత్సవంలో ఆదివారం శేష వాహనంపై ఊరేగిన ఎల్లమ్మ. చంద్రగిరి పాతపేట చెందిన కె ధర్మారెడ్డి కుటుంబ సభ్యులు శ్రీ మూలస్థాన ఎల్లమ్మ ఊరేగింపుకు ఉభయ దాతలగా వ్యవహరించారు.అమ్మవారి ఉత్సవ విగ్రహామును పడికావలికి తీసుకొచ్చి, సుగంధ పరిమళ వివిధ రకాల పుష్పాలు, బంగారు ఆభరణాలతో సింగారించి, ధూప దీప నైవేద్యాలు సమర్పించి, ఆలయం నుండి అమ్మవారు బ్యాండ్ మంగళ వాయిద్యాలు, నడుమ పట్టణ పుర వీధుల్లో ఊరేగిస్తూ, శ్రీ మూలస్థాన ఎల్లమ్మ భక్తులకు దర్శనమిచ్చింది. పాలకమండలి చైర్మన్ యారాశి చంద్రశేఖర్ రెడ్డి, ఆలయ ఈవో పుట్టా రామకృష్ణారెడ్డి ఉభయ దాతలైన కె ధర్మారెడ్డి కుటుంబ సభ్యులకు అమ్మవారి దర్శనం ఏర్పాట్లు గావించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాలక మండలి సభ్యులు కోలా మల్లికార్జున, వేమారెడ్డి, శిరీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న నువ్వే నా భవిష్యత్తు..

**–చిల్లగుండ్లపల్లి గ్రామంలో ప్రసారం చేస్తున్న ఎంపీటీసీ వైసీపీ నాయకులు**



బంగారుపాలెం, ఏప్రిల్ 9, మనం న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశం మేరకు మన పూతలపాటి శాసనసభ్యులు ఎమ్మెస్ బాబు సలహాలు మేరకు ఆదివారం బంగారుపాలెం మండలంలోని చిలగుండ్లపల్లి. కుమ్మరపల్లి. తదితర గ్రామాల్లో ఎంపీటీసీ హిందూసాగర్ రెడ్డి. చిన్న. సతీష్ రెడ్డి. సర్పంచి బాబు.పలువురు వైయస్సార్ పార్టీ నాయకులు ఇంటింటికి తిరిగి జగనన్న నీవే నా భవిష్యత్ అనే కార్యక్రమాలను జగనన్న మేనిఫెస్టోలో పెట్టిన పత్రాలను మహిళలకు అందజేస్తూ వారి ఇంటి దగ్గర తలుపులకు జగనన్న స్టిక్కర్లను అతికించి మహిళలకు 2024 ఎన్నికల్లో వైయస్సార్ ప్రభుత్వాన్ని గెలిపించి మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి చేసి విధముగా మనమందరం ముందుండాలని గ్రామాల్లో తెలియజేస్తూ ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువు వైఎస్ఆర్ నాయకులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా సీతారాముల కల్యాణోత్సవం




బంగారుపాళ్యం. ఏప్రిల్ 9, మనం న్యూస్ : చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండల పరిధిలోని టేకుమంద గ్రామ పంచాయతీ నందు 10 వ రోజు సీతారాములు కల్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు సీతారాములను వివిధ రంగుల పూలతో అలంకరించి పుర వీదుల్లో తిప్పుతూ భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు ఈ ఊరేగింపులో కోలాటాలు, పిల్లంగోవిలు, మేళతాలలతో ఊరేగించారు అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. టేక్ ముంద గ్రామపంచాయతీలో మహిళా భక్తులు భక్తిశ్రద్ధలతో పార్వతి పరమేశ్వరులను కళ్యాణ్ భక్తులను తమ తమ మొక్కలను ఆ దేవదేవుడైన పార్వతి టేకు ముంద గ్రామపంచాయతీ పరిధి మహిళా భక్తులు భజనలతో భక్తి గీతాలతో ప్రార్థన చేసి వినిపించారు.పార్వతి పరమేశులకు మొగిలి స్వామి గురుకులు. సోమేశ్వర గురుకుల. ఆదరణ పార్వతి పరమేశులకు ప్రత్యేక పూజలు అభిషేకల ఈ పూజలకు గ్రామస్తులు పాల్గొన్నారులోఈ కార్యక్రమం లో రాష్ట్ర కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ అమరనాథ్, ఎంపీటీసీ మానస, సర్పంచ్ రత్నయ్య,రెడ్డెప్ప, ప్రకాష్ గౌడ్, గ్రామస్థులు పాల్గొన్నారు



# వచ్చే ఎన్నికల్లో వంద సీట్లు సాధిస్తాం

**-పండుగ వాతావరణంలో ఆత్మీయ సమ్మేళనాలు**

**-ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్ కుమార్**



వేములవాడ, ఏప్రిల్ 9 (మనం న్యూస్): తెలంగాణలో ఈ ఏడాది జరుగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో వంద సీట్లు సాధించి మరోసారి జయకేతనం ఎగురవేస్తుందని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని సంగీత నిలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గ్రామీణ స్థాయి కార్యకర్త నుంచి మండల స్థాయి వరకు ప్రతి ఒకరూ పండుగ వాతావరణంలో ఆత్మీయ సమ్మేళనాలునిర్వహించుకుంటున్నట్లు తెలిపారు. చిన్నచిన్న సమస్యలను పరిష్కరించుకుంటూ ఎమ్మెల్యేలు పూర్తిగా పార్టీ నిర్మాణంలో భాగ స్వామ్యమై పనిచేస్తున్నారన్నారు. ప్రతి ఆత్మీయ సమ్మేళనంపై పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు, మంత్రి కేటీఆర్ ఎప్పటికప్పుడు ఎమ్మెల్యేలతో మాట్లాడుతున్నారన్నారు. అభివృద్ధి, సంక్షేమాన్ని ఎమ్మెల్యేలు వివరిస్తూనే వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేస్తున్నారన్నారు.

**ఆ వార్తల్లో ఏ మాత్రం నిజం లేదు..**

పలుచోట్లఎమ్మెల్యేలను మార్చబోతున్నారని వస్తున్న వార్తల్లో ఏమాత్రం నిజం లేదంటూ కొట్టిపడేశారు. సీఎం కేసీఆర్ చీటికిమాటికి అభ్యర్థులను మార్చరని, వేములవాడ బరిలో ఎమ్మెల్యేగా చెన్నమనేని రమేశ్బాబు పోటీలో ఉంటారని స్పష్టం చేశారు. వారం రోజుల్లోనే వేములవాడ నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ఆత్మీయ సమ్మేళనాలు పూర్తవుతాయని చెప్పారు. వేములవాడ ప్రభుత్వ దవాఖాన పనితీరుపై సీఎం కేసీఆర్కు కూడా వివరించామని, ఆయన ఎంతగానో సంతోషం వ్యక్తం చేశారన్నారు. 2014లో తెలంగాణ రాష్ట్రం కొట్లాడి తెచ్చుకున్న తర్వాత సీఎం కేసీఆర్కు ప్రజలు పట్టం కట్టారని గుర్తు చేశారు. రాష్ట్ర ఆవిర్భావ సమయంలో 1.6లక్షలుగా ఉన్న తలసానిఆదాయం ప్రస్తుతం 3.17లక్షలకు పెరిగిందన్నారు. పార్లమెంట్ వేదికగా ఓ ప్రశ్నకు కేంద్ర మంత్రి స్వయంగా దేశంలోనే అభివృద్ధిలో ఎదుగుతూ సంక్షేమాన్ని అందిస్తూ తలసరి ఆదాయం పెరిగిన రాష్ట్రం తెలంగాణ అని చెప్పిన విషయాన్ని వినోద్ కుమార్ గుర్తు చేశారు. రాష్ట్రంలో పెరిగిన తలసరి ఆదాయం, జరుగుతున్న అభివృద్ధిపై ఆర్థిక సంస్కరణల మేధావులు అధ్యయనం చేస్తున్నారని చెప్పారు. విద్యుత్ వినియోగంలోనూ తెలంగాణే తొలి స్థానంలో ఉందన్నారు.

**త్వరలో రైల్వే పనులు ప్రారంభం**

రైల్వే పనులు ఇప్పటికే వేగవంతంగా సాగుతున్నాయని వినోద్కుమార్ తెలిపారు. సిద్దిపేట వరకు రైల్వే పనులు పూర్తయ్యాయని, సిద్దిపేట – సిరిసిల్ల వరకు చేయాల్సిన పనులకు టెండర్లు పిలిచినట్లు చెప్పారు. మానేరు జలాశయంపై రైల్వే వంతెన నిర్మిస్తామన్నారు. వేములవాడలో రైల్వే పనులు త్వరలోనే ప్రారంభమవుతాయని, రాజన్న ఆలయ అభివృద్ధి పనులు వేగవంతం చేస్తామన్నారు. కలికోట సూరమ్మ ప్రాజెక్టును ఆర్థిక సంవత్సరంలో ప్రారంభించేందుకు సీఎం కేసీఆర్ సిద్ధంగా ఉన్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎఫ్ఆర్బీఎం పరిమితి విషయంలో ఇబ్బంది గురి చేస్తున్నా, ఇతర రుణాలు, ఆర్థికంగా నిధులను కేటాయిస్తూ పనులు ప్రారంభిస్తామని చెప్పారు. సమావేశంలో ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్బాబు, జడ్పీ చైర్పర్సన్ న్యాలకొండ అరుణ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో 23 పంచాయితీల్లో జగనన్న నువ్వే మా భవిష్యత్తు కార్యక్రమం

**-విజయవంతంగా చేపిస్తున్న జడ్పిటిసి ఎంపీపీ పార్టీ కన్వీనర్**



శాంతిపురం, ఏప్రిల్ 9, మనం న్యూస్ : మండల పరిధిలో శుక్రవారం నుండి జగనన్న నువ్వే మా భవిష్యత్తు మా నమ్మకం కార్యక్రమాన్ని విజయవంతంగా చేపిస్తున్న జడ్పిటిసి శ్రీనివాసులు ఎంపీపీ వసుంధర కోదండ రెడ్డి మండల పార్టీ కన్వీనర్ బుల్లెట్ దండపాణి 23 పంచాయితీల్లో ఉండే సర్పంచులు ఎంపీటీసీలు నాయకులతో కలిసి సమన్వయంగా జగనన్న నువ్వే మా నమ్మకం మా భవిష్యత్తు కార్యక్రమంలో వారు గృహ సారథులు కన్వీనర్లు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న జగనన్న నువ్వే మా భవిష్యత్తు మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని జడ్పిటిసి శ్రీనివాసులు ఆదివారం సోన్నేగానిపల్లి గ్రామంలో గడపగడపకు వెళ్లి ప్రజలకు జగనన్న చేసే కార్యక్రమాలపై గడపగడపకు వెళ్లివివరించడం జరిగింది ఎంపీపీ వసుంధర కోదండరెడ్డి కెనుమాకులపల్లి పంచాయతీలో నాయకులతో కలిసి ఈ కార్యక్రమాన్ని చేపట్టారు మండల పార్టీ కన్వీనర్ బుల్లెట్ దండపాణి కడపల్లి పంచాయతీలో కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని మండలంలో 14 రోజులు అందరూ నాయకులు ముందుండి నడిపించాలని వారు తెలిపారు మండలంలోని ప్రజాప్రతినిధులు సర్పంచులు ఎంపీటీసీలు గృహసారథులు కన్వీనర్లు ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమంలో పాలుపంచుకోవాలన్నారు. ప్రభుత్వం చేసిన మంచిని ప్రజలకు తెలియజేస్తూ ప్రజా సమస్యల పరిష్కారంగా ఈ కార్యక్రమాన్ని ఉపయోగించుకోవాలని వారు సూచించారు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కృషి చేయాలి అన్నారు. దండి కుప్పం పంచాయతీలో రెస్కో మాజీ చైర్మన్ చక్రపాణి రెడ్డి మాట్లాడుతూ ప్రణాళిక బద్ధంగా ఈ కార్యక్రమానికి మనసా వాచా కర్మణా ముందుకు తీసుకెళ్లడానికి కృషి చేయాలని పార్టీలో మనస్పర్ధలు చిన్నచిన్న పొరపాట్లు సహజమని వాటిని పక్కనపెట్టి అంకితభావంతో ఈ కార్యక్రమం విజయవంతం చేయడానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నేతలు వైస్ ఎంపీపీ టీవీ పట్టాభి రాష్ట్ర అటవీ శాఖ డైరెక్టర్ కృష్ణమూర్తి, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ నాగభూషణమ్మ సుబ్బరాజు, కోఆప్షన్ సభ్యుడు బి నిసార్ జిల్లా నాయకులు రఘురామిరెడ్డి సుబ్బు అశ్వత్ నారాయణ యూత్ అధ్యక్షులు విజయకుమార్ దుబాయ్ గౌడు చలపతి సర్పంచులు లక్ష్మి మురుగేష్ జగదీష్ తి కె నుమాకులపల్లి పార్టీ కన్వీనర్ నాదముని మండలంలోని ప్రజాప్రతినిధులు పార్టీ అనుబంధ సంఘాల వర్గ నాయకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# హ్యాట్రిక్ కొట్టడమే మన లక్ష్యం..

**- మళ్ళీ బిఆర్ఎస్‌ను అధికారం లోకి తేవాల్సిన బాధ్యత మనపై ఉంది..**


**- మనం చేసిన పథకాలు విరివిగా చర్చ జరిగేలా చూడాలి..**

**- నగరాభివృద్ధిని వీడియోస్ రూపంలో డివిజన్లలో ప్రదర్శించాలి...**

**- ఆత్మీయ సమ్మేళనంలో నాయకులు, కార్యకర్తల్లో నూతన ఉత్తేజాన్ని నింపిన మంత్రి పువ్వాడ**

**- కార్యకర్తలకు వడ్డించి, వారితో కలిసి సహపంక్తి భోజనం**





ఖమ్మం, ఏప్రిల్ 9 (మనం బ్యూరో): వచ్చే ఎన్నికల్లో పార్టీ కార్యకర్తలు సమిష్టిగా పనిచేసి బిఆర్ఎస్ పార్టీని మళ్ళీ గెలిపించి హ్యాట్రిక్ సాధించాలని రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. ఖమ్మం త్రీ టౌన్ గుర్రం ఫంక్షన్ హాల్ నందు త్రీ టౌన్ పరిధిలోని డివిజన్ల నాయకులు, కార్యకర్తలతో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పాల్గొని మాట్లాడారు. మన కుటుంబం చాలా పెద్ద కుటుంబం అని, అందరం కలిసి మన కుటుంబ పెద్ద అయిన కేసీఆర్ ని గెలిపించు కోవాలని సూచించారు. తెలంగాణలో సీఎం కేసీఆర్ అందించిన సంక్షేమం, చేసిన అభివృద్ధే బీఆర్ఎస్ పార్టీకి శ్రీరామరక్ష అని అన్నారు. కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణ దేశంలోనే రోల్ మోడల్‌గా నిలిచిందని కొనియాడారు.అన్ని విధాలుగా పార్టీ పూర్తి స్థాయిలో అండగా ఉంటుందని, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమాన్ని స్థానిక ప్రజలకు అందించాలని సూచించారు. మునుపెన్నడూ లేని విధంగా మన ప్రభుత్వం ద్వారా ప్రతి గడప ఏదో ఒక రూపంలో లబ్ది పొందుతున్నారని గుర్తు చేశారు. వచ్చే ఎన్నికల్లో ప్రతి కార్యకర్త సైనికుని వలె పని చేయాలని, మనం చేసిన, చేస్తున్న అభివృద్ధిని వారికి తెలియచెప్పాలని కోరారు. గడచిన కాలంలో లక్షల మందికి వివిధ రకాలుగా లబ్ది చేకూరేలా పని చేశామని, రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఈసారి హ్యాట్రిక్ లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఖమ్మం చరిత్రలో నిలిచిపోయే విధంగా మురికి కూపంగా ఉన్న గోళ్ళపాడు ఛానల్ ను ఆధునీకరించి అభివృద్ధి చేసుకున్నామని, ఈ ఒక్క పనితో దాదాపు 11 డివిజన్లలోని ప్రజలు మురుగు, దోమలు, అనారోగ్యం నుండి విముక్తులను చేసి 10 పార్కులు ఏర్పాటు చేసి ఆహ్లాదాన్ని పంచామని గుర్తు చేశారు. ఆయా డివిజన్ల ప్రజలకు మాత్రమే కాకుండా నగరం మొత్తం మనం చేసిన మంచి పనులను విస్తృతంగా తీసుకెళ్లాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ఇలాంటి కార్యక్రమాన్ని ప్రజలకు విరివిగా చేరవేయాల్సిన బాధ్యత మనపై ఉందని, మనం చేసిన అభివృద్ధిని మనమే చాటి చెప్పాలని కోరారు. అవసరం అయితే డివిజన్ లలో మనం చేసిన అభివృద్ధిని వీడియో రూపంలో ప్రదర్శించి ప్రజలకు తెలియచెప్పాలని కోరారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలకు భోజనాలను మంత్రి పువ్వాడ స్వయంగా వడ్డించారు. అనంతరం వారితో కలిసి సహపంక్తి భోజనం చేశారు. కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధు, ఎంపిలు నామా నాగేశ్వర రావు, వద్దిరాజు రవిచంద్ర, సుడా చైర్మన్ విజయ్, మేయర్ పునుకొల్లు నీరజ, ఏఎంసి చైర్మన్ శ్వేత, బిఆర్ఎస్ టౌన్ అధ్యక్షుడు పగడాల నాగరాజు, త్రీ టౌన్ ఇంఛార్జి ఆర్‌జెసి కృష్ణ, వర్తక సంఘం అధ్యక్షుడు చిన్ని కృష్ణరావు, త్రీ టౌన్ డివిజన్ కార్పొరేటర్లు, డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఒక్క అవకాశం ఇస్తే అభివృద్ధి ఎలా ఉంటుందో చేసి చూపిస్తా..


**–టిడిపి పులివర్తి నాని**



తిరుపతి, ఏప్రిల్ 9, మనం న్యూస్ : తెలుగుదేశం పార్టీ సర్వసభ్య సమావేశంలో చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఒక్క అవకాశం ఇస్తే అభివృద్ధి ఎలా ఉంటుందో చేసి చూపిస్తా నని పులివర్తి నాని అన్నారు.రూరల్ మండలం తనపల్లి క్రాస్ వద్ద రామానాయుడు గార్డెన్స్ లో ఆదివారం జరిగినతెలుగుదేశం పార్టీ సర్వసభ్య సమావేశం కు తిరుపతి రూరల్ మండలం టిడిపి అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 12వ తేదీ నుంచి మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని కార్యక్రమం ను చంద్రగిరి నియోజకవర్గంలో ఈశాన్య దిక్కున ఉన్న శెట్టిపల్లి పంచాయతీ మంగళం నుంచి ఈ కార్యక్రమం ప్రారంభిస్తామన్నారు . ప్రతి పల్లెలో ప్రతి వీధి తిరిగి మీ ఇంటి వద్దకు వచ్చిసమస్యలను గుర్తించి అధికారుల దృష్టికి తీసుకెళ్లడానికి మీ ముందుకు వస్తున్నానన్నారు.ఎమ్మెల్యేగా పోటీ చేయను నేనుఇప్పుడు నాయకులు, కార్యకర్తలతో ఎలా ఉన్నానో అధికారంలోకి వచ్చినా అలాగే ఉంటానని, నామినేటెడ్ పదవుల్లో కానీ, ఇతర పదవుల్లో కానీ నా భార్య, కుమారుడు, కోడలు జోక్యం ఉండదు స్పష్టంచేశారు. నా కుటుంబం కేవలం ముఖ్యమైన కార్యక్రమాలు, ప్రచారంలో మాత్రమే పాల్గొంటారని,నా నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలే నా కుటుంబం మని ప్రతి ఒక్కరికి న్యాయం చేసేలా పని చేస్తానన్నారు.అందరూ కలిసికట్టుగా 2024లో చంద్రగిరి కోటపై టిడిపి జెండా ఎగరవేద్దామని అందరము కలిసికట్టుగా ఉండి పనిచేసే నారా వారి పల్లి చంద్రబాబు నాయుడు గౌరవాన్ని కాపాడుకుందాం అన్నారు.ఈ సందర్భంగా అధికార పార్టీలో ఉండి గత నాలుగేళ్లుగా అభివృద్ధి చేయలేదని అభివృద్ధి అంటే ఎలా ఉంటుందో చేసి చూపిద్దామని, రామాపురం మార్గంలోని బిజీ నీ గత నాలుగేళ్లుగా నిర్మించలేకపోయారని చిన్నగొట్టి ఇల్లు మంగళంపేట వద్ద ఉన్న పనులు పాకాల మండలంలో ఆగిపోయినటువంటి పనులు అన్నింటిని అభివృద్ధి చేసి చూపిద్దామని అన్నారు . ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎన్నికలలో మన పార్టీ గెలవడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు . ఈ కార్యక్రమంలో టిడిపి నాయకలు , కార్యకర్తలకు పాల్గొన్నారు .

# బీఆర్ఎస్ హయాంలోనే అభివృద్ధి

**పార్టీ ఆత్మీయ సమ్మేళనానికి ఆహ్వానం పలికిన ఎమ్మెల్యే సండ్ర**



సత్తుపల్లి టౌన్, ఏప్రిల్ 9 (మనం న్యూస్) : ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అధ్వర్యంలో పెనుబల్లి మండలంలోని 17 గ్రామాలు ఒక యూనిట్ గా మండలపాడు గ్రామం ఆడవిమల్లెల క్రాస్ రోడ్డు నందు ఈనెల 12 న జరగనున్న ఆత్మీయ సమ్మేళనానికి ప్రతి ఒక్క బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త కుటుంబ సమేతంగా రావాలని కోరుతూ ఆహ్వాన పత్రికను, ముఖ్యమంత్రి కెసిఆర్ ఆత్మీయ సందేశం, గ్రామంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల వివరాలతో కరపత్రాలను అందజేసి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య పెనుబల్లి గ్రామంలో ఇంటింటా తిరుగుతూ ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ హైదరాబాద్ వేదికగా ప్రధాని నరేంద్ర మోడి తెలంగాణ పై ఉన్న అక్కస్సు ను వెళ్ళగక్కే విధంగా మాట్లాడిన మాటాలను తీవ్రంగా ఖండిస్తున్నాం. తెలంగాణ ఏర్పడిన తరివాత కేంద్రంలో ఉన్న బిజేపి తెలంగాణ అభివృద్ధి కోసం ఎదైనా చేస్తానంటే అడ్డుకున్నాది ఎవ్వరో సమాదానం చెప్పాలన్నారు. తెలంగాణ వచ్చిన తరువాత విభజన చట్టం హామిలు ఒక్కటి కూడా అమలు చెయ్యకుండా విభజన చట్టంలో పెట్టిన నియోజకవర్గాల పునవిభ జన ఏ మాత్రం ముందుకు తీసుకు రాలేదు అన్నారు. బయ్యారం ఉక్కు ప్యాక్టరీ, ఖాజీపేట రైల్వే కోచ్ విభజన హామిలు ఉన్నాయి.. ఇప్పటి వరకు అవి నిమ్మకు నిరేత్తినట్టుంది. మోడి 35 నిమిషాల ప్రసంగలో 30 సార్లుతెలంగాణసర్కార్ పేరెత్తి తెలంగాణ ప్రభుత్వాన్ని ఆస్తిర పరచాటానికి తెలంగాణసమాజన్ని ఆవహేళనచేసే విధంగా మోడి మాట్లాడారానన్నారు.

# ఐపీఎల్ చరిత్రలో అద్భుతం...

### వరుసగా 5 సిక్సులు బాదేసిన రింకూ సింగ్
### సంచలన బ్యాటింగ్‌తో కోల్‌కతా గెలుపు
### అహ్మదాబాద్ స్టేడియంలో నరాలు తెగే మ్యాచ్



అహ్మదాబాద్: అత్యంత ఉత్కంఠభరితంగా సాగిన మ్యాచ్‌లో కోల్ కతా నైట్ రైడర్స్ అద్భుత విజయం సాధించింది. ఓ దశలో రషీద్ ఖాన్ హ్యాట్రిక్‌తో ఓటమి దిశగా సాగుతున్న కోల్‌కతా జట్టును రింకూ సింగ్ సంచలన బ్యాటింగ్ తో గెలిపించాడు. ఆఖరి ఓవర్లో కోల్‌కతా జట్టు గెలవాలంటే 6 బంతుల్లో 29 పరుగులు చేయాల్సి ఉండగా.. ఆ ఓవర్ తొలి బంతికి సింగిల్ తీసిన ఉమేశ్ యాదవ్... రింకూ సింగ్‌కు స్ట్రయికింగ్ ఇచ్చాడు. అక్కడ్నించి నమ్మశక్యం కాని రీతిలో రింకూ సింగ్ వరుసగా ఐదు భారీ సిక్సులు కొట్టి కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టును విజేతగా నిలిపాడు. అప్పటివరకు విజయం తమదే అని ధీమాగా ఉన్న గుజరాత్ టైటాన్స్‌కు రింకూ దెబ్బకు దిమ్మదిరిగిపోయింది. ఈ ఎడమచేతివాటం ఆటగాడు చిరస్మరణీయంగా నిలిచిపోదగ్గ ఇన్నింగ్స్ ఆడాడు. రింకూ 21 బంతుల్లో 48 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. అతడి స్కోరులో 1 ఫోర్, 6 భారీ సిక్సులున్నాయి. గుజరాత్ టైటాన్స్ తరపున ఆ చివరి ఓవర్‌ను వేసింది యశ్ దయాల్. వరుసగా ఫుల్ టాస్ బంతులు వేయడమే కాదు, లైన్ అండ్ లెంగ్త్ కూడా వేయలేక భారీ మూల్యం చెల్లించుకున్నాడు. బాడీబిల్డర్ లాంటి రింకూ సింగ్ ఆ చెత్త బంతులను అవలీలగా స్టాండ్స్‌లోకి కొట్టి చరిత్రలో నిలిచిపోయే ఇన్నింగ్స్‌ను తనపేర లిఖించుకున్నాడు.ఈ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన గుజరాత్ టైటాన్స్ 20 ఓవర్లలో 4 వికెట్లకు 204 పరుగులు చేసింది. లక్ష్యఛేదనలో కోల్‌కతా నైట్ రైడర్స్ 20 ఓవర్లలో 7 వికెట్లకు 207 పరుగులు చేసి విజయభేరి మోగించింది. రింకూ సింగ్ పవర్ హిట్టింగ్ ముందు గుజరాత్ టైటాన్స్ కెప్టెన్ రషీద్ ఖాన్ హ్యాట్రిక్ కూడా మరుగునపడింది. అసలేం జరిగిందంటే... వెంకటేశ్ అయ్యర్ విధ్వంసక ఇన్నింగ్స్‌తో గెలుపుదిశగా వెళుతున్న కోల్ కతా నైట్ రైడర్స్ రషీద్ ఖాన్ హ్యాట్రిక్‌తో కుదుపులకు గురైంది. రషీద్ ఖాన్ వరుసగా 3 బంతుల్లో 3 వికెట్లు తీసి హ్యాట్రిక్ నమోదు చేసి, కోల్ కతాను దెబ్బకొట్టాడు. మొదట ఆండ్రీ రస్సెల్‌ను అవుట్ చేసిన రషీద్ ఖాన్... ఆ తర్వాత ప్రమాదకర సునీల్ నరైన్‌ను బలిగొన్నాడు. మూడో బంతికి శార్దూల్ ఠాకూర్‌ను ఎల్బీడబ్ల్యూ చేశాడు. అంతకుముందు ఓవర్‌లో వెంకటేశ్ అయ్యర్‌ను అల్జారీ జోసెఫ్ అవుట్ చేయడంతో గుజరాత్ టైటాన్స్ ఊపిరి పీల్చుకుంది. వెంకటేశ్ 40 బంతుల్లో 8 ఫోర్లు, 5 భారీ సిక్సర్లతో 83 పరుగులు చేయడం విశేషం. కెప్టెన్ నితీశ్ రాణా 29 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్సులతో 45 పరుగులు చేశాడు. వీరిద్దరూ క్రీజులో ఉన్నంతసేపు కోల్ కతా విజయంపై ఎవరికీ సందేహాలు లేవు. వీరు అవుటైన తర్వాత ఆండ్రీ రస్సెల్ ఉన్నాడులే అని కోల్ కతా అభిమానుల్లో భరోసా ఉంది. కానీ రషీద్ ఖాన్ హ్యాట్రిక్‌తో మ్యాచ్ ను గుజరాత్ వైపు తిప్పేశాడు. అప్పటివరకు గుజరాత్ విజయంపై ఎవరికీ సందేహాలు లేవు. కాని ఆఖరి ఓవర్లో రింకూ సింగ్ అందరి అంచనాలను తల్లకిందులు చేసి సిక్సర్ల మోత మోగించి కోల్ కతాను విన్నర్‌గా నిలిపాడు.

## జోష్ మీదున్న చెన్నైకి ఊహించని షాక్..

### జట్టుకు కీలక ప్లేయర్ దూరం



చెన్నై: ఐపీఎల్ 2023లో చెన్నై సూపర్ కింగ్స్ దూకుడు మీదుంది. మొత్తం 3 మూడు మ్యాచుల్లో రెండింటిలో విజయం సాధించి జోస్ మీదుంది. వరుస విజయాలతో దూసుకుపోతున్న చెన్నైకి దీపక్ చాహర్ రూపంలో భారీ షాక్ తగిలింది. ముంబై ఇండియన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఆల్రౌండర్ దీపక్ చాహర్‌కు గాయమైన విషయం తెలిసిందే. ముంబైతో జరిగిన మ్యాచ్‌లో గాయం (లెఫ్ట్ హ్యామ్‌స్ట్రింగ్) తిరగబెట్టడడంతో కేవలం ఒక్క ఓవర్ మాత్రమే వేయగలిగాడు చాహర్. దీంతో చాహర్ చెన్నై ఆడనున్న 4 నుంచి 5 మ్యాచ్లకు దూరంగా ఉండాల్సిన పరిస్థితి వచ్చింది.

ఇది చెన్నై జట్టుకు ఇబ్బందిగా మారనుంది. అంతేకాకుండా ఇప్పటికే సీఎస్కే జట్టుకు చెందిన పలువురు ఆటగాళ్లు గాయాల కారణంగా మ్యాచ్కు దూరమైన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే చాహర్ కూడా మ్యాచ్కు దూరమవుతుండడం ఆందోళన కలిగించే అంశంగా చెప్పొచ్చు. ఇదిలా ఉంటే చాహర్ గత సీజన్లోనూ ఇలాగే మధ్యలోనే వైదొలిగి, సీజన్ మొత్తానికే దూరమైన విషయం తెలిసిందే. మరి చాహర్ కొలుకొని మళ్లీ జట్టులోకి వస్తారా.. లేదా చూడాలి.ఇదిలా ఉంటే చాహర్‌కు గాయం కావడంపై చెన్నై సారథి ధోని మాట్లాడుతూ.. 'ముంబైపై మ్యాచ్ గెలిచినందుకు సంతోషంగా ఉంది. కానీ మేం తొలి ఓవర్లోనే మా ప్రధాన పేసర్ దీపక్ చాహర్ సేవల్ని కోల్పోయా'మని చెప్పుకొచ్చాడు. చాహర్కు మళ్లీ తొడ కండరాలు పట్టేసినట్లున్నాయని, ఇది చెన్నైకి ఇబ్బందికర పరిస్థితేనని సురేష్ రైనా సైతం స్పందించారు.

## వారెవ్వా జడ్డూ భాయ్.. నువ్వు సూపర్..!



చెన్నై: ఇటీవలికాలంలో టీమిండియా స్టార్ ఆల్రౌండర్, సీఎస్కే కీలక ప్లేయర్ రవీంద్ర జడే జా పట్టిందల్లా బంగా రమే అవుతు ంది. అడుగు పెట్టిన ప్రతి చోట విజయమే పలకరిస్తుంది. గాయం కారణ ంగా గతేడాది ఓ మోస్తరు విరామం తీసుకున్న జడ్డూ భాయ్, ఆ మధ్యలోనే జరిగిన గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో తన భార్య రివాబాను ఎమ్మెల్యేగా గెలిపించుకుని, ఆతర్వాత మైదానంలోకి అడుగుపెట్టాడు. రీఎంట్రీలో తొలి మ్యాచ్లోనే (రంజీ ట్రోఫీతో తమిళనాడుపై 8 వికెట్లు) అదరగొట్టిన జడ్డూ భాయ్, ఆతర్వాత ఆస్ట్రేలియా సిరీస్లో ఆకాశమే హద్దుగా చెలరేగిపోయాడు. ఈ సిరీస్లో (బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ) ఆల్రౌండ్ ప్రదర్శనతో ఇరగదీసిన అతను, భారత్ గెలిచిన తొలి రెండు టెస్ట్ మ్యాచ్లో మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డులు గెలుపొందాడు.అతర్వాత ఆసీస్తోనే జరిగిన వన్డే సిరీస్లోనూ రెచ్చిపోయిన జడేజా, తొలి వన్డేలో ఆల్రౌండర్ ప్రదర్శనతో మరో ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు గెలుచుకున్నాడు. తాజాగా జడ్డూ మరో ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు కూడా దక్కించుకుని, ఈ అవార్డుకు కేర్ ఆఫ్ అడ్రస్గా మారాడు. ఐపీఎల్-2023లో భాగంగా నిన్న (ఏప్రిల్ 8) ముంబై ఇండియన్స్లో జరిగిన మ్యాచ్లో జడేజా బౌలింగ్లో (4-0-20-3) అద్భుత ప్రదర్శన కనబర్చి ఈ అవార్డును దక్కించుకున్నాడు.గత10మ్యాచ్లో జడేజా ఈఅవార్డును దక్కించుకో వడం ఇది నాలుగో సారి కావడం విశేషం. మరో విశేషమేమి టంటే.. ఐపీఎల్లో అత్యధిక ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డులు గెలుచుకున్న భారత ఆటగాళ్ల జాబితాలో జడేజా.. అమిత్ మిశ్రా (12), రహానే (12), కేఎల్ రాహుల్లతో సమంగా ఏడో స్థానంలో నిలిచాడు. ఈ జాబితాలో రోహిత్ శర్మ (18) అగ్రస్థానంలో ఉండగా.. ధోని (17), యూసఫ్ పఠాన్ (16), కోహ్లి (14),రైనా(14),గంభీర్(13) వరుసగా రెండు నుంచి ఆరు స్థానాల్లో ఉన్నారు.

## చరిత్ర సృష్టించిన రహానే.. 11 ఏళ్ల ధోని రికార్డు బద్దలు!



చెన్నై: టీమిండియా వెటరన్ ఆటగాడు అజింక్యా రహానే ఐపీఎల్- 2023ను ఘనంగా ఆరంభించాడు. ఈ మెగా టోర్నీలో భాగంగా శనివారం ముంబై ఇండియన్స్‌తో జరిగిన మ్యాచ్లో రహానే సంచలన ఇన్నింగ్స్ ఆడాడు. తన ఐపీఎల్ కెరీర్లోనే సీఎస్కే తరపున తొలి మ్యాచ్ ఆడిన రహానే అదరగొట్టాడు. ఈ మ్యాచ్లో కేవలం 27 బంతులు మాత్రమే ఎదుర్కొన్న రహానే 7 ఫోర్లు, 3 సిక్స్ల సాయంతో 61 పరుగులు చేశాడు. అయితే తన హాఫ్ సెంచరీ మార్కును కేవలం 19 బంతుల్లోనే అందుకున్నాడు. తద్వారా పలు అరుదైన రికార్డులను రహానే తన పేరిట లిఖించుకున్నాడు.

**రహానే సాధించిన రికార్డులు ఇవే..**

ఐపీఎల్-2023లో ఫాస్టెస్ట్ హాఫ్ సెంచరీ ఆటగాడిగా రహానే రికార్డులకెక్కాడు. అదే విధంగా ఐపీఎల్ చరిత్రలో సీఎస్కే తరపున ఫాస్టెస్ట్ హాఫ్ సెంచరీ నమోదు చేసిన రెండో ఆటగాడిగా మొయిన్ అలీతో కలసి రహానే నిలిచాడు. ఈ క్రమంలో 20 బంతుల్లో హాఫ్ సెంచరీ చేసిన సీఎస్కే కెప్టెన్ ఎంస్ ధోని రికార్డును రహానే బ్రేక్ చేశాడు. ఐపీఎల్-2012 సీజన్లో ముంబై ఇండియన్స్పైధోని కేవలం 20 బంతుల్లో హాఫ్ సెంచరీ మార్కును అందుకున్నాడు.తాజా మ్యాచ్తో ధోని 11 ఏళ్ల రికార్డును రహానే బద్దలు కొట్టాడు. ఇక ఓవరాల్గా సీఎస్కే తరపున అత్యంత వేగవంతమైన హాఫ్ సెంచరీ రికార్డు.. ఆ జట్టు మాజీ ఆటగాడు సురేష్ రైనా పేరిట ఉంది. ఐపీఎల్- 2014 సీజన్లో కింగ్స్ ఎలెవన్ పంజాబ్(పంజాబ్ కింగ్స్)పై రైనా కేవలం 16 బంతుల్లోనే అర్ధశతకం నమోదు చేశాడు.

## అలా అయితే ఐపీఎల్‌లో ఆడొద్దు..

### వార్నర్‌పై సెహ్వాగ్ తీవ్ర విమర్శలు



న్యూఢిల్లీ: ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌ను ఛాంపియన్‌గా నిలిపిన ఆసీస్ టాప్ బ్యాటర్ డేవిడ్ వార్నర్... ప్రస్తుత సీజన్‌లో మాత్రం ఢిల్లీ క్యాపిటల్స్‌కి ఇప్పటి వరకు అతని సారథ్యంలో ఆడిన జట్టుకు మూడు మ్యాచుల్లో ఒక్క విజయం కూడా సాధించపెట్టలేకపోయాడు. రెగ్యులర్ సారథి రిషబ్ పంత్ రోడ్డు ప్రమాదానికి గురై ఈ సీజన్‌కు దూరం కావడంతో వార్నర్‌కు జట్టు పగ్గాలను మేనేజ్మెంట్ అప్పగించిన విషయం తెలిసిందే. బ్యాటింగ్‌లోనూ మునుపటి దూకుడు కనిపించడంలేదనే విమర్శలు వచ్చాయి. తాజాగా రాజస్థాన్ చేతిలోనూ 57 పరుగుల తేడాతో ఢిల్లీ ఓటమిపాలైంది. వార్నర్ రాజస్థాన్ మీద 55 బంతుల్లో 65 పరుగులు చేశాడు. ఈ క్రమంలో డేవిడ్ వార్నర్ ఆటతీరు, నాయకత్వంపై టీమ్ఇండియా మాజీ ఆటగాడు వీరేంద్ర సెహ్వాగ్ తీవ్ర విమర్శలు గుప్పించాడు. వేగంగా పరుగులు చేయకపోతే మాత్రం ఐపీఎల్‌లో ఆడొద్దని హితవు పలికాడు.''డేవిడ్ వార్నర్‌కు చెప్పాల్సిన సమయం ఇదేనని నేను భావిస్తున్నా. అతడికి బాధ కలిగినా సరే.. ఇంగ్లిష్‌లో చెప్పాలి. డేవిడ్, ఉత్తమ ఆటతీరును ప్రదర్శించు. 25 బంతుల్లో 50 పరుగులు చేయాలి కానీ.. మరీ నిదానంగా ఆడొద్దు. అలా ఆడలేకపోతే మాత్రం.. వార్నర్ నువ్వు ఇక్కడికి రావొద్దు.. ఐపీఎల్లో ఆడొద్దని చెబుతా.. డేవిడ్ వార్నర్.. 55 బంతుల్లో 65 పరుగులు చేసే కన్నా 30ల్లోనే ఔటైపోతే జట్టుకు ప్రయోజనం కలుగుతుంది. వెనుక ఉన్న రోవ్మన్ పావెల్, ఇషాన్ పోరెల్ కాస్త ముందొచ్చి ఆడేందుకు అవకాశం ఉంటుంది. అప్పుడు ఫలితం మారే ఛాన్సూ ఉంది. భారీ హిట్టింగ్ చేయగల అలాంటి బ్యాటర్లకు తగినన్ని బంతులు వదిలేస్తే గెలిపించగలరు'' అని సెహ్వాగ్ వ్యాఖ్యానించాడు.

**అనుభవం ఉండి మరీ..: రోహన్ గావస్కర్**

ఐపీఎల్లో దాదాపు 6వేలకుపైగా పరుగులు చేసిన అనుభవం కలిగిన డేవిడ్ వార్నర్ నిదానంగా ఆడటాన్ని భారత మాజీ ఆటగాడు రోహన్ గావస్కర్ కూడా తప్పుబట్టాడు. ''ఒకవేళ 8 బంతుల్లో 8 పరుగులు చేసి ఔటైతే.. సరైన రిథమ్లో లేడులే అని పట్టించుకోరు. కానీ, కెప్టెన్ అయి ఉండి, అనుభవం కలిగిన బ్యాటర్ ఎక్కువ బంతులను వృథా చేయడం సరైంది కాదు. ఇలాంటి ఇన్నింగ్స్ను ఆడతావని నువ్వు (వార్నర్) కూడా అనుకోని ఉండవు. ఒకవేళ దిల్లీకి వార్నర్ కెప్టెన్ కాకుండా అయితే రిటైర్హర్ట్గా మేనేజ్మెంట్ వెనక్కి పిలిచేది. భారత యువ బ్యాటర్ ఇలాంటి ప్రదర్శన చేస్తే.. అదే అతడి చివరి మ్యాచ్ అయ్యేది. రాజస్థాన్ ఓటమికి పూర్తి బాధ్యత డేవిడ్ వార్నర్ తీసుకోవాల్సిందే'' అని విమర్శించాడు.

## నాతో సహా సీనియర్లు ఆడితేనే..

### ముంబయి కెప్టెన్ రోహిత్ శర్మ



ముంబయి: ఐపీఎల్ 16వ సీజన్లో ముంబయి ఇండియన్స్‌కు వరుసగా రెండో ఓటమి. తొలుత బెంగళూరు చేతిలో.. తాజాగా చెన్నై సూపర్ కింగ్స్‌పై ఓటమి పాలైంది. రెండు మ్యాచుల్లోనూ సీనియర్ ఆటగాళ్లు రాణించలేదు. టీ20 స్పెషలిస్ట్ సూర్యకుమార్ యాదవ్, ఇషాన్ కిషన్, కామెరూన్ గ్రీన్ ఘోరంగా విఫలమయ్యారు. కెప్టెన్ రోహిత్ శర్మ కూడా అంత గొప్పగా ఏమీ రాణించలేదు. బ్యాటింగ్లో విఫలం కావడంపై రోహిత్ కీలక వ్యాఖ్యలు చేశాడు. తనతో సహా ఇతర సీనియర్ ఆటగాళ్లు బాధ్యతతో ఆడాల్సిన అవసరం ఉందని పేర్కొన్నాడు. ఒక్కసారిగా గెలుపు బాట పడితే ఆ తర్వాత కష్టంగా అనిపించదని తెలిపాడు.''చాలా విషయాల్లో మార్పులు చేయాల్సి ఉంది. దూకుడు ఆడాలి. ధైర్యంగా పోరాడాలి. జట్టులో కొంతమంది యువ ఆటగాళ్లు ఉన్నారు. వారు రాణించడానికి సమయం అవసరం. వారి సామర్థ్యంపై నమ్మకం ఉంచి మద్దతుగా నిలవాలి. ప్రస్తుతం రెండు మ్యాచులే జరిగాయి. అందులో ఓడిపోయాం. ఇప్పుడే అంతా అయిపోలేదు. సీనియర్ ఆటగాళ్లు బ్యాటింగ్లో రాణించాలి. నా నుంచే మొదలు పెట్టాల్సిన అవసరం ఉంది. ఒక్కసారి విజయం సాధించడం మొదలుపెడితే అలాగే కొనసాగేందుకు టోర్నీలో అవకాశం ఉంటుంది. ఇంకొన్ని విషయాల్లో సరైన నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. చెన్నైతో మ్యాచ్లో దాదాపు 40 పరుగులు వెనుకబడి పోయాం. మిడిల్ ఓవర్లలో దారితప్పాం. శుభారంభం దక్కినప్పటికీ చివరి వరకూ కొనసాగించలేక పోయాం. పిచ్లో ఎలాంటి లోపం లేదు. ఇది చాలా మంచి వికెట్. ఇంకో 30-40 పరుగులు చేస్తే పరిస్థితి వేరుగా ఉండేది. అయితే ఒత్తిడికి గురి కావడం వల్ల సాధ్యపడలేదు'' అని రోహిత్ తెలిపాడు.

# దీనస్థితిలో సింగర్





'నా ప్రాణమా నను వీడిపోకుమా.. నీ ప్రేమలో నను కరగ నీకుమా.. పదే పదే నా ప్రాణం నిన్నే కలవరిస్తోంది. వద్దన్నా వినకుండా నిన్నే కోరుకుంటోంది.. అనితా ఓ అనితా నా అందమైన అనిత.. దయలేదా కాస్తైనా నా పేద ప్రేమ మీద.' ఈ పాట వినని వారు ఉండరేమో. అంతలా యువతను ఊపేసింది ఆ సాంగ్. ఎక్కడ చూసినా ఆ సాంగ్ మార్మోగిపోయింది. దాదాపు 15 ఏళ్ల క్రితం ప్రతి ఒక్కరినీ ఊర్రూత లూగించింది. వయసుతో సంబంధం లేకుండా చిన్నా, పెద్దా అందరి నోళ్లలో ఈ పాట వినిపిం చేది. అప్పట్లో ఓ రేంజ్‌లో ఫేమస్ అయినా ఈ సాంగ్ రాసిన యువకుడు పేరు నాగరాజు. ఒక్క పాటతో సంచలనం సృష్టించిన నాగరాజు గురించితెలుసుకుందాం.నాగరాజు మాట్లాడు తూ.. 'ఒక వీడియో సాంగ్ పాటకు అనితా పాటను అటాచ్ చేశారు. నిజంగా నేను చనిపో యానని అప్పుడు రూమర్స్ వచ్చాయి. అప్పుడు నాకు చాలా బాధనిపించింది. హైదరాబాద్ అంటే కొత్త కొత్తగా ఉంటుంది. భయంతో నేను మా ఊరికి వెళ్లిపోయా. ఇప్పుడు అనితకు పెళ్లి అయిపోయింది. నాకు కూడా పెళ్లి జరిగింది. నిజంగా అనితకు థ్యాంక్స్ చెప్పాలి. ఆమె వల్లే నేను ఈ పాట రాయగలిగాను. అమ్మాయి ఇంట్లో వాళ్లకి ఇష్టం లేకపోవడం వల్ల మా లవ్ బ్రేకప్ అయింది' అని అన్నారు. నా ప్రేమను ఓ పాట రూపంలో చెబుదామని ప్రయత్నించానని నాగరాజు తెలిపారు. ఇప్పుడు నాకు మంచి అమ్మాయి భార్యగా వచ్చిందని ఆయన అన్నారు.

**పెద్దబ్బాయికి మూగ, చెవుడు**

తన కుటుంబం గురించి నాగరాజు మాట్లాడుతూ.. 'ఇప్పుడు నాకు ఇద్దరు పిల్లలు. పెద్దబ్బాయికి మూగ, చెవిటి. మాటలు రావు. చిన్నబ్బాయి కూడా అన్నతో పాటే సైగలే చేస్తుంటాడు. ఇంతకుముందు ఒక చిన్న పాన్‌షాపు పెట్టుకుని జీవనం కొనసాగించా. ఎవరన్నా పిలిస్తే వెళ్లి పాటలు పాడేవాన్ని. నా తమ్ముడు హైదరాబాద్‌లో ఉంటున్నాడు. అతనితో పాటే ప్రస్తుతం నేను హైదారాబాద్‌లోనే ఉన్నానని' తెలిపారు. కాగా ప్రస్తుతం అనితా పాటకు సీక్వెల్‌గా అనిత-2 సాంగ్ రిలీజ్ చేయనున్నట్లు నాగరాజు వెల్లడించారు. 'నా ప్రాణమా నిను మరిచిపోనులే.. ఊపిరి ఆగినా నీ మీద ప్రేమ చావదే'. అంటూ సాగే సాంగ్ సీక్వెల్ ప్లాన్ చేస్తున్నట్లు నాగరాజు తెలిపారు.

## అకీరా నా కొడుకు.. మాట్లాడటం నేర్చుకోండి..


### నెటిజన్ పై ఆగ్రహం వ్యక్తం చేసిన రేణు దేశాయ్



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ తనయుడు అకీరా నందన్ ఎంట్రీ కోసం పవన్ అభిమానులంతా వేయి కళ్ళతో ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే అకీరా హీరోలా ఉన్నాడు. అకీరా ఫోటోలను పవన్ కళ్యాణ్ మాజీ భార్య రేణు దేశాయ్ సోషల్ మీడియాలో పంచుకుంటూ ఉంటారు. అయితే ఆమె ఎక్కువగా అకీరా మొఖం కనిపించకుండా ఉండేలా ఫోటోలను షేర్ చేస్తూ ఉంటారు. తాజాగా అకీరా పుట్టిన రోజు సందర్భంగా ఆమె షేర్ చేసిన అకీరా ఫోటోలు, వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. అయితే రేణు దేశాయ్ షేర్ చేసిన వీడియోపై నెటిజన్స్ ఆసక్తికర కామెంట్స్ చేశారు. ఈ వీడియోపై ఓ నెటిజన్ స్పందిస్తూ రెండు దేశాయ్‌కు కోపం వచ్చేలా చేశాడు. దాంతో రేణు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓ నెటిజన్ ఈ వీడియోపై స్పందిస్తూ.. మేడమ్.. ఒక్కసారైనా మా అకీరాని సరిగ్గా చూపించండి. మా అన్న తనయుడిని చూడాలని మాకెంతో ఆశగా ఉంటుంది అని కామెంట్ చేశాడు. దాంతో రేణు దేశాయ్ సహనం కోల్పోయారు.మీ అన్న తనయుడా..? అకీరా నా కొడుకు.. మీరు వీరాభిమానాలు అయ్యి ఉండొచ్చు. కానీ మాట్లాడే పద్ధతి నేర్చుకోండి. నేను ఇలాంటి కామెంట్స్‌ను పెద్దగా పట్టించుకోనూ.. కానీ కొంతమంది మరీ కఠినంగా వ్యవహరిస్తున్నారు.

## మనం సినిమా


### సమ్మర్‌లో గీతానంద్ 'గేమ్‌ఆన్'



ఏమి సాధించలేక ఆత్మహత్య చేసుకోవ నుకున్న ఓ యువకుడు.. అనుకోకుండా రియల్ టైమ్ గేమ్‌లోకి ప్రవేశిస్తాడు. ఆ ఆట అతని జీవితంలో ఎలాంటి మలుపులు తిప్పింది? అసలు ఆ గేమ్ ఎంచుకోబడడానికి కారణం ఏమిటి, ఈ గేమ్ ఎవరు ఆడుతున్నారు? ఫైనల్‌గా ఏం జరిగింది? అన్న ఇతివృత్తంతో తెరకెక్కిన చిత్రం 'గేమ్ ఆన్'. గీతానంద్, నేహా సోలంకి జంటగా నటించిన ఈ చిత్రానికి దయానంద్ దర్శకత్వం వహిస్తున్నారు. కస్తూరి క్రియేషన్స్ ప్రొడక్షన్, గోల్డెన్ వింగ్ ప్రొడక్షన్స్ బ్యానర్స్పై రవి కస్తూరి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. మధుబాల, ఆదిత్య మీనన్ కీలక పాత్ర నటిస్తున్నారు. ఈ సనిమాను సమ్మర్లో సినిమాను విడుదల చేయడానికి నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు.ఈ సందర్భంగా నిర్మాత రవి కస్తూరి మాట్లాడుతూ ''రథం చిత్రం తర్వాత గీతానంద్‌ని మరోస్థాయిలో నిలబెట్టే చిత్రమిది. గీతానంద్, దయానంద్ ఇద్దరితో కలిసి పని చేయడం చాలా ఆనందంగా ఉంది. సినిమా అవుట్పుట్ బాగా వచ్చింది. ప్రతి ఫ్రేమ్ మిమ్మల్ని ఓ కొత్త లోకంలోకి తీసుకెళుతుంది. అలాగే ఈ సినిమాకు మేము చేసే ప్రతి ప్రమోషన్ కూడా వినూత్నమైన రీతిలో ఉంటుంది. వేసవి కానుకగా చిత్రాన్ని విడుదల చేస్తాం' అని అన్నారు. 'ట్విస్టులు, టర్నులతో ఆద్యంతం ఆసక్తికరంగా ఈ కథ సాగుతుంది. సినిమాలో యాక్షన్, రొమాన్స్. ఎమోషన్స్... అన్ని రకాల ఎలిమెంట్స్ ప్రేక్షకులను ఆకట్టుకుంటాయి' అని దర్శకుడు దయానంద్ అన్నారు. 'ఈ చిత్రంలో పాత్రలన్ని గ్రే షేడ్‌లో ఉంటాయి. ప్రతి పాత్రకు ప్రాధాన్యం ఉంటుంది. అన్నివర్గాల ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటుంది' అని హీరో గీతానంద్ చెప్పారు.


### ఉస్తాద్ భగత్ సింగ్ నుంచి పవన్ లుక్ లీక్..

**నెట్టింటిని షేక్ చేస్తోన్న పవర్ ఫుల్ పిక్..**



పవర్ స్టార్ ల కోసం వేయి కళ్లతో ఎదురుచూస్తున్న ఫ్యాన్స్ గురించి చెప్పక్కర్లేదు. కనీసం పవన్ అప్డేట్స్ వస్తే చాలు అన్న రేంజ్‌లో ఆయనకు అభిమానులు ఉంటారు. భీమ్లానాయక్ తర్వాత పవన్ కళ్యాణ్ నటిస్తోన్న లేటేస్ట్ చిత్రం హరిహర వీరమల్లు. డైరెక్టర్ క్రిష్ తెరకెక్కిస్తోన్న ఈ ఆలస్యంగా షూటింగ్ జరుపుకుంటుంది. ఇందులో నిధి అగర్వాల్ కథానాయికగా నటిస్తోంది. ఓవైపు రాజకీయాలు.. మరోవైపు షూటింగ్ అంటూ బిజీగా ఉంటున్నారు పవర్ స్టార్. ప్రస్తుతం ఆయన చేతిలో మూడు చిత్రాలున్నాయి. అందులో ఉస్తాద్ భగత్ సింగ్ ఒకటి. డైరెక్టర్ హరీష్ శంకర్ తెరకెక్కించబోయే ఈ పై ఇప్పటికే అంచనాలు నెలకొన్నాయి.ఇటీవలే ఈ రెగ్యులర్ షూటింగ్ ప్రారంభమైంది. ఇక కొద్ది రోజుల క్రితం ఈ నుంచి విడుదలైన ప్రీ లుక్ కు సెన్సేషనల్ రెస్పాన్స్ వచ్చింది. తాజాగా ఈ సెట్స్ నుంచి పవర్ స్టార్ లుక్ నెట్టింట లీకైంది. అందులో భీమ్లా నాయక్ చిత్రం తరహా లుక్ ని అప్డేట్ చేసిన వెర్షన్ లో లుంగీతో.. లైట్‌గా గడ్డంతో కనిపిస్తున్నారు పవన్. ఈ ఫోటో ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ వైరలవుతుంది.ఈకు దేవీ శ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తుండగా.. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్నారు. ఈ తోపాటు.. డైరెక్టర్ సముద్రఖని దర్శకత్వంలో వినోదయ సిత్తం రీమేక్ చేస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో సాయి ధరమ్ తేజ్ కీలకపాత్రలో నటిస్తున్నారు.

# అలా జరగకపోతే నాకు మెసేజ్ పెట్టండి:పరుచూరి గోపాలకృష్ణ



కొత్త సినిమాలపై తన అభిప్రాయాలను వెల్లడిస్తూ.. సినిమా తెరకెక్కించడంలో యువతరానికి సలహాలు, సూచనలు ఇస్తుంటారు ప్రముఖ సినీ రచయిత పరుచూరి గోపాలకృష్ణ. తాజాగా ఆయన 'బలగం'పై తన అభిప్రా యాన్ని తెలియజేశారు. ఈ సినిమా చూసి తాను కన్నీళ్లు పెట్టుకున్నట్లు తెలిపారు. సినిమా చూసిన వెంటనే చిత్ర దర్శకుడు వేణుతోపాటు పాటల రచయిత కాసర్ల శ్యామ్‌ను ఫోన్ చేసి అభినందించానన్నారు. భావోద్వేగాలతో కూడుకున్న ఈ సినిమా చూసి ప్రేక్షకులు తప్పకుండా కన్నీళ్లు పెట్టుకుంటారన్నారు.''ఒక సినిమాకు ఏది బలమో అది 'బలగం'లో ఉంది. ఇదొక వినూత్న ప్రయోగం. దీనిని చేస్తున్నప్పుడు ఇది ఇంతటి విజయాన్ని అందుకుంటుందని దిల్‌రాజు కూడా అనుకుని ఉండరు. ఖర్చు పెట్టిన దాని కంటే పదిరెట్లు ఎక్కువ వసూళ్లు చేసిందీ సినిమా. అగ్రహీరోలు, దర్శకులు, రచయితలను నమ్ముకోవాల్సిన అవసరం లేదని.. కథను నమ్ముకుంటే చాలని ఇది నిరూపించింది. చిన్న బడ్జెట్ లేదా పెద్ద బడ్జెట్ అనేది విషయం కాదు. పెద్ద బడ్జెట్ సినిమాతో సమానంగా ఇది ఆదరణ అందుకుంది.వేణుని 'జబర్దస్త్' కమెడియన్‌గా చూశాను. ఇతడిలో గొప్ప రచయిత, ఇంత సృజనాత్మకత ఉందని నేనస్సలు ఊహించలేదు. ఎందుకంటే.. కామ్‌గా కామెడీ చేస్తోన్న కుర్రాడు గుండెలను హత్తుకునే సినిమా చేయగలడనేది ఊహకు అందని అంశం. ఇతడు చేసిన మాయ ఏమిటంటే.. ముందు నుంచి కన్నీళ్లు పెట్టించేలా సినిమా నడిపించవచ్చు. కానీ, ఇతడు అలా చేయలేదు. నవ్వించాడు. కవ్వించాడు. చివరకు భావోద్వేగానికి గురి చేశాడు. ఒక సినిమా చూసి నేను కన్నీళ్లు పెట్టుకున్న సందర్భాలు చాలా అరుదు. అలాంటి నేను ఈ సినిమా చూసి కన్నీళ్లు పెట్టుకున్నా. ఒక కుటుంబం విచ్ఛిన్నమవుతున్నప్పుడు సాధారణంగా మనం కన్నీళ్లు పెడతాం. కానీ, ఇందులో కుటుంబం కలుస్తుంటే భావోద్వేగం చెందుతాం. ఇది ఒక అపురూప దృశ్యకావ్యం. క్లైమాక్స్ పది నిమిషాల్లో ప్రతి ఒక్కరూ తప్పకుండా కన్నీళ్లు పెట్టుకుంటారు.ఒక మనిషి చనిపోయిన తర్వాత 11 రోజుల కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. ఇలాంటి, పాయింట్‌ను చూపించడానికి ఎవరూ సాహసం చేయరు. చావు, కర్మ కార్యక్రమాలు, ఏడుపులు.. ఇలాంటి వాటిపై సినిమా చేస్తే చూస్తారా? అనే భయం ఉంటుంది. అలాంటి భయాలేమీ లేకుండా వేణు అద్భుతంగా తెరకెక్కించాడు. కుటుంబాలు విచ్ఛిన్నమైపోతే పైన ఉన్నవారి ఆత్మ ఘోషిస్తోందనే విషయాన్ని గొప్పగా చెప్పిన సినిమా ఇది. కళ్లు తడవకుండా, ఒళ్లు గగుర్పాటుకు గురికాకుండా ఒక్క ప్రేక్షకుడు కూడా థియేటర్ నుంచి బయటకు రాడు. కాబట్టి, ఈ చిత్రాన్ని ఇప్పటికీ చూడకపోతే చూడండి. చూసి కన్నీళ్లు పెట్టుకోకపోతే నాకు మెసేజ్ పెట్టండి'' అని పరుచూరి పేర్కొన్నారు.

## హీరోల ఏజ్ గురించి పట్టించుకోను..



అగ్ర కథానాయకులు చిరంజీవి, బాలకృష్ణతో స్క్రీన్ షేర్ చేసుకోవడం గురించి వస్తోన్న విమర్శలపై నటి శ్రుతిహాసన్ స్పందించారు. వాటి కారణంగా తాను ఏమాత్రం బాధపడటం లేదని తెలిపారు. బాలీవుడ్లో ఇప్పటికీ ఈ ట్రెండ్ కొనసాగుతోందని అన్నారు.''వయసు వ్యత్యాసాన్ని ఉద్దేశిస్తూ పలువురు చేసే కామెంట్స్ నన్ను ఏ మాత్రం ఇబ్బంది పెట్టలేదు. ఎందుకంటే చాలా మంది ఆడియన్స్ ముఖ్యంగా ఆయా హీరోల అభిమానులు ఆ సినిమాలను మెచ్చుకున్నారు. వాళ్ల విమర్శలను నేను ప్రశంసగానే భావిస్తా. నటుడికి ఈ వయసు. నటికి ఈ వయసు. ఆ హీరోల పక్కన ఆమె సరిగ్గా సరిపోయిందని ఇప్పటివరకూ ఎవరూ అనలేదు. అందరూ నన్నింకా చిన్న పిల్లగానే చూస్తున్నారు దానికి నేను ఆనందిస్తున్నా (నవ్వులు). జోక్స్ అన్నింటినీ పక్కన పెడితే.. ఆ పాత్ర చిత్రీకరణ నాకెంతో నచ్చింది. అలాగే, ఇద్దరు లెజండరీ నటులతో నటించే అవకాశం వచ్చింది. అలాంటప్పుడు నేనెందు ఆ సినిమాలకు నో చెప్పాలి. మరో విషయం ఏమిటంటే.. ఈ విమర్శలు నాకు వ్యక్తిగతంగా ఎదురైనవి కాదు. నా రోల్ను అలా రాసినందుకు? డైరెక్టర్ మమ్మల్ని ఎంచుకున్న విధానంపైనే విమర్శలు వస్తున్నాయి. కాబట్టి, వ్యక్తిగతంగా వాటిని పట్టించుకోవాల్సిన అవసరం లేదు. మనం తరచూ మాట్లాడుకునే బాలీవుడ్లోనూ వయసు వ్యత్యాసం ఉంటుంది'' అని శ్రుతిహాసన్ వివరించారు.మ్యూజిక్ బ్యాండ్‌ను ఏర్పాటు చేయాలనే ఉద్దేశంతో డబ్బు సంపాదించడం కోసం తాను సినిమాల్లోకి వచ్చానని.. నటిగా తాను చేసిన తొలి సినిమా పరాజయం అందుకుందన్నారు. ఆ సినిమా విడుదలైనప్పుడు.. నటిగా తాను 80 శాతం కూడా ఇవ్వలేకపోయానని, అందుకు తనకెంతో బాధగా అనిపించిందన్నారు. ప్రేమ విషయంపై మాట్లాడుతూ.. గ్రేట్ లవ్‌ని తాను పొందానని.. అందుకెంతో గర్వంగా ఉందన్నారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె ఈ మేరకు తన సినీ కెరీర్, విమర్శలపై స్పందించారు.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sri Vari Printers, D.No: 13-7-954/C1, Korlagunta, Tirupathi-517501, Chittor District (AP), And Published at H.No. 23-3-46, 1st Floor, Katamaraju vari Veedhi, Amaravathi Road, Naidupet, Guntur (District), AP-522002. CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.APTEL/2016/73939. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.